Pubilshed from Ananthapuramu PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 | సంచిక : 112 | శనివారం | డిసెంబర్ 20, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 03 | Issue No :112 | Saturday | 20 December 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

- పోగొట్టుకున్న దగ్గరే.. సాధించి చూపించాడు...
- నిందల నుంచి నమ్మకం వరకూ.. ఒక ఎస్పీ ప్రయాణం
- వైకుంఠ ఏకాదశి అపసృతి లో నిందలు..
- బ్రహ్మోత్సవాల సూపర్ సక్సెస్‌తో నమ్మకానికి మళ్లీ ముద్ర
- ప్రతిపక్ష నాయకుడు పేరు పెట్టి ప్రస్తావించినా చట్టం లోబడి సమాధానం
- నాది ఆంధ్రప్రదేశ్ నేను అనంతపురం వాసిని అంటూ పరోక్షంగా రాయలసీమ ప్రస్తావన
- ఆ వెంకటేశ్వర సన్నిధిలో పనిచేయడం నా అదృష్టంగా భావించే అధికారి
- పరీక్షలో ఓడలేదు.. వ్యవస్థలో నిలబడ్డాడు
- ఆయనే..తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు

# పరీక్ష నుంచి ప్రశంసల వరకూ..







**ప్రత్యేక కథనం ప్రజాభూమి రీజనల్ బ్యూరో ఇంచార్జ్ వల్లిపి విద్యాసాగర్**

ఒక రోజు ఒక ఘటన ఒక అధికారిని కాదు మొత్తం వ్యవస్థను నిలదీసిన రోజు. 2025 జనవరి 8 బుధవారం. టీటీడీ చరిత్రలో ఈ తేదీ ఎప్పటికీ చెరిగిపోని ముద్రగా మిగిలిపోయింది. వైకుంఠ ఏకాదశి టిక్కెట్ల జారీ సందరరేగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. నలభై మందికి పైగా భక్తులు గాయపడ్డారు. తిరుమల కొండపై భక్తి ఉప్పొంగిన రోజు, అదే సమయంలో తిరుపతిలో విషాదం అలుముకుంది. ఈ ఘటన తర్వాత ఒక్కసారిగా వేల ప్రశ్నలు, లక్ష ఆరోపణలు బయటకు వచ్చాయి. ఆ ప్రశ్నల మధ్యలో నిలబడ్డ పేరు ఒక్కటే తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు.

### ఒక అపసృతి - రాజకీయ దుమారం

తొక్కిసలాట ఘటనపై సిట్టింగ్ జడ్జి లేదా విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరపాలని పిటీషన్లు దాఖలయ్యాయి. 30 రోజుల్లో నివేదికను గవర్నర్‌కు సమర్పించాలని డిమాండ్లు వచ్చాయి. టిటిడి యంత్రాంగం, పోలీసుల నిర్లక్ష్యమే కారణమన్న ఆరోపణలు రాజకీయంగా తీవ్రతరమయ్యాయి. గతంలో గోదావరి పుష్కరాల తొక్కిసలాట ఉదాహరణలను తెరపైకి తెచ్చారు. ఈ పరిణామాల మధ్య, అప్పటి తిరుపతి జిల్లా ఎస్పీగా ఉన్న ఎల్. సుబ్బరాయుడిని ప్రభుత్వం తక్షణ పరిపాలనా చర్యల్లో భాగంగా బదిలీ చేసింది. అది శిక్ష కాదు.





## 20 సంవత్సరాల ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎను మోడీ ప్రభుత్వం

**ఒక్కరోజులో కూల్చేసింది : రాహుల్**

న్యూఢిల్లీ : 20 సంవత్సరాల ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎను మోడీ ప్రభుత్వం ఒక్కరోజులో కూల్చేసింది అని రాహుల్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కొత్త విబి-జి రామ్ జి బిల్లు గ్రామానికి వ్యతిరేకం అని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయ తాజాగా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఇది (ఈ బిల్లు) హక్కుల ఆధారిత, డిమాండ్ ఆధారిత హామీని కూల్చివేసి దానిని ఢిల్లీ నుండి నియంత్రించే రేషన్ పథకంగా మార్చబోతోంది.

- మిగతా 2లో..

## ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

- 9మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చ
- సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులపై పవన్ ఆరా



**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తమ పార్టీ ఎమ్మెల్యేలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో భాగంగా తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చలు జరిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో వన్ టూ వన్ సమావేశం ప్రారంభమైంది. ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలపై పవన్ కల్యాణ్ సమీక్షించారు. అలాగే నియోజకవర్గాల్లో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, వాటి పరిష్కార మార్గాలపై ఎమ్మెల్యేలతో సుదీర్ఘంగా చర్చించారు.

అదేవిధంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, కార్యకర్తలతో సమన్వయం వంటి అంశాలపై కూడా డిప్యూటీ సీఎం ఎమ్మెల్యేల నుంచి వివరాలు సేకరించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా చేరేలా ఎమ్మెల్యేలు కృషి చేయాలని సూచించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీ కృష్ణ, నిమ్మక జయకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్‌లతో పవన్ కల్యాణ్ వన్ టూ వన్ సమావేశాలు నిర్వహించారు.

2 — పేజీలో..

## ఏపీ అభివృద్ధికి చేయూతనివ్వండి..

### కేంద్ర మంత్రి నిర్మలతో సీఎం చంద్రబాబు

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు నిధులు కోరిన సీఎం
- పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుకు ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి
- పూర్వోదయ, సాస్కి పథకాల కింద ఏపీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి
- రాబోయే కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యత ఇవ్వాలని కోరిన చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇవాళ ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులకు రాబోయే కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించి, అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ మేరకు ఆయన పలు విజ్ఞాపన పత్రాలను కేంద్ర మంత్రికి అందజేశారు.

- మిగతా 2లో..

## ఏపీ ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో మార్పు

2 — పేజీలో..



- నాలుగు పరీక్షలకు కొత్త తేదీలు
- హెూలీ, రంజాన్ పండుగల నేపథ్యంలో తేదీల సవరణ
- మార్చి 3, 20 తేదీల్లో జరగాల్సిన పరీక్షలు వాయిదా
- కొత్త టైం టేబుల్‌ను విడుదల చేసిన ఇంటర్ బోర్డు



## జనం గడ్డి పెట్టినా జగన్‌కు బుద్ధి రాలేదు

- మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం : జనం గడ్డి పెట్టినా పులివెందుల ఎమ్మెల్యే జగన్ కు బుద్ధి రాలేదని రాష్ట్ర ఎక్సైజ్, గనులు భూగర్భశాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం మంత్రి కొల్లు రవీంద్ర ప్రజా దర్బార్ నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.

- మిగతా 2లో..

## పార్టీ సంస్థాగత నిర్మాణమే ముఖ్యం

- కమిటీల నియామకాలపై స్పెషల్ డ్రైవ్
- రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ కమిటీలు
- వైఎస్సార్‌సీపీకి 16 లక్షల నుంచి 18 లక్షల సైన్యం
- కమిటీల నిర్మాణం పూర్తయిన వెంటనే పార్టీ క్యాడర్‌కు ఐడెంటిటీ కార్డులు
- వైసీపీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి



6లో

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : వైసీపీ పార్టీ సంస్థాగత నిర్మాణమే ముఖ్యమని వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.శుక్రవారం తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు,అనుబంధ సంఘాల సమావేశంలో సజ్జల రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ" వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై సీరియస్‌గా దృష్టిపెట్టాల్సిన సమయం ఆసన్నమైంది. 35 రోజుల పాటు వైఎస్సార్‌సీపీ సంస్థాగత నిర్మాణ ప్రత్యేక కార్యక్రమం రూపొందించాం. పార్టీ అనుబంధ విభాగాలను మరింత బలోపేతం చేయాలి. పార్టీ కమిటీలను బలంగా నిర్మించుకోవాలి.

## వృధా జలాలు వాడుకుంటామంటే అభ్యంతరం ఎందుకు?

- పోలవరం-నల్లమల సాగర్ కి అనుమతులు ఇవ్వాలి
- సహజ సూత్రాల ప్రకారం దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కి హక్కు ఉంటుంది
- ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



న్యూఢిల్లీ: బంగాళాఖాతంలో కలిసిపోతున్న గోదావరి వృధా జలాలను దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ వాడుకుంటామంటే ఎవరికి ఏ అభ్యంతరం ఉండాల్సిన అవసరం లేదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.

- మిగతా 2లో..

ప్రజాభూమి

శనివారం, డిసెంబర్ 20, 2025



# సంపాదకీయం

## ప్రజా సమస్యలపై పట్టింపు లేని సమావేశాలు !



పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కూడా మమ అనిపించారు. ఏ సమస్యపైనా సమగ్ర చర్చ జరగ కుండానే సాగాయి. ఈ సమావేశాల్లో కూడా అధికార ఎన్‌డిఎ కూటమిదే పైచేయిగా సాగింది. ఒకప్పుడు విపక్షాలది పైచేయిగా ఉండేది. విపక్షంలో అనుభవ రాహిత్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. డిసెంబరు 1న ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలినాటి నుండి గందరగోళంగానే సాగాయి. అందుకే ప్రభుత్వంపై పైచేయి సాధించడంలో, ప్రజల పక్షాన కొట్లాడడంలో విఫలం అయ్యారు. పార్లమెంటులో గొడవ పడడం, వాకౌట్ చేయడం, బయట ధర్నాలు చేయడం పరిపాటిగా మారింది. సమస్యలపై కేంద్రాన్ని నిలదీసే సత్తా ఉన్న నేతలు కానరావడం లేదు. అందుకే ప్రభుత్వం తాను కోరుకున్నట్లుగా వందేమాతరంపై చర్చించింది. ఎన్నికల సంస్కరణలపై తూతూమంత్రంగా చర్చ సాగింది. ఉపాధిహామీని రద్దు చేసి జీ రాం జీ బిల్లును ఆమోదించింది. ఢిల్లీ కాలుష్యంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై సమగ్రంగా చర్చించి, పరిస్కారం కనుగొనే ప్రయత్నం చేయడంలో అధికార, విపక్షం పూర్తిగా విఫలం అయ్యింది. ఇంతటి తీవ్ర సమస్యపై పార్లమెంటు సభ్యుల్లో అవగాహన కొరవడడం ప్రజల దురదృష్టం. ఇలాంటి వారు ఏ సమస్య పైనా సీరియస్‌గా చర్చిస్తారని అనుకోవడం బుద్ధి తక్కువే అవుతుంది. ఇక అన్నింటికి మించి పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న ప్రతి సందర్భం లోనూ ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో ఉంటున్నారు. చర్చలో పాల్గొనడం, సమాధానం చెప్పడం అన్నది అరుదుగా కనిపిస్తోంది. అలాగే ప్రధాని తరవాత విపక్షనేత కూడా రాహుల్ జర్మనీ చెక్కేశారు. అసలు సమావేశాల సందర్భంగా ఇలాంటి పర్యటనలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. ఇక కార్మిక చట్టాలపై సర్వత్రా వ్యతిరేకత వస్తోంది. ప్రధానంగా లెఫ్ట్ పార్టీలు వీటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దేశం ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు పార్లమెంట్ సమావేశాల్లో కనీస ప్రస్తావనకు కూడా రాలేదు. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమలవుతున్న రెండవ విడత ఓటర్ల జాబితా సవరణ పై ఎన్నికల సంస్కరణ పేరుతో చర్చించినా విపక్షాలు సఫలం కాలేదు. అనేక అంశాలను చర్చించాల్సి ఉన్నా కేవలం సర్‌పై మాత్రమే దృష్టి సారించింది. బీహార్ ఎన్నికల ఫలితాలను ఈ 'సర్' తలకిందులు చేసిందని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నా కనీస వివరణ ఇవ్వడానికి కూడా కేంద్రం సిద్ధం కాలేదు. రెండవ విడత సవరణ జరుగుతున్న రాష్ట్రాల్లో సుమారు 11 కోట్ల మంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రతిపక్షాలు ఆందోళన చేయడమే తప్ప సూటిగా జరిగే తప్పలను లేవనెత్తలేక పోయారు. ఎవరి ఓటు గల్లంతు అవుతుందో చెప్పడం లేదు. ప్రజాస్వామ్య సాధానికి పునాది అయిన ఓటునే 'సర్' బీటలుబారుస్తుందనడం ద్వారా ఆరోపణలు చేయడం తప్ప ఆధారాలతో నిలదీయడంలో విపక్షం పూర్తిగా విఫం అయ్యింది. ఇకపోతే ఇప్పటి వరకు అమలులో వున్న కార్మిక, కర్షక చట్టాలు సమగ్రమైనవి, సర్వ సమస్యలను పరిష్కరించేవి కాకపోయి నా మార్పులు చేశారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించేశారు. కోట్ల మంది గ్రామీణ కూలీలకు 'పని' గ్యారంటీగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని పథకం పేరు మారింది. పనితీరు మారింది. నిధులు విడుదలా మారింది. దేశ సైనిక, ఆర్థిక రక్షణకు తోడ్పడిన అణు, బీమా రంగాల్లోకి నూరు శాతం విదేశీ పెట్టుబడుల ప్రవేశానికి అనుమతులు ఇచ్చే బిల్లులను ఆమోదించారు. సెల్‌ఫోన్‌ల ద్వారా వ్యక్తుల రహస్యాలను సేకరించేందుకు ఉద్దేశించిన 'సంచార్ సాథి' బిల్లును తీసుకు రావడానికి ప్రయత్నించి, ప్రతిఘటనతో వెనక్కు తగ్గారు. 71 పాత చట్టాలను రద్దు లేదా సవరణ చేసే మరో బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. పార్లమెంట్ సమావేశాలకు కొద్ది రోజుల ముందు ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్ళు, రక్షణ వైఫల్యాలు, ఉగ్రవాద నిర్మూలనకు కేంద్రం చేపడుతున్న చర్యల గురించి పార్లమెంట్‌కు చెప్పాల్సిన బాధ్యతను విపక్షంతో పాటు కేంద్రం కూడా విస్మరించింది. అలాగే 'వికసిత భారత్' రాజధాని ఢిల్లీలోని ఒకరోజు నివసిస్తే కాలుష్యం వల్ల 15 సిగరెట్లు కాల్చినంతగా ఆరోగ్యం చెడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంతటి కాలుష్యానికి కారణాలు ఏమిటన్నదాని నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటో, ప్రజలు ఏమి చేయాలో పార్లమెంట్ సాక్షిగా ప్రభుత్వం చెబుతుందని ఆశించినవారికి నిరాశే మిగిలింది. డాలర్‌లో రూపాయి మారకం విలువ సుమారు 91 రూపాయలకు పడిపోయింది. దీనివల్ల ముడిచమురు ధరలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలతో పాటు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతపడి, అదనపు నిరుద్యోగం పెరుగుతుంది. ఇంతటి ముఖ్యమైన అంశం పార్లమెంట్‌లో ప్రస్తావనకుకూడా రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ధిక్కరించి 5 వేల విమాన సర్వీసులను రద్దు చేసి దేశ ప్రతిష్టను దిగజార్చిన ప్రైవేట్ విమాన సర్వీసు 'ఇండిగో' గురించి, హెచ్1 బి వీసా, సుంకాల పెంపు, రష్యా చమురు దిగుమతులపై ఆంక్షలు విధిస్తున్న ట్రంప్ నిర్ణయాలపై చర్చ జరపకుండా ప్రజా సమస్యలను గాలి కొదిలేశారు. ఇవన్నీ చర్చించేలా ఎజెండాను సెట్ చేయాల్సిన విపక్షనేతలు మరచి పోయారు. ఇవన్నీ కూడా చర్చించి, తద్వారా సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉంది. కానీ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ అనుభవ రాహిత్యం, ఆయన అనుచరుల వ్యూహాత్మక తప్పిదం కారణంగా అనేక సమస్యలు ఎప్పటిలానే వెనకబడి పోయాయి. ఇందుకు ప్రభుత్వాన్ని నిందించడం కన్నా చర్చను లేవనెత్తే విషయంలో విఫలం అయినందుకు విపక్షాన్ని దునుమాడాల్సిందే. అలాగే 1962 నాటి అణుశక్తి, 2010 నాటి పౌర అణు నష్టబాధ్యత చట్టాలను సవరిస్తూ ఈ పార్లమెంట్‌లో బిల్లు ఆమోదించారు. అణుశక్తి వంటి వ్యూహాత్మక, కీలక రంగంలోకి తమకిష్టమైన కార్పొరేట్ కంపెనీలకు అనుమతులు ఇచ్చి అణురక్షణ, దేశ భద్రతను ప్రమాదంలో వేశారు. కొత్త బిల్లు ప్రకారం అణు రియాక్టర్ల వల్ల ప్రమాదం జరిగినప్పుడు పౌరులకు చెల్లించాల్సిన నష్టపరిహారం యజమానుల దయాదాక్షిణ్యాలకు వదిలేసింది. ఉన్న చట్టాలే అమలు చేయని ఈ కంపెనీలు రానున్న రోజుల్లో ప్రజలకు ఏరకంగా బాధ్యత వహిస్తాయో పాలకులే చెప్పాలి.

## పార్టీ సంస్థాగత నిర్మాణమే ముఖ్యం

కమిటీలకు సంబంధించిన డేటా అంతా డిజిటలైజ్ చేయడం, ప్రతి కమిటీ సభ్యుడి డేటాను రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు డిజిటలైజ్ చేసి ఒక గొడుగు కిందకు తీసుకువస్తున్నాం, ఇందుకు సంబంధించి కసరత్తు కూడా పూర్తవుతుంది. ఇవన్నీ పూర్తయితే వైఎస్సార్‌సీపీకి 16 లక్షల నుంచి 18 లక్షల సైన్యం సిద్ధమవుతుంది. గ్రామస్థాయి నుంచి కమిటీలలో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం ఉండాలి. ఉత్సాహంగా పనిచేసే వారికి అవకాశం ఇవ్వాలి. మీడియా, సోషల్ మీడియాను మనం విస్తృతంగా వినియోగించుకోవాలి. జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శులుగా మీరు నియోజకవర్గ ఇంఛార్జ్‌కు అన్ని విధాలుగా సహాయపడుతూ మీమీ బాధ్యతలు చిత్తశుద్ధితో నెరవేర్చాలి. పార్టీ నిర్మాణంలో మీరంతా క్రియాశీలకంగా పనిచేయాలి. మీ పాత్ర కీలకంగా ఉంటుంది. దీనికి సంబంధించి రాష్ట్రస్థాయి అవగాహన కల్పించాలనే మీతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటుచేశాం. ఈ కార్యక్రమంలో డిజిటల్ మేనేజర్లు, ఐటీ నిపుణులు, సోషల్ మీడియా ఇంఛార్జ్‌లు మీకు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ అధ్యక్షతన మన పార్టీ నిత్యం ప్రజలతోనే ప్రజలకొరకు ముందుకుసాగుతూనే ఉంది. అధికారంలో ఉన్నప్పుడు కూడా నిత్యం ప్రజల కోసం తపించిన నాయకుడు జగన్ , మంచిపాలన ఎలా ఉంటుందో చూపిన నాయకుడు ఆయన, కానీ ఈ రోజు ప్రజలకు స్పష్టంగా అర్థమవుతోంది తాము ఏం కోల్పోయామనేది. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా నిత్యం ప్రజల తరుపున నిలబడడం, పోరాడడం అనేది మన వైఎస్సార్‌సీపీకే దక్కుతుంది. కోటి సంతకాల ఉద్యమం అనేది ప్రజా ఉద్యమంగా మారిందంటే మన అందరి కష్టం, శ్రమ వల్లే. ఈ మధ్యకాలంలో ఎన్నడూ చూడలేదు అలాంటి కార్యక్రమం. ప్రజల ఆకాంక్షను ప్రతిబింబించేలా చేయగలిగాం. ఇలాంటి ఎన్నో ప్రజా ఉద్యమాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేరాఫ్ అడ్రస్‌గా మారింది. మీరంతా కూడా ఈ 35 రోజుల పాటు పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని ఛాలెంజ్‌గా తీసుకుని మిమ్మల్ని మీరు నిరూపించుకోవాల"ని సజ్జల సూచించారు. సమావేశంలో పాల్గొని ప్రసంగించిన పార్టీ సెంట్రల్ ఆఫీస్ ఇంఛార్జ్ లేళ్ళ అప్పిరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి (మీడియా) పూడి శ్రీహరి, రాష్ట్ర కార్యదర్శులు చల్లా మధుసుధన్ రెడ్డి, పుత్తా ప్రతాప్, హర్షవర్ధన్, పుత్తా శివశంకర్, కందుల రవీంద్ర, వజ్ర భాస్కర్, లీగల్ సెల్ ప్రెసిడెంట్ ఎం.మనోహర్ రెడ్డి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ టీజేఆర్ సుధాకర్ బాబు తదితరులు పార్టీ సంస్థాగత నిర్మాణం స్పెషల్ డ్రైవ్ పై అవగాహన కల్పించారు.

# పరీక్ష నుంచి ప్రశంసల వరకూ...

కానీ ప్రజాభిప్రాయంలో అది ఒక నిందలా మారింది.

**మాటలు కాదు.. మౌనం**

ఆ సమయంలో చాలామంది మాట్లాడేవారు. సుబ్బరాయుడు మాత్రం మాట్లాడలేదు. ఆయన ఎంచుకున్నది మౌనం. ఆయన చేసినది ఆత్మపరిశీలన. భక్తులు ఎందుకు ప్రాణాలు కోల్పోయారు? జనం భద్రత విషయంలో ఎక్కడ లోపం వచ్చింది?

**నిబంధనలు ఎందుకు పాటించరు?**

కేవలం హెచ్చరికలు సరిపోతాయా? ఈ ప్రశ్నలే తర్వాతి రోజుల్లో ఒక భారీ విధాన నిర?యానికి బీజం వేశాయి.

**నిజం బయటపడింది..విశ్వాసం తిరిగొచ్చింది**

కాలం గడిచింది. తొక్కిసలాట ఘటనపై వచ్చిన అధికారిక నివేదిక ఒక కీలక విషయాన్ని స్పష్టంగా చెప్పింది. అప్పటి తిరుపతి ఎస్పీకి ప్రత్యక్ష బాధ్యత లేదని. అదే ఆధారంగా ప్రభుత్వం ఒక కీలక నిర?యం తీసుకుంది. 14 జిల్లాల ఎస్పీల బదిలీల్లో భాగంగా, ఎల్. సుబ్బరాయుడిని మళ్లీ తిరుపతి జిల్లా ఎస్పీగా నియమించింది. ఇది కేవలం పోస్టింగ్ కాదు. ఇది ఒక అధికారిపై ప్రభుత్వం ఉంచిన నమ్మకానికి అధికారిక ముద్ర. ఆ సమయంలో ప్రతిపక్ష పార్టీలు కొన్ని మీడియా సంస్థలు ఎస్పి సుబ్బరాయుడు పై ప్రభుత్వం పై ఆరోపణలు చేసిన వాటికి స్పందించకుండా నేనొక ఆల్ ఇండియా పోలీస్ సర్వీస్ అధికారిని అంటూ తన పని తన చేసుకుంటూ పోయాడు.

**బ్రహ్మోత్సవాలు..అసలైన పరీక్ష**

తిరిగి తిరుపతి జిల్లా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎస్పీ సుబ్బరాయుడి ముందు మరో పెద్ద సవాల్ నిలిచింది.

తిరుమల బ్రహ్మోత్సవాలు. లక్షలాది భక్తులు. అతి సున్నితమైన భద్రతా ఏర్పాట్లు.చిన్న తప్పిదమే పెద్ద ప్రమాదంగా మారే పరిస్థితి.



ఈసారి మాత్రం ఎక్కడా తొక్కిసలాట లేదు ఎక్కడా గందరగోళం లేదు భద్రతా ఏర్పాట్లు క్రమబద్ధంగా సాగాయి ఒకప్పుడు నిందలు ఎదుర్కొన్న అదే తిరుపతిలో,

ఈసారి "సూపర్ సక్సెస్" అన్న మాటే వినిపించింది. ప్రతిక్షణం అనుక్షణం భద్రతపై సమగ్ర ప్లానింగ్ తో సమీక్షలతో పోలీస్ యంత్రాంగంతో, టిటిడి అధికారులతో కలెక్టర్ వెంకటేశ్వర్ సహకారంతో ఎప్పటికప్పుడు గ్రౌండ్ లెవెల్ అధికారులు కూడా అందుబాటులో ఉంటూ ఏ క్షణమైన చిన్న అలజడి వస్తుంది అంటూ తెలియగానే తానే స్వయంగా సంఘటన స్థలానికి చేరుకొని ప్రజలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకున్నాడు.

**అక్కడినుంచి పుట్టిన ఆలోచన....హెల్మెట్**

ఈ అనుభవాలన్నింటి సారమే 'నో హెల్మెట్ నో పెట్రోల్' విధానం. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం ఎక్కువగా ద్విచక్ర వాహనదారులదే. హెల్మెట్ లేకుండా బండ్లు నడిపే అలవాటు జీవితంపై నిర్లక్ష్యం. ప్రాణం కంటే పెద్దది ఏదీ లేదు అన్న స్పష్టమైన ఆలోచనతో, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తిరుపతి జిల్లాలో ఈ విధానాన్ని కఠినంగా అమలు చేశారు.ఎస్పీ

**ముందుండి.. ప్రజల మధ్యకు**

ఈ నిర్ణయాన్ని ప్రజలకు చేరువ చేయడంలో కూడా ఎస్పీ సుబ్బరాయుడు ముందున్నారు. 700 మంది పోలీస్ సిబ్బందితో నిర్వహించిన భారీ హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీలో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్‌తో కలిసి స్వయంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు దక్కాయి.

**సీఎం ప్రశంస..రాష్ట్రవ్యాప్త గుర్తింపు**

ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా ప్రశంసించారు.

'నో హెల్మెట్ నో పెట్రోల్' విధానం ప్రజల ప్రాణాలను కాపాడే స్ఫూర్తిదాయక చర్యగా అభివరి?ంచారు.

రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసే అవకాశాలు పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఇక్కడే సుబ్బరాయుడి కథ ఒక పూర్తి రీడెంప్షన్ స్టోరీగా మారింది.

**రాజకీయ ఒత్తిళ్లు.. కఠిన వైఖరి**

వైసీపీ నేతల అవినీతిపై జరుగుతున్న సిట్ విచారణల్లో కీలకంగా వ్యవహరించడం, సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవడం వల్ల సుబ్బరాయుడిపై రాజకీయ విమర్శలు కూడా వచ్చాయి. ఒక దశలో మాజీ సీఎం వైఎస్. జగన్ కూడా ఆయనను ఉద్దేశించి హెచ్చరికలు జారీ చేశారు. దానికి ఎస్పీ సుబ్బరాయుడు ఇచ్చిన స్పందన మాత్రం సున్నితంగా, స్పష్టంగా ఉంది మా విధులు మేము నిర్వహిస్తున్నాం%ౌా% మంచి ఆశయంతో పని చేస్తున్నాం. అంతేకాదు నాది కూడా రాయలసీమే అని పరోక్షంగా చెప్పడం ద్వారా తన నేల పౌరుషాన్ని గుర్తుచేశారు.

**అనుభవం నేపథ్యంలో...**

ఎస్పీ సుబ్బారాయుడు 2013 బ్యాచ్ ఐపీఎస్ అధికారి తెలంగాణ క్యాడర్, స్వస్థలం ఉమ్మడి చిత్తూరు జిల్లా కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా సేవలు రెడ్ శాండర్స్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్ ఫోర్స్ హెడ్‌గా కీలక ఆపరేషన్లు మాదకద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాల కట్టడి, మహిళల భద్రతపై ప్రత్యేక ద ృష్టి సారించారు....

**ఏది ఏమైనా ఒక అధికారి..ఒక ద ృక్పథం.. ఒక మార్పు**

ఈ రోజు తిరుపతి జిల్లా రోడ్డు భద్రతలో జన సమూహాల నిర్వహణలో కఠిన పోలీసింగ్‌లో ఒక మోడల్ జిల్లాగా చర్చకు వస్తోంది. దానికి కారణం ఒక అధికారి తీసుకున్న నిర?యాలు. ఆ నిర?యాల వెనుక ఉన్న అనుభవం. అనుభవం వెనుక ఉన్న ఒక బాధాకరమైన రోజు. గత కొన్ని రోజుల క్రితం జిల్లాలో తీవ్రంగా అలసడి స ృష్టించిన కెవిబిపురం మండలం రాయలచెరువు కళత్తూరు గ్రామాన్ని ముంచితిన వై నాని నిఘా వర్గాల ద్వారా ముందుగా సమాచారం సేకరించి దురెటన జరిగిన వెంటనే ముందు పోలీస్ శాఖ సహాయ చర్యలలో పాల్గొనేలా ఎస్పి సుబ్బరాయుడు తన నిధి నిర్వహణను నిర్వహించాడు.ఇలాంటి ఎన్నో ప్రజల భద్రత కోసం తీసుకున్న నిర?యాలు వాటి వైనాన్ని పోగొట్టుకున్న దగ్గరే సాధించి చూపించారూ అన్న మాటకు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు నిలువెత్తు ఉదాహరణ.

## 20 సంవత్సరాల ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎను మోడీ ప్రభుత్వం

ఇది రాష్ట్రానికి, గ్రామానికి వ్యతిరకంగా రూపొందించబడింది' అని రాహుల్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ గ్రామీణ కార్మికులకు బేరసారాల శక్తినిచ్చింది అని లోక్‌సభలో ప్రస్తావించారు. ఈ చట్టంతో దోపిడీ, వలసలు తగ్గాయి. వేతనాలు పెరిగాయి. పని పరిస్థితులు మెరుగుపడ్డాయి. అదే సమయంలో గ్రామీణ మౌలిక సదుపాయాలను నిర్మించి పునరుద్ధరించాయి. ఈ ప్రభుత్వం విఛిన్నం చేయాలనుకుంటున్నది ఖచ్చితంగా ఆ పరపతినే అని రాహుల్ విమర్శించారు. ఈ విబి-జి రామ్ జి బిల్లు పనికి పరిమితిని విధిస్తుంది. దీన్ని తిరస్కరించడానికి మరిన్ని మార్గాలను స ృష్టిస్తుంది. దీంతో గ్రామీణ పేదలకున్న ఏకైక



సాధనాన్ని విబి-జి రామ్ జి బిల్లు బలహీనపరుస్తుంది.

కోవిడ్ సమయంలో ఆర్థిక వ్యవస్థ, జీవనోపాధి కుప్పకూలిపోయినప్పుడు.. కోట్లాది మంది ఆకలి, అప్పుల ఊబిలో కూరుకుపోకుండా ఈ ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ కాపాడింది. దీన్ని మనమనందరం చూశాం. ఇది మహిళలకు బాగా సహాయపడింది. సంత్సరం.. తర్వాత సంవత్సరం.. మహిళలు ఈ పథకాన్ని బాగా ఉపయోగించుకున్నారు. పురుషులకంటే కూడా మహిళలే ఇందులో ఎక్కువగా పాల్గొన్నారు. వారి సంఖ్య పెరిగింది. ఎక్కువ పనిదినాలు పెరిగాయి. ఒక ఉద్యోగ కార్యక్రమానికి రేషన్ ఇచ్చినప్పుడు మొదటగా మహిళలు, దళితులు, ఆదివాసీలు, భూమిలేని కార్మికులే నెట్టివేయడతారు. ఆ తర్వాత ఓబిసి వర్గాలకు చెందినవారు అని రాహుల్ వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన పేదరిక నిర్మూలన, సాధికారత కార్యక్రమాల్లో ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ ఒకటిగా నిలచిందని రాహుల్ నొక్కి చెప్పారు.

## ఏపీ అభివృద్ధికి చేయూతనివ్వండి..

రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రానున్న మూడేళ్లలో రూ.41 వేల కోట్ల ఆర్థిక సహాయం అవసరమని, దీని కోసం వచ్చే బడ్జెట్‌లో ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని చంద్రబాబు కోరారు. అలాగే కరవు పీడిత ప్రాంతాలైన రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల సాగు, తాగునీటి అవసరాలు తీర్చేందుకు గోదావరి వరద జలాలను తరలించే పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఆర్థిక చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు.

**'సాస్కీ'తో ఏపీకి చేయూత**

'పూర్వోదయ', 'సాస్కీ' పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు అండగా నిలవాలని సీఎం కోరారు. పూర్వోదయ పథకం కింద గ్రామీణ మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక కారిడార్ల అభివ ృద్ధికి సహకరించాలని కోరారు. సాస్కీ పథకం కింద పెండింగ్‌లో ఉన్న యూనిటీ మాల్, గండికోట పర్యాటక ప్రాజెక్టులతో పాటు, కొత్త మౌలిక సదుపాయాల కల్పన కోసం 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.10,054 కోట్లు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను ద ృష్టిలో ఉంచుకుని ఈ కీలక ప్రాజెక్టులకు కేంద్ర బడ్జెట్‌లో ప్రాధాన్యతనివ్వాలని చంద్రబాబు కోరారు.

## వృధా జలాలు వాడుకుంటామంటే అభ్యంతరం ఎందుకు?

శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి ఆయన కేంద్ర జల్ శక్తి శాఖా మంత్రి సీ.ఆర్.పాటిల్‌తో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతులు, వివిధ ప్రాజెక్టులకు నిధుల విడుదలపై కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చర్చించి, పలు విజ్ఞప్తులు చేశారు. ప్రత్యేకించి విభజన హామీల్లో భాగంగా ఆమోదం పొందిన ప్రాజెక్టులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని కోరమన్నారు. పెండింగ్ అంశాలపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని అడిగినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు నీటి భద్రత అత్యంత కీలక అంశమని, రాష్ట్రంలో సాగునీటి-తాగునీటి అవసరాలను ద ృష్టిలో ఉంచుకుని కేంద్రం సానుకూల నిరయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. ప్రాజెక్టులపై కేంద్రం రాష్ట్ర సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన ద ృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు జరపాలని, గోదావరి, వంశధార బోర్డుల నిబంధనల కు అనుగుణంగా అనుమతులిచ్చి సత్వర పూర్తి కి సహకరించాలని కోరినట్లు రామానాయుడు చెప్పారు.గోదావరి నదీ జలాల వినియోగానికి సంబంధించి వివాదం విషయంలో మాకు పెద్దగా ఆసక్తి లేదన్నారు. ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజలు అందరూ బాగుండాలనేదే మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన, ఆశయము అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అంతర్గత రాజకీయ పరిస్థితుల నేపథ్యం కూడా ఈ వివాదానికి కొంత కారణమై ఉండవచ్చు అని రామానాయుడు అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం, సీతమ్మ సాగర్ తదితర ప్రాజెక్టుల నిర్మాణ విషయంలో ఏపీ ప్రభుత్వం ఎప్పుడూ, అడ్డు పడలేదన్నారు. అలాంటప్పుడు దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ వృధా జలాలను వాడుకుంటామంటే సహకరించాల్సిన అవసరం ఉందని రామానాయుడు చెప్పారు. గడచిన 50 ఏళ్లలో 1.53 లక్షల టిఎంసిల గోదావరి వరద నీరు సముద్రం పాలైపోయిందని, గడచిన ఐదేళ్లలో 20,000 టిఎంసిల నీరు బంగాళాఖాతం పాలయిందన్నారు. ఎగువ రాష్ట్రాల్లో ప్రాజెక్టులు కడితే దిగు రాష్ట్రం నష్టపోతుంది తప్పితే తెలంగాణ ఎడారి అవుతుంది అనడంలో అర్థం లేదు అన్నారు.

భారతదేశం సస్యశ్యామలం అవడానికి నదుల అనుసంధాన ప్రక్రియ అత్యంత కీలకమని దివంగత మాజీ ప్రధాని వాజ్ పేయి ఏనాడో చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కూడా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్నది కూడా, అదే కార్యక్రమంగా ఆయన చెప్పారు. ఏటా సగటున మూడు వేల టీఎంసీలు గోదావరి జలాలు సముద్రంలో కలిసిపోతున్నాయని, అందులో కేవలం 200 టీఎంసీలు మాత్రమే మేము ప్రతిపాదించిన ప్రాజెక్టుకు సరిపోతుందన్నారు. ఈ ప్రతిపాదన తక్షణం అంగీకరించి అనుమతులు ఇవ్వాల్సిన అవసరం ఉందని జల శక్తి మంత్రి ద ృష్టికి తీసుకువచ్చినట్లు రామానాయుడు చెప్పారు.పోలవరం జాతీయ ప్రాజెక్టులో వివిధ పనులకు సంబంధించి పెండింగులో ఉన్న అనుమతులు వెంటనే వచ్చేలా చూడాలని, 2011లో జారీ చేసిన స్టాప్ వర్క్ ఆర్డర్ ను శాశ్వతంగా రద్దు చేయాలని, పోలవరం కుడి, ఎడమ ప్రధాన కాలువ సామర్థ్యాన్ని ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా 17,500 క్యూసెక్కులకు పెంచి నిర్మిస్తున్నామని, అందుకు అయ్యే వ్యయాన్ని కూడా పోలవరం ప్రాజెక్టు ఖర్చులో చేర్చాలని కోరినట్లు చెప్పారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని కేంద్ర మంత్రికి సీఎం వివరించారన్నారు.

**వంశధార నది వివాద ట్రిబ్యునల్**

వంశధార నది వివాదానికి సంబంధించి ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుల అమలు ఇంకా పూర్తిగా జరగడం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రమంత్రికి గుర్తు చేశారన్నారు. నేరడి బ్యారేజ్ నిర్మాణం శ్రీకాకుళం జిల్లాలోని కరువు ప్రాంతాల నీటి అవసరాలకు అత్యవసరమని తెలిపారు. దీనికి అనుమతులు మంజూరు చేయాలని కోరామన్నారు. ఆల్మట్టి ఎత్తు పెంపు వివాదం సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నందున కర్నాటక ప్రభుత్వం దీనిపై ముందుకు వెళ్లకుండా కేంద్ర ప్రభుత్వం నిలువరించాలని పాటిల్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరినట్లు జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు వెల్లడించారు.

## జనం గడ్డి పెట్టినా జగన్‌కు బుద్ధి రాలేదు

తాము మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ కలలు కంటున్నారని అవన్నీ పగటి కలలేనన్నారు. మళ్లీ మరోసారి వైసీపీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదన్నారు. జగన్ బెదిరింపులకు పాల్పడుతున్నారని ప్రజలు గడ్డి పెట్టినా జగన్ బుద్ధి మారలేదనే విషయం ఆయన మాటలతోనే సుస్పష్టమవుతుందన్నారు. ఈ తరహా మాటలు జగన్ తగ్గించుకోకపోతే తగిన బుద్ధి చెబుతామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

## ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

ఈ సమావేశాల ద్వారా ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి, పాలనలో వేగం పెంచడం, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని పార్టీ వర్గాలు వెల్లడించాయి

## ఏపీ ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో మార్పు

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :**

ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు జరిగాయి. హెూలీ, రంజాన్ పండుగల ద ృష్ట్యా కొన్ని పరీక్షల తేదీలను సవరిస్తూ ఇంటర్ బోర్డు శుక్రవారం కొత్త టైం టేబుల్‌ను విడుదల చేసింది. ఈ మార్పుల ప్రకారం మొత్తం నాలుగు పరీక్షల తేదీలు మారాయి.వివరాల్లోకి వెళితే, 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి మార్చి 3న (హెూలీ) జరగాల్సిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం మ్యాథమెటిక్స్ పేపర్-2ఏ, సివిక్స్ పేపర్-2 పరీక్షలను మార్చి 4వ తేదీకి వాయిదా వేశారు. అదేవిధంగా, మార్చి 20న (రంజాన్) నిర్వహించాల్సిన ప్రథమ సంవత్సరం అడ్మినిస్ట్రేషన్ పేపర్-1, లాజిక్ పేపర్-1 పరీక్షలను మార్చి 21కి మార్చారు.మిగిలిన పరీక్షలన్నీ గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే యథాతథంగా జరుగుతాయని బోర్డు అధికారులు స్పష్టం చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 24 నుంచి మార్చి 23 వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి. ప్రభుత్వం ప్రకటించిన 2026 సెలవుల జాబితాను అనుసరించి ఈ మార్పులు చేసినట్లు బోర్డు తెలిపింది. సవరించిన టైం టేబుల్‌ను విద్యార్థులు ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవాలని, దానికి అనుగుణంగా పరీక్షలకు సిద్ధం కావాలని అధికారులు సూచించారు.



# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా
శనివారం, డిసెంబరు 20, 2025



వైజ్ఞానిక ప్రదర్శనలతో

## విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం

- చిన్ననాటి నుంచే సామాజిక సమస్యలపై అవగాహన
- కెరీర్ పరంగా ఉన్నత లక్ష్యాల సాధన దిశగా నడిపించేందుకు ప్రోత్సాహం
- జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
బాల వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని.. చిన్న నాటి నుంచే సామాజిక సమస్యలపై అవగాహన ఏర్పడి, వాటికి శాస్త్రీయ పరిష్కారాలకు సంబంధించిన ఆవిష్కరణలకు వీలవుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. ఆంధ్రప్రదేశ్ కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పి.ఈశ్వర్, విద్యాశాఖ అధికారులతో కలిసి గుణదలలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో జిల్లాస్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. స్టెమ్ ఫర్ వికసిత్ అండ్ ఆత్మనిర్భర్ భారత్ ఇతివృత్తంతో పాటు సుస్థిర వ్యవసాయం, వ్యర్థాల నిర్వహణ, హరిత ఇంధనం, భవిష్యత్తు సాంకేతికతలు, గణిత వినోదం, ఆరోగ్యం, జల వనరుల నిర్వహణ, సంరక్షణ ఉప ఇతివృత్తాలతో నిర్వహించిన కార్యక్రమంలో 169 ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. వ్యక్తిగత, బృంద, ఉపాధ్యాయ కేటగిరీల్లో నిర్వహించిన ప్రదర్శనలో గెలుపొందిన ప్రాజెక్టులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మక, సమస్య పరిష్కార ఆలోచనా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఉపయోగపడ తాయన్నారు. తరగతి గదిలో నేర్చుకున్న పరిజ్ఞానానికి ప్రాక్టికల్ నైపుణ్యాలు జోడించడం ద్వారా నవ ఆవిష్కరణలు వస్తాయన్నారు. ప్రతి విద్యార్థికి ఉన్న ప్రత్యేక నైపుణ్యాలను గుర్తించి, వాటిని ప్రోత్సహించేందుకు వీలవుతుందన్నారు. కెరీర్‌లో ఉన్నతంగా ఎదిగేందుకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని చేరుకునేందుకు ప్రభుత్వం చేయూతనిస్తోందని..ఇందుకు గౌరవ ముఖ్యమంత్రికి, మంత్రివకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. నేడు మనం ఉపయోగిస్తున్న మొబైల్‌కు సంబంధించి ఏడు నోబెల్ ఆవిష్కరణలు ఉన్నాయంటే సైన్స్ శక్తి సామర్థ్యం ఏంటో తెలుస్తోందన్నారు. టీమ్ ఎన్టీఆర్ సమష్టి కృషితో విజ్ఞానంతో పాటు అన్ని రంగాల్లోనూ నెం.1గా నిలిచేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పి.ఈశ్వర్ మాట్లాడుతూ ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో భాగస్వాములైన ప్రతి విద్యార్థీ విజేతేనని, సమగ్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించే శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈవో ఎల్.చంద్రకళ, పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ వరప్రసాద్, హెచ్ఎం సిస్టర్ షైనీ థామస్, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రాంబాబు, జిల్లా సైన్స్ అధికారి కె.పిచ్చేశ్వరరావు, డీసీఈబీ సెక్రటరీ ఉమర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ అంబికా జన్మదిన వేడుకలు!

### హిందూపురం వాల్మీకి నేతల సన్మానం

ప్రజాభూమి, హిందూపురం ప్రతినిధి
అనంతపురం లోకసభ సభ్యులు, హిందూపురం వాసి అంబికా లక్ష్మి నారాయణ వాల్మీకి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరగగా.... హిందూపురం నుండి వాల్మీకి సంఘం నేతలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అనంతపురం లో అంబికా ఇంటికి వాహనాల్లో భారీ



ఎత్తున వెళ్లి ఘనంగా సన్మానం చేశారు. హిందూపురం వాల్మీకి నేతలను ఎంపీ అంబికా ఎంతో ఆప్యాయత తో పలకరించి పలు విషయాలు చర్చించినట్లు వాల్మీకి సంఘం హిందూపురం అధ్యక్షులు వెంకటరమణ పేర్కొన్నారు. తన పరిధిలో హిందూపురం వాల్మీకి సంఘం పురోభివృద్ధికి సహకారం ఎప్పుడు ఉంటుందని అంబికా లక్ష్మీనారాయణ భరోసా ఇచ్చారు.



వాల్మీకి సంఘం అధ్యక్షులు వెంకటరమణ తో పాటు నాయకులు ఆదినారాయ, రిటైర్డ్ ఎస్సై లోకేష్, వైటీపీ శ్రీనివాసులు, ఆకుల సూరి తదితర నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ లక్ష్మి నారాయణ ఆధ్వర్యములో పల్స్ పోలియో శిక్షణ కార్యక్రమం



పెద్ద దోర్నాల ప్రజాభూమి
కొర్రపోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పల్స్ పోలియో శిక్షణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూదేశావ్యాప్తంగా ఆదివారం ప్రారంభించి మూడురోజులు జరిగే కార్యక్రమును విజవంతంగా నిర్వహించాలని,0 to 5 సంవత్సరముల పిల్లలకు పోలియో చుక్కలు వేయాని పోలియో నిర్ములణకు ప్రతిఒక్కరు కృషి చేయాలనీ అన్నారు. గ్రామములో మైకు ద్వారా శనివారంప్రచారం నిర్వహించాలని అన్నారు. దోర్నాల మలేరి యా సబ్ యూనిట్ ఆఫీసర్ కందుల ఇశ్రాయేల్ మాట్లాడుతూ దేవాలయం, చర్చిలలో మైకు ద్వారా ప్రచారం చేయించాలని ఏఎన్ఎం, ఆశలకు తెలియ చేసారు, నిర్దేశించిన బూత్ ల వద్ద ఉదయం 6 గంటల నుండీ 5 గంటలవరకు ఉండాల న్నారు, సాధ్యమైనంత వరకు మొదటి రోజే కవర్ అయ్యేటట్లుగా చూడాలని అన్నారు.సి హెచ్ ఓ గౌస్ మొహిద్దీన్ మా ట్లాడుతూ సమయపాలన పాటించి ప్రతి పిల్లవానికి సిరాగుర్తు తప్పనిసరిగా వేయాలని, వాక్సిన్ కారియర్, నీడఉన్న ప్రాం తంలో ఉంచాలని,18 బూతులు లలో బూత్ కీ 4



గురు చొప్పున విధులు నిర్వర్తించాలని తెలియచేశారు.బూత్ లెవెల్ లొసక్రమంగా పోలి యో చుక్కలు వేయాలి అని రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ ఉంటుంది అని టాలీ షీట్, లు దగ్గర ఉండాలని ఎప్పటికప్పుడు వాక్సిన్ వృధా కాకుండా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్ర మం లో ఏఎన్ఎంలు, ఆశలు, అంగన్ వాడిటీచర్ ర్లు, సిహెచ్ డబ్ల్యూ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

పకడ్బందీ ఏర్పాట్లతో

## పల్స్ పోలియోను విజయవంతం చేయండి

- కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
ఈ నెల 21వ తేదీ ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని పకడ్బం దీ ఏర్పాట్లతో వివిధ శాఖల అధికారులు సమ న్వయంతో 100 శాతం విజయవంతం చేయా లని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 966 పోలియో బూత్‌ల పరిధిలో దాదాపు 2,48,900 మంది సున్నా నుంచి అయిదేళ్లలోపు పిల్లలు లక్ష్యంగా పల్స్ పోలియో నిర్వహించడం జరు గు తుందని.. వైద్య ఆరోగ్యం, రెవెన్యూ, పంచా యతీ రాజ్, మునిసిపల్, ప్రజా రవాణా, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులు కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు.

611 గ్రామీణ బూత్‌లు, 355 అర్బన్ బూత్‌లు, 71 మొబైల్ బృందాలు, 35 ట్రాన్సిట్ పాయింట్ల ద్వారా ప్రత్యేక బృందాలు సేవలందిస్తా య న్నారు. ఈ నెల 21న బూత్ స్థాయిలోనూ.. ఈ నెల 22, 23వ తేదీల్లో ఇంటింటి సర్వే ద్వారా చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగు తుందన్నారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ కేంద్రా ల సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసేలా అధికారులు చూడాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంపై ఇప్పటి నుంచే వివిధ మార్గాల ద్వారా అవగాహన కల్పించాలని.. ముఖ్యంగా హైరిస్క్ ప్రాంతాలను గుర్తించాలని సూచిం చారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు తదితర చోట్ల కూడా పాయింట్లు ఏర్పాటు చేయాలని ఆదేశిం చారు. సూపర్వైజరీ అధికారులు కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంత మయ్యేలా చూడాలని ఏ ఒక్కరూ మిగిలి పోకుండా ఇమ్యున జైషేన్ జరిగేలా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశిం చారు. సమావేశంలో విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, డా. సునీల్, డా. జె.సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో విద్యాభ్యాసం కొనసాగించాలి




### -ఎల్.ఆర్.జి నాయుడు జూనియర్ కళాశాల వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్
ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాన్ని చేరుకునేందుకు క్రమశిక్షణ, పట్టుదల, అంకిత భావంతో ముందుకెళ్లాలని హిందూపురం డిఎస్పీ మహేష్, డి ఐ ఈ ఓ చెన్నకేశవ ప్రసాద్ సూచించారు. శుక్రవారం హిందూపురం రూరల్ మండల పరిధిలోనికిరికెర ఎల్.ఆర్. జి. నాయుడు జూనియర్ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ, డిఐఈఓలు మాట్లాడుతూ, విద్యార్థులు లక్ష్యాన్ని నిర్ణయించుకుని చదవాలని సూచించారు. ముఖ్యంగా మొబైల్ ఫోన్లు, మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా బాధ్యతతో మెలగాలని పేర్కొన్నారు. ఈ రెండు సంవత్సరాలు జీవితంలో ఎంతో ముఖ్యమని, తల్లిదండ్రులు, పెద్దలను గౌరవిస్తూ ఉపాధ్యాయులు చెప్పే మాటలు వింటూ మంచి వృద్ధిలోకి రావాలని తెలిపారు. ఇంటర్ పరీక్షలకు కేవలం రెండు నెలల వ్యవధి మాత్రమే ఉందని, ఈ సమయంలో విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకు ని అటు తల్లితండ్రులు, కళాశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటి వరకు ఈ కళాశాలకు మంచి పేరు ఉందని, దాన్ని ప్రస్తుత విద్యార్థులకు కూడా కాపాడాలని కోరుతూ, ఎటువంటి లాభా పేక్ష లేకుండా ఎన్నో మంచి సౌకర్యాలు కల్పించిన యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. పాఠశాల కార్యదర్శి బాలసుందరం మాట్లాడుతూ, భవిష్యత్ లో ఎన్నో రంగాలలో మంచి అవకాశాలు ఉంటా యని, విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత విద్యావం తులై మంచి ఉద్యోగాలు తెచ్చుకుని కుటుంబానికి, దేశానికి సేవచేయాలని కోరారు. వచ్చే రెండు సంవత్సరాలలో కళాశాలలో ఇప్పుడున్న ప్రయోగశాల స్థానంలో అత్యాధునిక సాంకేతిక



ప్రయోగశాలలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో విద్యా సంస్థల డైరెక్టర్ నికిల్ గోవింద రామమూర్తి, కార్యదర్శి బాలసుందరం, ఎల్.ఆర్.జి విద్యాసంస్థల అకాడమీ డైరెక్టర్ ప్రసాద్, ప్రిన్సిపాల్ బ్రహ్మ చారి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సంజీవరెడ్డి, ప్రధానోపాధ్యాయులు సుధా, అధ్యాపకులు,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ కు అందరూ సహకరిద్దాం

### -మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు సఖి సురక్ష స్క్రీనింగ్ పరీక్షలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్
మహిళల్లో ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధన కోసం అందరూ కృషి చేద్దామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని మేళాపురం సర్కిల్ మీ-సేవ సెంటర్, రహమత్ పురం షాదీమహల్ లో ఉచితంగా మహిళలకు సఖి సురక్ష స్క్రీనింగ్ పరీక్షలు మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తో పాట ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్ర, శనివారాల్లో రెండు రోజులపాటు సఖి సురక్ష కింద మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరాల్లో మహిళలకు థైరాయిడ్, షుగర్, విటమిన్ లోపం, సర్వైకల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, ఎనీమియా, ప్రోటీన్ లోపం, మానసిక వైద్యానికి సంబంధించి కౌన్సిలింగ్ వంటి 16 రకాల టెస్ట్ లు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలందరూ ఆయా వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తుందని, రూ.5 లక్షల ఆరోగ్య బీమా, ఆయుష్మాన్ భారత్ కార్డ్ సైతం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్డు ద్వారా నెట్ వర్క్ ఆసుపత్రులలో వైద్య సహాయం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జులు, టీడీపీ నాయకులు, వైద్య సిబ్బంది, మెప్మా అధికారులు, సీ.ఓ.లు, ఓ.బీ.లు,



ఆర్పీ లు తదితరులు పాల్గొన్నారు.

## దోర్నాల ఎస్సై వెంకట రమణయ్యకు ఘన సన్మానం

### -సేఫ్టీ డైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి



పెద్ద దోర్నాల ప్రజాభూమి
పెద్దదోర్నాల మండలం, దోర్నాలలో నూతన ఎస్సైగా ఎస్ వెంకట రమణయ్య పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత దోర్నాల సేఫ్టీ డైవర్స్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్.షేక్షావలి అసోసియేషన్ సభ్యులు ఎస్సై ఎస్. వెంకటరమణయ్యను మర్యాదపూర్వకముగా పోలీస్ స్టేషన్లో కలిసి పూలమాలలతో శాలువలతో స్వీటు తినిపించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సేఫ్టీ డైవర్స్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ షేక్షావలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## నేడు దోర్నాల మండలంలో పర్యటించనున్న గూడూరి ఎరిక్షన్ బాబు



పెద్ద దోర్నాల ప్రజాభూమి
పెద్దదోర్నాల మండలం, దోర్నాల్లో శనివారం ఉదయం 8:00 గంటలకు ఏ.బీ. ఎం. పాలెంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరు ఎలగూడూరు ఎరిక్షన్ బాబు పాల్గొంటారు అని దోనాల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ మాబు శుక్రవారం ప్రకటనలో తెలిపారు.11:00 గంటలకు అంగన్వాడీ టీచర్లకు ఐ సి డీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో5జీ స్మార్ట్ ఫోన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. 12:00 గంటలకు దోర్నాల పంచాయతీ కార్యాలయంలో కార్మికులకు బట్టలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.కనుక కార్యక్రమానికి దోర్నాల మండలంలోని అన్ని గ్రామాల కూటమి నాయకులు అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ మాబు కోరారు.

## దోర్నాల మండలం పాస్టర్స్ కు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ నూతన వస్త్రాలు పంపిణీ



పెద్ద దోర్నాల ప్రజాభూమి
ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ క్రిస్మస్ పండుగ సందర్భంగా ముందుగా క్రైస్తవ సోదర సోదరీమణులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా దోర్నాల మండలం లోని పాస్టర్స్ కు ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దోర్నాల మండల కన్వీనర్ ఘంటా వెంకటరమణారెడ్డి దోర్నాల మండలం లోని వివిధ గ్రామాలలోఉన్న చాట్ల గంగయ్య చాట్ల ఇర్మియ పూర్ణ కంటి యోహాను పూర్ణ కంటి యాకోబు సింగ ఆవులయ్య భూదాల చిన్న సుబ్బయ్య గౌతమ్ ఎల్లయ్య ఓ రాజు సింగ ఏసు పి పేతురు పి ఎల్లయ్య సింగ ఏసులు తదితర పాస్టర్లుకు నూతన వస్త్రములు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలోవైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దోర్నాలకు నూతనంగా వచ్చిన ఎస్సై వెంకట రమణయ్యను ఘనంగా సన్మానించిన వైసిపి నాయకులు

పెద్ద దోర్నాల ప్రజాభూమి
పెద్ద దోర్నాల మండలం, దోర్నాల పోలీస్ స్టేషన్ కు నూతనంగావచ్చిన ఎస్ ఐ వెంకటరమణయ్యను పూల మాలలతో శాలువలతో దోర్నాల మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు గంటా వెంకటరమణా రెడ్డి దోర్నాల మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ డి.రసూల్ అల్లు రమణారెడ్డి రావి క్రిందిరామారావు స్వామి వేన్న.వెంకటేశ్వర రెడ్డి వైసీపీ నాయకులు ప్రజా ప్రతి నిధుల ప్రజలు తదితరులు



పాల్గొన్నారు.

## ధర్మవరం పట్టణంలో సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన హరీష్ బాబు

ప్రజా భూమి, ధర్మవరం
ధర్మవరం పట్టణంలోని బలిజ కళ్యాణ మండపం వద్ద సుమారు 275 మీటర్ల పొడవుతో రూ.40 లక్షల జనరల్ ఫండ్ వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.... పట్టణ అభివృద్ధే లక్ష్యంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ సమన్వయంతో ధర్మవరంలో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి జరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా నాణ్యమైన రోడ్లు నిర్మించడం ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.

ఈ సీసీ రోడ్డు నిర్మాణం మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ప్రత్యేక సహకారం, చొరవతో, ఆయన ఆధ్వర్యంలో మంజూరైన నిధులతో జరుగుతుండడం ధర్మవరం ప్రజలకు శుభపరిణామమని హరీష్ బాబు పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు ధర్మవరం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన నిధులు మంజూరు చేయడం వల్లే ఇలాంటి అభివృద్ధి పనులు సాధ్యమవుతున్నాయని తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనులు వేగవంతంగా పూర్తిచేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు హరీష్ బాబు సూచించారు. ఈ రోడ్డు పూర్తయితే స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సులభమవుతాయని, వర్షాకాలంలో వచ్చే సమస్యలు పూర్తిగా తొలగిపోతాయని అన్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శనివారం 20, డిసెంబర్ 2025

## ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి

**-పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**




**ప్రజాభూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

డిసెంబర్ 21వ తేదీ ఆదివారం నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో దినం సందర్భంగా ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం బరింకలపాడు, జీలుగుమిల్లి మండలంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో పల్స్ పోలియో దినానికి సంబంధించిన అవగాహన పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహించకుండా తమ పిల్లలను సమీపంలోని పోలియో కేంద్రాలకు తీసుకువెళ్లి చుక్కలు వేయించాలని సూచించారు. ప్రతి చిన్నారికి ఆరోగ్యవంతమైన భవిష్యత్తు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది నిర్విరామంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ధ్యాన దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలి

**-ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**



**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

ప్రతి ఒక్కరూ రోజూ ధ్యానం చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకొని, ఉల్లాసమైన ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందవచ్చని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు. ఈ నెల 21వ తేదీ (ఆదివారం) ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని, జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం గ్రామంలోని శ్రీ రామచంద్ర మిషన్ - హార్ట్ ఫుల్ నెస్ సెంటర్ నందు ప్రత్యేక ధ్యాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని, తమ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని ఆయన కోరారు. అలాగే అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు మడివి పుల్లారావు, బద్దె ముత్యాలరావు, రావుల నాని తదితరులు హాజరై పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టాన్ని ప్రతి రైతు తెలుసుకోవాలి

**ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట**




కామవరపుకోట మండలం, శుక్రవారం నాడు తడికలపూడి గ్రామంలో వ్యవసాయ శాఖ, మం డల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం 2005 పై రైతు సోదరులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ముఖ్యం గా రైతులు పౌరులు, పౌరులు శాఖాపరమైన వారికి తెలియని సమాచారం తెలుసుకోవడం హక్కు, తెలియజేయడం ప్రభుత్వ శాఖల శాఖల బాధ్యత అని తెలియజేసినారు. ప్రతి ఒక్క రైతు మరియు పౌరులు ఈ విధమైన సమాచార హక్కు చట్టంపై అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలని, అదేవిధంగా అవసరం మేరకు ఈ చట్టాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపా రు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు గ్రామ రైతు సోదరులు హాజరైనారు.

## గ్రామీణ ప్రజలకు సేవలు సులభతరం

**-అంగన్వాడీ కార్యకర్తలకు 5జి సెల్‌ఫోన్లు అందజేసిను మంత్రి సారథి**




**ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

గ్రామీణ నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా, పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం స్మార్ట్ టెక్నాలజీని అంగన్వాడీ వ్యవస్థలో ప్రవేశపెట్టిందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. నూజివీడులోని టీడీపీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 319 మంది అంగన్వాడీ కార్యకర్తలకు 5జి స్మార్ట్ సెల్‌ఫోన్లు పంపిణీ చేశారు. ఇందులో ఆగిరిపల్లి మండలానికి చెందిన 68 మంది అంగన్వాడీ టీచర్లు ఉన్నారు. పిల్లల పోషణ, గర్భిణీ తల్లుల ఆరోగ్య పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా జరిగేందుకు ఈ డిజిటల్ విధానం ఉపయోగపడుతుందని మంత్రి పేర్కొన్నారు. అంగన్వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఆగిరిపల్లి మండల సూపర్వైజర్లు జి రాజ్యలక్ష్మి , జి రాగమయి, కమలాబాయి మరియు ఆగిరిపల్లి మండల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# శనివారం పేట కాజ్ వే నిర్మాణానికి ఆర్థిక పరమైన ఆమోదం లభించింది

**ఎమ్మెల్యే బడేటి చంటి**



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

ఏలూరు, పరిసర ప్రాంతాల ప్రజలకు చిరకాల వాంఛగా మిగిలిన శనివారపు పేట కాజ్‌వే వద్ద బ్రిడ్జి నిర్మాణానికి ఆర్థికపరమైన ఆమోదం లభించిందని, వచ్చేనెలలోనే టెండర్లు పిలవడం, పనులు ప్రారంభం కావడం జరుగుతుందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. తన పర్యటనలో భాగంగా ఈ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణానికి ఆమోదం తెలిపి ప్రస్తుతం నిధుల విడుదలకు మార్గం సుగమం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఎంతో ప్రతిష్టాత్మకమైన బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంపిక కావడం కూటమి ప్రభుత్వానికి ఎంతో గర్వకారణమని బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు పవర్ పేటలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన నగరాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరిస్తూనే, వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి, ఇతర నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఏలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని, ప్రజలకు మరిన్ని మేళ్ళు చేయాలన్నదే తమ అంతిమ లక్ష్యమని ఆయన వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానంగా నియోజకవర్గంలోని రోడ్లు, డ్రైన్ల అభివృద్ధికి 54కోట్ల, 86లక్షల రూపాయల భారీ నిధులను వివిధ గ్రాంట్ల ద్వారా మంజూరు చేయించి, కొన్ని పనులు పూర్తిచేసి, మెరుగైన రోడ్లు,డ్రైన్ల నిర్మాణాలు పూర్తిచేశామన్నారు. అలాగే నగర ప్రజలు వేయికళ్ళతో ఎదురుచూస్తోన్న శనివారపు పేట బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన ఆర్థికపరమైన ఆమోదం లభించిందన్న ఆయన త్వరలోనే శంకుస్థాపన జరగనుందన్నారు. ఇక ఏలూరుకు చుట్టుపక్కల ఉన్న విలీన పంచాయతీల్లోని ప్రజలకు గోదావరి జలాలను త్రాగునీరుగా అందించేందుకు అమృత్ - 2 పథకంలో భాగంగా 143 కోట్ల రూపాయలతో వివిధ పనులు చేపట్టేందుకు టెండర్లను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. వచ్చే ఏడాది చివరి నాటికి ఈ పనులు పూర్తిచేస్తామన్నారు. అలాగే 148 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీల అభివృద్ధికి టెండర్లను ఆహ్వానించామన్నారు. నిధులనన్నింటినీ సమీకృతం చేసుకుంటూ ఏలూరు నగరాభివృద్ధికి అగ్రతాంబూలం వేస్తున్నామన్న ఆయన భవిష్యత్తులో ఏలూరును అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. కాగా,,, వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తున్నారంటూ వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే బడేటి చంటి మండిపడ్డారు. పిపిపి విధానమంటే అందరి సమిష్టి కృషికి ప్రతిక అన్న ఆయన తద్వారా వచ్చే ఫలాలు అందరికీ సమానంగా దక్కుతాయన్నారు. వైద్య విద్య అంటే ఏంటో ముందు అవగాహన చేసుకుని విమర్శలు చేయాలని జగన్‌కు సూచించిన ఎమ్మెల్యే చంటి ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సకల సదుపాయాల కల్పనే లక్ష్యంగా పిపిపి విధానాన్ని అమలు చేస్తున్నామనే విషయాన్ని గ్రహించాలని హితవు పలికారు. ఈ నిర్ణయం ప్రతిభ కలిగిన వైద్య విద్యార్థులకు మేలు చేసేదేనంటూ పేర్కొన్న ఆయన,,, కోటి సంతకాల పేరుతో ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేశారంటూ ధ్వజమెత్తారు. కోటి సంతకాల పేరుతో వైసిపి నాయకులు ఆడిన డ్రామాలన్నీ ప్రజలకు తెలుసునన్న ఆయన,,, ఈ కార్యక్రమంతో జగన్ గ్రాఫ్ మరింత దిగజారిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. సమావేశంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, డిప్యూటి మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం,ఎస్సెమ్మార్ పెదబాబు, మాజీ వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ధార్మిక సేవ సంఘ కన్వీనర్‌గా లక్ష్మణాచార్యులు

**ప్రజాభూమి ప్రతినిధి-కుకునూరు**



స్థానిక కుక్కునూరు గ్రామానికి చెందిన వాడపల్లి లక్ష్మణాచార్యులకు వారి యొక్క ధార్మిక సేవ దృక్పథాన్ని గుర్తించి ఏలూరు జిల్లా ధార్మిక సేవా సంఘం కన్వీనర్ గా నియమించారు స్థానిక సాయి బాబా గుడిపంతులుగా కుక్కునూరు మండలంలో ప్రవేశించి గత 30 సంవత్సరాల పైబడి ఈ మండలంలోని ఉంటూ ప్రజాసేవలో సైతం పాల్గొనాలని ఉద్దేశంతో భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు వారిని ఆకర్షించే వారి అడుగుల ఆర్ఎస్ఎస్ వైపు నుండి క్రమశిక్షణమైన కార్యకర్తగా పేరు తెచ్చుకున్నట్లు తెలిపారు వారి సేవలను గుర్తించి వారికి బిజెపి మండల కోశాధికారి పదవిని అప్పగించారనీ ఇప్పుడు వారి సేవలను జిల్లా స్థాయి వరకు కొనసాగించాలని ఉద్దేశంతో జిల్లా ధార్మిక సేవా సంఘం కన్వీనర్గా ఎంపిక చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా వాడపల్లి లక్ష్మాచార్యులు మాట్లాడుతూ తాను మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించానని విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు కలిగి ఉన్నానని తెలిపారు నేను అనే భావం కాకుండా మనం అనే భావనతో దానిని అందరిలో కలిగించాలని అహర్నిశం శ్రమించానని తెలిపారు తన ఆశయాలకు ఆలోచనలకు దగ్గరగా ఉన్న భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు ఆకర్షించాయని అందుకనే ముందుగానే ఆర్ఎస్ఎస్ వైపు నుండి నడిచి క్రమశిక్షణమైన కార్యకర్తగా పేరు తెచ్చుకున్నట్లు తెలిపారు తనకు కల్పించిన ఈ పదవికి న్యాయం చేసే విధంగా కొనసాగుతానని తెలిపారు ఈ పదవి పొందిన లక్ష్మణాచార్యులకు పలువురు అభినందనలు తెలిపారు.

# ప్రత్యేక జిల్లా కోరుతూ... ఈనెల 22న మన్యం బంద్

**జిల్లా సాధన కమిటీ**

**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**




రంపచోడవరం, పోలవరం నియోజకవర్గాలు కలిపి ప్రత్యేక జిల్లా చేయాలనే డిమాండ్ సాధనకు ఈనెల 22వ తేదీన తలపెట్టిన మన్యం బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ, రంపచోడవరం పోలవరం జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో మోటర్ బైక్ ప్రచారం ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ యాత్ర శుక్రవారం బుట్టాయగూడెం,కోట రామచంద్రపురం ఐటీడి ఏ, దొరమామిడి, రామారావు పేట సెంటర్, రెడ్డిగణపవరం గ్రామాల మీదుగా జరిగింది. ఈ యాత్రనుద్దేశించి జిల్లా సాధన కమిటీ కన్వీనర్ తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలవరం జిల్లాలో పోలవరం నియోజవర్గం లేకపోవడం సరి కాదన్నారు. జిల్లా ప్రకటన సమయంలో ప్రజా అభిప్రాయం సేకరించకుండా రంపచోడవరంకు పోలవరం పేరు పెట్టి పోలవరం ప్రాంతం లేకుండా చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈనెల 22వ తేదీన జరిగే మన్యం బందు లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, మొడియం నాగమణి, కారం భాస్కర్, పోలోజు నాగేశ్వరావు. కారం ముత్యాలరావు. కురసం భీమరాజు. వెట్టి వీరయ్య. చంద్రు బుల్లమ్మ. మహేష్. కారం సూర్యచంద్రం పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు

# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయండి

- డాక్టర్ వి వరప్రసాద్
- డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ.

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**




లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ నవ్య జీవన్ ఆధ్వర్యంలో ఏఎన్ఎం లకు, ఎం ఎల్ హెచ్ పి లకు, హెల్త్ అసిస్టెంట్లకు పల్స్ పోలియో పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది,. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి వరప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ 21వ తేదీ ఆదివారం జరుగు పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా ఐదు సంవత్సరములు లోపు ప్రతి బిడ్డకు పోలియో చుక్కల అందేలా చూడాలని ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి అందరు సహకారం తీసుకోవాలని తెలిపారు. డాక్టర్ నవ్య జీవన్ మాట్లాడుతూ పి హెచ్ సి పరిధిలో 3,535 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, 35 బూతులు ఏర్పాటు చేశామని, స్కూల్స్, సచివాలయంలో, అంగన్వాడి సెంటర్లలో ఈ పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలలో పిల్లలకు చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కే బి కే రమేష్ రెడ్డి పల్స్ పోలియో యొక్క కార్యక్రమం నిర్వహణపై అవగాహన కల్పించారు. అనంతరం ఎంఆర్ఓ ఆఫీస్ నందు పల్స్ పోలియో కన్వర్జెన్సీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్ ఓ ఎడ్ల దుర్గా కిషోర్. ఎంపీడీవో ఉమామహేశ్వర రావు. ఎం ఈ ఓ రాయప్రోలు గంగాధర్ శర్మ. డాక్టర్ గమిని దినేష్. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. పి హెచ్ ఎన్ పి ఎలిజిబెత్, సూపర్వైజర్ ఎస్ కె అమలేశ్వరరావు, ఫార్మసిస్ట్ పివి స్వామి, స్టాఫ్ నర్స్ లు ముత్యవల్లి, సౌజన్య, ప్రియాంక. ఏ ఎన్ ఎం లు ఎం ఎల్ హెచ్ పి లు, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు అభివృద్ధి చెందిన సాంకేతికత అందించే దిశగా "ఎ ఐ" లాబ్ ఏర్పాటు.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మనేంద్రరావు.**

**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**



విద్యార్థులకు అభివృద్ధి చెందిన సాంకేతికతతో కూడిన విద్యను అందించడానికి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మనేంద్రరావు తెలిపారు. స్థానిక పత్రికలకు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ ఆదేశాల మేరకు ఓఎన్ జి సి సంస్థ సహకారంతో బుట్టాయగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మీద శిక్షణ ఇవ్వాలని కోరగా ఓఎన్ జి సి స్పందించి, కళాశాలలో సుమారు 20 కంప్యూటర్లతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ను రూపొందించనున్నట్లు చెప్పారు . ఈ విద్యా సంవత్సరం నుండి డిగ్రీ విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఒక సబ్జెక్టుగా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఈ నేపథ్యంలో కళాశాలలో ల్యాబ్ ఏర్పాటు చేయడం వల్ల ప్రాక్టికల్ నాలెడ్జితో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. అంతేగాక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయించిన ఎంపీ మహేష్ యాదవ్ కు, ఓఎన్జిసి ప్రతినిధులకు ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓఎన్జిసి ప్రతినిధులు నేహా బండారి అవినాష్ రాజేష్ పాల్గొన్నారు. ఈ సందరరేగా ఓఎన్జిసి ప్రతినిధులు విద్యార్థులతో ముచ్చటించి వారికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యతను వివరించి ల్యాబ్ సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయటం వల్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. సీనియర్ అధ్యపకులు డాక్టర్ సాకే అక్కులన్న, మర్రి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ క్లబ్ పాలకొల్లు ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

వాకర్స్ క్లబ్ పాలకొల్లు తరపున పాలకొల్లు పట్టణం లోని 15 మరియు 16 వ వార్డులకు చెందిన ఏ ఆసరా లేని నాలుగు పేద కుటుంబాలకు 13 వేల రూపాయల విలువైన నిత్యావసర వస్తువులను అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు సభ్యులతో కలిసి అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, ధనాని శ్రీరామమూర్తి, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, జంపన నాగేంద్ర ప్రసాద్ ,మానెం ధనుంజయ శ్రీనివాస్, అంబటి సాయి, జంధ్యం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. నిత్యావసరాలు అందుకున్న వారిలో 15 వ వార్డుకు చెందిన లక్కోజు సత్యవతి, ఒంపోలు కామాక్షి, లక్కోజు సాయి దుర్గ 16 వ వార్డుకు చెందిన అనుపోజు విజయ ఉన్నారు.

## రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి సంక్షేమం పథంలో పయనిస్తుంది

**- చింతమనేని ప్రభాకర్**



**ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు**

"కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివ ృద్ధి సంక్షేమ పథంలో పయనిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి పేదవాడికి మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి వాళ్ల సొంత ఇంటికలను సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం క ృషి చేస్తుందని దెందులూరు ఎమ్మెల్య చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని జిల్లా బిజెపి అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, బిజెపి నాయకులు కలిసి ఈనెల 22వ తేదీన ఏలూరు జిల్లాలో జరగనున్న అటల్ మోదీ సుపరిపాలన యాత్ర కార్యక్రమంలో పాల్గొనాలని తెలుపుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందరరేగా నియోజకవర్గ పరిధిలోని పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు, అధికారులు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వాన పత్రికలు పుష్పగుచ్చాలు అందించారు. ఈ సందరరేగా పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన దెందులూరు ఎమ్మెల్యే వాటిని క్షుణంగా పరిశీలించిన అనంతరం సత్వరమే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# మంత్రి సుభాష్‌కు బందనపూడి సర్పంచ్ తిరుమల వేణి కృతజ్ఞతలు.

- గొల్లపాలెం-బందనపూడి రహదారికి నిధులు మంజూరుతో మహర్ధశ.
- కూటమి ప్రభుత్వంలో రహదారులకు పెద్దపీట.



**ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు**

గొల్లపాలెం - బండనపూడి-మతుకుమిల్లి రహదారి అంశాన్ని మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లిన రోజే సానుకూలంగా స్పందించి, తక్షణ చర్యలు తీసుకొని ఈ రహదారి పట్ల పనులకు అనుమతులు మంజూరు చేయడం లో సహకరించిన మంత్రి సుభాష్ కి బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణు సత్యనారాయణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఈ రహదారికి నిధులు మంజూరు చేసిన శుభ సందర్భంగా సర్పంచ్ తిరుమల వేణు సత్యనారాయణ మంత్రి సుభాష్ తండ్రి సత్యాన్ని స్వయంగా కలిసి తమ రహదారి పట్ల కోరిన వెంటనే నిధులు మంజూరు చేసిన మంత్రి సుభాష్ , ఆయన తండ్రి సత్యం ఈ రహదారి విషయంలో తీసుకున్న నిర్ణయానికి బందనపూడి ,తిప్పరాజుపాలెం గ్రామాల ప్రజల తరపున వీరు స్వయంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు, అలాగే ఈ రహదారి విషయములో మొదటి నుండి తోడుగా నిలిచిన బందనపూడి కూటమి నాయకులకు సైతం బందనపూడి గ్రామ సర్పంచ్ తిరుమల వేణి సత్యనారాయణ గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తిరుమలవేణి సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రహదారులకు పెద్దపీట వేశారన్న అంశంలో కాజులూరు మండలంలో సుమారు 15 కోట్ల 97 లక్షలు నిదులతో తొమ్మిది రహదారులను మంజూరు చేయడమే నిదర్శనం అని పేర్కొన్నారు. అలాగే తుమ్మలపల్లిలంక నుండి మతుకుమిల్లి వయా ఆర్యావటం బంధనపూడి రహదారికి 2.51 కోట్లు నిధులు మంజూరు చేయడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేసినట్లు తిరుమల వేణి ఈసందర్భంగా పేర్కొన్నారు. ఏది ఏమైనా ఏళ్ల తరబడి ఈ రహదారి పట్ల ప్రయాణంలో ప్రజలు నరకయాతన అనుభవించిన కాలాన్ని మరిసి మంత్రి సుభాష్ చొరవతో తీసుకున్న ఈ నిర్ణయం పట్ల త్వరలో ఈ రహదారికి మహర్ధశ పట్టనుందని సర్పంచి తిరుమల వేణి ఈసందర్భంగా పేర్కొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం



**ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు**

శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గం"ల వరకు 33/11 కే వీ కాజులూరు సబ్ స్టేషన్ లో గల 11 కే వీ ఫీడర్స్ పరిధి పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ .ఉదయ భాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 11 కేవి ఫీడర్స్ పరిధిలో కాజులూరు ,ఐతపూడి ,తిప్పరాజు పాలెం , గ్రామములకు అదేవిధంగా కాజులూరు ఇండస్ట్రియల్ పరిధిలో గల ఆక్వా సర్వీస్ లకు కొత్త లైన్ (కుయ్యేరు నుండి కాజులూరు) వేయుటకు సప్లై నిలిపివేయిదురు కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు.

## రామచంద్రపురంలో గ్రామీణ విలేకరులకు పునశ్చరణ తరగతులు

- అకాడమిక్ చైర్మన్ సురేష్ కుమార్.
- కోనసీమ జిల్లా విలేకరులకు అవకాశం



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

రామచంద్రపురం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా గ్రామీణ విలేకరులకు ఈ నెల 20, 21 తేదీల్లో పునశ్చరణ తరగ తులు నిర్వహించ నున్న ట్లు.ఆర్.మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.రామచంద్రపురం వి.ఎస్.ఎం. ఇంజనీరింగ్ కళాశాల ఏ. పి. జె. అబ్దుల్ కలాం సెమినార్ హాల్ లో సి. ఆర్. మీడియా అకా డమీ ఆధ్వర్యంలో పున శ్చరణ తరగతులు నిర్వ హిస్తున్నామన్నారు. సి.ఆర్.మీడియా అకాడమీ ఆధ్వ ర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా గ్రామీణ విలేకరులకు రెండు రోజుల పాటు పునశ్చరణ తరగతులు నిర్వహిస్తు న్నట్లు అకాడమీ చైర్మన్ శ్రీ ఆలపాటి సురేష్ కుమార్ తెలిపారు. అనుభవజ్ఞులైన పాత్రికేయ ప్రముఖుల ద్వారా వివిధ అంశాలపై గ్రామీణ విలేఖరులకు తరగతులు నిర్వహిస్తు న్నామని తెలిపారు. పునశ్చరణ తరగతుల ప్రారంభ సమావేశాల లో రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీస్, బాయిలర్లు మంత్రి శ్రీ వాసం శెట్టి సుభాష్ ముఖ్య అతిధిగా పాల్గొననున్నారు.తొలి రోజు 20 తెది ఉదయం సీనియర్ జర్నలిస్ట్ పెద్దాడ నవీన్ సంక్షోభం నుంచి స్వావలం బన వైపు అనే అంశం పై ప్రసంగిస్తారన్నారు. మధ్యా హ్నం తరగతుల్లో సీనియర్ జర్నలిస్టు డి. సోమ సుందర్, గ్రామీణ వార్తలు - కథనాలు అంశం పై ప్రసం గిస్తారన్నారు. అనంతరం "కృత్రిమ మేధ" (ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్) అంశం పై సీనియర్ జర్నలిస్ట్ విజయకుమార్ కుర్రా ప్రసంగిస్తారన్నారు.రెండవరోజు 21 ఆదివారం ఆంధ్రజ్యోతి డిప్యూటీ చీఫ్ రిపోర్టర్, స్టేట్ బ్యూరో శ్రీశైలం రమేష్ "క్రైమ్ రిపోర్టింగ్" అంశం పై ప్రసంగిస్తారన్నారు. అనంతరం ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్ వార్తా విభాగం పూర్వపు డైరెక్టర్ డా. జి కొండలరావు "డెవెలప్ మెంట్ జర్నలిజం" పై, సీనియర్ జర్నలిస్ట్ అన్నవరపు బ్రహ్మయ్య "ఫీచర్ రైటింగ్ (ప్రత్యేక కథనాలు)" పై, ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇంచార్జి దేవగళ్ల రామకృష్ణ "డెస్క్ తో సమ న్వయం రూరల్ రిపోర్టింగ్ లో మెళుకువలు" పై ప్రసం గిస్తారన్నారు పేర్కొన్నారు.

# అంగన్వాడీ సేవలను విస్తృతం చేసేందుకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ

- డిజిటల్ వ్యవస్థతో సేవల్లో వేగం, పారదర్శకత
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

కొత్తపేట - గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, అందులో భాగంగా అంగన్వాడీ వ్యవస్థలో స్మార్ట్ టెక్నాలజీని ప్రవేశపెట్టిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఐసీడీఎస్ సిబ్బందికి స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 285 మంది ఐసీడీఎస్ సిబ్బందికి ప్రభుత్వం స్మార్ట్ ఫోన్లు అందజేయనుండగా, తొలి దశలో నాలుగు మండలాల నుంచి 40 మంది సిబ్బందికి ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ సేవల్లో వేగం, పారదర్శకతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. స్మార్ట్ ఫోన్ల సహకారంతో పిల్లల పోషణ, తల్లుల ఆరోగ్య పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు ఈ ఫోన్లు అందిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం ఇచ్చిన 4జీ ఫోన్లు సక్రమంగా పనిచేయక పోవడంతో, ఇప్పుడు 5జీ నెట్‌వర్క్‌తో కూడిన స్మార్ట్ ఫోన్లను అందిస్తున్నామని స్పష్టం చేశారు. అంగన్వాడీ కార్యకర్తల జీతాన్ని రూ.11,500 లకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని పేర్కొన్నారు. అలాగే మినీ అంగన్వాడీలను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా మార్చిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ఐసీడీఎస్ సిబ్బంది అంకితభావంతో పని చేసి, ప్రభుత్వ లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, ధరణాల రామకృష్ణ, మిద్దె ఆదినారాయణ, కేతా శ్రీనివాస్, బండారు వీరబాబు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో

# రబీ సీజన్ కు సరిపడా యూరియా ఉంది

**జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్**



**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రబీ సీజన్ కు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోనసీమ జిల్లాలో రబీ 2025-26 గాను, అన్ని పంటలకు అవసరమైన 29,241 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువులు పంపిణికి ప్రణాళిక సిద్ధపరచడం జరిగిందన్నారు.01.10.2025 నాటికీ 2015 మెట్రిక్ టన్నుల యూరియా ప్రారంభపు నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. 01.10.2025 నుండి 31.12. 2025 వరకు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు మొత్తం 8,990 మెట్రిక్ టన్నులు అవసరం కాగా, ఇప్పటికే 11,923 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. మరియు ఈ డిసెంబర్ ఆఖరికి ఇంకను 3000 మెట్రిక్ టన్నులు జనవరి 2026 కోటా నుండి సరఫరా చేయుటకు కోరడమై నదన్నారు. 01.10.2025 నుండి 18.12.2025 వరకు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా లో మొత్తం 6,413 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగినవన్నారు.. 19.12.2025 నాటికి 3794 మెట్రిక్ టన్నుల యూరియా, 2,300 మెట్రిక్ టన్నుల డి.ఏ.పి., 1210 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి. (పొటాష్), 7823 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ లు మరియు 927 మెట్రిక్ టన్నుల ఎస్. ఎస్.పి. ఎరువులు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, రైతు సేవా కేంద్రాలు, మార్క్ ఫెడ్ గోదా ములలో, రిటైల్, హోల్ సేల్ మరియు కంపెనీ గోదాములలో రైతాంగానికి అందుబాటులో ఉంచడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇప్పటి వరకు ఎటువంటి ఎరువుల కొరత లేదన్నారు. అవసరమైన యూరియా దిగుమతులు సంతృప్తికరంగా ఉన్నాయని, కనుక రాబోయే పంట కాలంలో కూడా యూరియాకు ఎటువంటి కొరత రాదని ఆయన స్పష్టం చేశారు.నూతనంగా రూపొందించబడిన సాంకేతికంగా అభివృద్ధి పరచిన నానో యూరియా, నానో డి.ఎ. పి. ఎరువులను అందుబాటులోకి తీసుకురావటం జరిగిందని. సాంప్రదాయ ఎరువు లకు ప్రత్యామ్నాయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ప్రోత్సహి స్తునాయన్నారు.కావున, రైతు సో దరులకు తెలియజేయునది ఏమనగా, ఎరువులను కొనుగోలు చేయునపుడు బస్తా పై ముద్రించిన ఎం.ఆర్.పి ధరలను చూసుకొని, దాని ప్రకారం పైకము చెల్లించి, తప్పనిసరిగా డీలరు నుండి రసీదు పొందాలని సూచించారు. ఎవరైనా డీలర్లు నిబంధనలు ఉలంఘించి, ఎరువుల కృతిమ కొరత సృష్టించినా, ఎరువులను మళ్ళింపు చేసినా, ఎం.ఆర్.పి ధరలు కంటే ఎరువులను అధిక ధరలకు విక్రయించినా, ఎరు వుల నియంత్రణ చట్టం, 1985 ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకొన బడునని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి

**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

**కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్.**

డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ కోనసీమ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమం స్వచ్ఛంద సేవా సంస్థలు, అధికారుల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం పల్స్ పోలియో కార్యక్రమంపై రూపొందించిన గోడ ప్రచార పత్రికను ఆయన స్థానిక కలెక్టరేట్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ యొక్క కార్యక్రమాన్ని జిల్లాలో సఫలీకృతం చేయాలని కోరారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి డిసెంబర్ 21వ తేదీ ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలియచేసారు. కోనసీమ జిల్లా వ్యాప్తంగా 1,48,942 మంది పిల్లలు, 3,624 హైరిస్క్ పిల్లలు లక్ష్యంగా సుమారు 22 మండలాలు 3 మున్సిపాలిటీలు 47 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ఆరోగ్య కేంద్రాలు 7, సి.హెచ్.సి-9 ప్రాంతీయ ఆసుపత్రులు-2 లలో సుమారు 1,850 టీమ్ లు ద్వారా 978 బూత్ లు ఏర్పాటు చేసి దీనితో పాటుగా 53 మొబైల్ టీమ్స్ ఏర్పాటు చేసి పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయుట కొరకు సన్నద్ధంగా ఉన్నా మని వైద్య ఆరోగ్య సిబ్బంది తమ యొక్క పరిధిలోగల ప్రాంతాలలో టామ్ టామ్ ద్వారా డిసెంబర్ 20వ తేదీ ముందు రోజు శనివారం ప్రజలకు విస్తృత ప్రచారం సాధనాల ద్వారా బ్యానర్లు కరపత్రాలు ద్వారా ప్రజలందరికీ అవగాహన కల్పించాలని తరువాత రోజైన ఆదివారం ఏర్పాటు చేసిన బూత్ లలో అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లందరికి పోలియో చుక్కలు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలియచేసారు. పర్యవేక్షణ కొరకు 6 అధికారులను నియమించామని తెలియచేసారు. వైద్య అధికారులు ఆరోగ్య సిబ్బంది తమ పరిధిలో వున్న ఇతర శాఖల సమన్వయంతో అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లందరికి 21వ తేదీ ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు.

నిండు జీవితానికి రెండు పోలియో చుక్కల అవసరమని నినాదాలతో అవగాహన పెంపొందించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ఈ యొక్క మహా యజ్ఞంలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ దుర్గారావు దొర, జిల్లా ఇమ్యు నైజేషన్ అధికారి బి వి వి సత్యనా రాయణ సిబ్బంది పాల్గొన్నారు.



## బాల్యవివాహాలను నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలి

**బాల్య వివాహం ముక్తి భారత్‌పై అవగాహన సదస్సు.**

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ**



**ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు**

ప్రత్తిపాడు మండలం ధర్మవరం హై స్కూల్‌లో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో "బాల్య వివాహ ముక్త్ భారత్ పేరిట బాల్య వివాహాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.నవంబర్ 22 నుంచి జనవరి 30 వరకు వంద రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సదస్సుల ద్వారా బాల్య వివాహాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, విద్యాభ్యాసానికి కలిగే ఆటంకాలు, బాలికల భవిష్యత్తుపై పడే ప్రతికూల ప్రభావాలపై అవగాహన కల్పిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని, బాలికలు చదువుకుని స్వావలంబన సాధించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్ లు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరు అయ్యారు.

## పలివెలలో ఎమ్మెల్యే బండారు ప్రజాదర్బార్

**-వెల్లువెత్తిన ప్రజానీకం-385 వినతుల స్వీకరణ**



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

కొత్తపేట - కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలనకు ప్రజా దర్బార్ కార్యక్రమాలు దర్పణంగా నిలుస్తాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం కొత్తపేట మండలం పలివెల గ్రామంలో ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలివెలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి అశేష సంఖ్యలో ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను ఎమ్మెల్యేకు వినతుల రూపంలో సమర్పించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించిన ఎమ్మెల్యే పలు సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. మిగిలిన వినతులను అధికారులు వెంటనే పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. పలివెల గ్రామానికి జూనియర్ లైన్‌మెన్‌ను నియమించాలని గ్రామస్తులు కోరగా, ఈ విషయాన్ని ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీల నిర్మాణానికి సంబంధించి పలువురు అర్జీలు సమర్పించగా, వాటిని తప్పకుండా పరిష్కరిస్తామని తెలిపారు. కాలువల్లో సెప్టిక్ ట్యాంకుల వ్యర్థాలను కలపడం వల్ల స్నానాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేయగా, అలా జరగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ ప్రజాదర్బార్‌లో మొత్తం 385 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ పాఠశాలలు రోల్ మోడల్స్‌గా నిలవాలి

**-ప్రధానోపాధ్యాయులకు సిఎఫ్ఎంఎస్ విధానంపై ఓరియంటేషన్**

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.**



రావులపాలెం - పీఎం శ్రీ పాఠశాలలు మిగిలిన పాఠశాలలకు రోల్ మోడల్స్‌గా నిలవాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి. నాగేశ్వరరావు సూచించారు. రావులపాలెం బాలుర ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సిఎఫ్ఎంఎస్ విధానంలో బిల్లులు అప్లోడ్ చేసే అంశంపై ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. పీఎం శ్రీ జిల్లా నోడల్ అధికారి పి.రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో డీఈఓ మాట్లాడుతూ, పీఎం శ్రీ పాఠశాలల్లో వివిధ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సివిల్ వర్క్‌ను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రతి రూపాయికి లెక్కలు చూపాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనని స్పష్టం చేశారు. పూర్తి పారదర్శకతతో పనులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పీఎం శ్రీ పాఠశాలల నోడల్ అధికారి పి. రాంబాబు మాట్లాడుతూ, నూతన విధానంలో బిల్లులు అప్లోడ్ చేసే ప్రక్రియను కచ్చితంగా పాటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్ఎన్ఏ స్పార్స్ విధానంలో ఇకపై బిల్లుల అప్లోడింగ్ జరుగుతుందని తెలిపారు. అనంతరం రిసోర్స్ పర్సన్స్ జయలక్ష్మి, కె. ఉమాదేవులు ఐఎఫ్ఎల్ ద్వారా నూతన విధానంలో బిల్లులు అప్లోడ్ చేసే విధానాన్ని సవివరంగా వివరించారు. ఈ సమావేశంలో రామచంద్రపురం ఉప విద్యాశాఖ అధికారి పి. రామలక్ష్మణమూర్తి పాల్గొనగా, జిల్లాలోని 28 పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు.

## ఫోటోగ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి కృషి

### -బెస్త కార్పొరేషన్ డైరెక్టర్‌కు ఘన సన్మానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఫోటోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ మనోహర్ పేర్కొన్నారు. ఫోటోగ్రాఫర్ గా ఉన్న మనోహర్‌కు కూటమి ప్రభుత్వం బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ గా నియమించడం పట్ల శుక్రవారం స్థానిక ఫోటో, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో టీటీడీ కళ్యాణ మండపంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బెస్త రాష్ట్ర డైరెక్టర్ మనోహర్ మాట్లాడుతూ, ఫోటోగ్రాఫర్ సమస్యలు కూటమి ప్రభుత్వానికి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం చేస్తానని ఫోటోగ్రాఫర్లకు హామీ ఇచ్చారు. అదేవిధంగా బెస్తలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కార్పొరేషన్ బలోపేతానికి కృషి చేస్తానని మనోహర్ తెలిపారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇట్లు ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్, మిక్సింగ్ వెలోరే అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ఆర్.చంద్రారెడ్డి రెడ్డి, ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, కార్యదర్శి నాగరాజు, సంయుక్త కార్యదర్శి బిజీ శ్రీనివాసులు, కోశాధికారి సునీల్ కుమార్, కార్యవర్గ సభ్యులు రంగబాబు, గంగాధర్, శ్రీనివాసులు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ సెల్

### ఎమ్మెల్యే పి ఏ వీరయ్య.



ప్రజాభూమి, లేపాక్షి : మండల కేంద్రమైన లేపాక్షి లోని రెవెన్యూ కార్యాలయావరణలో శుక్రవారం మండల టిడిపి కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, పి బాలాజీ, తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంపీడీవో నరసింహమూర్తి మాట్లాడుతూ, ప్రజా సమస్యలను సత్వర పరిష్కారానికి సమస్యల పరిష్కార వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంగా ఇవ్వాలని సూచించారు. ఈ గ్రీవియన్స్‌లో 58 అర్జీలు వచ్చాయి. రెవిన్యూ శాఖకు 46, మండల పరిషత్ కు 8, వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖకు రెండేసి అర్జీలు వచ్చాయి. ఈ అర్జీల పరిష్కరణకు సంబంధిత అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, సిరి వరం కృష్ణప్ప, సూర్య ప్రకాష్, రామాంజి నమ్మ, శివ శంకర్ లతోపాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు





ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం కార్యక్రమంలో, వాసవి వృద్ధాశ్రమం నందు వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం ప్రజల సంక్షేమానికి నిరంతరం అంకితమై, నిస్వార్థ ప్రజాసేవకు ప్రతిరూపంగా నిలుస్తున్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈరోజు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం నగరంలోని ఆర్యవైశ్య హాస్టల్ నందు వాసవి వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పుట్టినరోజు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అదే వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదానం చేయడం జరిగిందన్నారు. అనంతపురం బైపాస్ రోడ్డు సాక్షి ఆఫీస్ వద్ద ఉన్న ఆర్ కాన్వెన్షన్ హాల్ నందు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, కూటమి నాయకులు కార్యకర్తల సమక్షంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో సత్య రామ్, మంజునాథ, వెంకటేశ్వర రెడ్డి, బంధువుకు రాజా, లవ్ కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మునిసిపల్ కార్మికులపై లాఠీ ఛార్జి అమానుషం

### -దాడికి నిరసనగా పురంలో ఆందోళన



-మున్సిపల్ మంత్రి తక్షణమే స్పందించాలి

ప్రజాభూమి, హిందూపురం మున్సిపల్ శాఖ మంత్రి ఇలాఖాలో నెల్లూరులో మున్సిపల్ కార్మికుల మపై దాడులు జరుగుతున్నా కనీసం మంత్రి దాడులను అరికట్టకపోగా స్పందించకపోవటం అమానుషమని, దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి వి.ఆర్. రాము పేర్కొన్నారు. మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ సర్కిల్ లో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికుల పై జరుగుతున్న దాడులను ఆపాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాము మాట్లాడుతూ, గత సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలని కోరుతూ సమస్యల పరిష్కారం కోసం కార్మికులు న్యాయమైన డిమాండ్ల కోసం గత 41 రోజులుగా ఆందోళన చేపడుతున్నప్పటికీ



సమస్యల పరిష్కారానికి అధికారులు స్పందించకపోవడమే కాకుండా కార్మికులపై దాడులకు ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ పనులను ఔట్‌సోర్సింగ్ విధానంలో కొనసాగించడం తక్షణమే ఆపాలని, సమ్మె కాలానికి జీతాలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో పాటు ఉద్యోగ భద్రత, హక్కులను కల్పించాలని కోరారు. మున్సిపల్ శాఖ మంత్రి తక్షణమే స్పందించి అధికారులతో, కార్మిక సంఘం నాయకులతో చర్చలు జరిపి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా నెల్లూరు మునిసిపల్ కార్మికులపై లాఠీచార్జ్ చేసిన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళి, ఉపాధ్యక్షులు రామాంజనప్ప, మంజు, సహాయ కార్యదర్శి, నరసింహమూర్తి, చంద్ర, ప్రదీప్, హనుమంతు, బాలాజీ, వినోద్, మహిళా నాయకురాలు కవిత, పుష్పమ్మ, మహేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంత చిత్తశుద్ధి ఉంటే అప్పుడే మెడికల్ కళాశాలల్ని ఎందుకు పూర్తి చేయలేదు

- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా పరిటాల శ్రీరామ్
- 7మందికి రూ.4.79లక్షల చెక్కులు అందజేసిన శ్రీరామ్



ప్రజాభూమి, ధర్మవరం

మెడికల్ కళాశాలల విషయంలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మడం లేదని.. ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన 7మందికి 4లక్షల 79వేల రూపాయల చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న వారు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, పరిటాల శ్రీరామ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం కోసం భారీగా ఖర్చులు పెట్టుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నట్టు తెలిపారు. వైద్యం విషయంలో ఎవరూ ఇబ్బంది పడకూడదన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశ్యం అన్నారు. ఇందుకోసం ఎన్టీఆర్ వైద్య సేవల్ని విస్తృతం చేయడంతోపాటు మెడికల్ కళాశాలల్ని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. అయితే పీపీపీ మోడల్ అంటే ప్రైవేట్ పరం అన్నట్టుగా వైసీపీ నాయకులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీకి అంత చిత్తశుద్ధి ఉంటే వారి ప్రభుత్వ హయాంలో ఎందుకు వాటిని పూర్తి చేయలేదని నిలదీశారు. వైద్యం, వైద్య విద్య అందరికీ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని... వైసీపీ ఫేక్ ప్రచారాలను ఎవరూ నమ్మరని శ్రీరామ్ స్పష్టం చేశారు...

## జిల్లా పోలీసులకు ప్రతిష్టాత్మక రాష్ట్ర స్థాయి ఏ బి సి డి బెస్ట్ క్రైమ్ డిటెక్షన్ అవార్డు



ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి

ఆంధ్ర ప్రదేశ్ డిజిపి హరీష్ కుమార్ గుప్తా చేతుల మీదుగా శుక్రవారం మంగళగిరి పోలీసు ప్రధాన కార్యాలయంలో ఈ అవార్డును అనంతపురం రేంజ్ డిఐజి షిమూషి సమక్షంలో అందుకున్న జిల్లా ఎస్పీ పి.జగదీష్ సారథ్యంలో రాయదుర్గం యు.పి.ఎస్, రాయదుర్గం రూరల్, జిల్లా సైబర్ విభాగం పోలీసులు కాంబోడియా దేశం నుండీ ఫేక్ యాప్ ల ఆపరేట్ చేస్తూ డిల్లీ కేంద్రంగా ఫ్రాడ్ డబ్బును భారీగా ఫేక్ అకౌంట్లలోకి బదలాయించిన గుట్టు రట్టును చేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆధ్వర్యంలో రాయదుర్గం యు.పి.ఎస్, రాయదుర్గం రూరల్,జిల్లా సైబర్ విభాగం పోలీసులు రాయదుర్గం మండలం వేపరాళ్లకు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ నరసింహప్ప18-06-25 న ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ పర్యవేక్షణలో కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో సి.ఐ లు జయనాయక్, వెంకటరమణ, షేక్ జాకీర్ , ఎస్సైలు నాగమధు, గుర్నాథరెడ్డిల సారథ్యంలో పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి. 01-08-2025 తేదీన ఐదుగురు సభ్యులు గల ముఠాను అరెస్టు చేసి...రూ. 41.20 లక్షల నగదు, 08 సెల్ ఫోన్ లు, ఒక కారు, 20 ఏటిఎం కార్డ్స్, 15 సిమ్ కార్డ్స్, 05 బ్యాంక్ పాస్ బుక్కులు, 10 చెక్కు బుక్కులు, 02 రూటర్స్ స్వాధీనం చేసుకున్నారు. దేశ వ్యాప్తంగా క్రియేట్ చేసిన 13 ఫేక్ అకౌంట్లలోకి సదరు డబ్బు వెళ్లినట్లు దర్యాప్తులో వెల్లడయ్యిందన్నారు. డిల్లీ కేంద్రంగా ఫేక్ అకౌంట్ల ద్వారా పలు అకౌంట్లలోకి ఫ్రాడ్ చేసిన డబ్బు మార్పిడి చేశారు. క్రిప్టో కరెన్సీ ద్వారా దేశం దాటించేందుకు సిద్ధమైన సమయంలో కరెక్ట్ టైంలో గుట్టురట్టు చేశారు. ఇలాంటి కేసులను పరిష్కరించినప్పుడే ప్రజల్లో గౌరవం పెంపొందుతుందన్నారు. ఈ అవార్డును స్ఫూర్తి గా తీసుకుని జిల్లా పోలీసులు మరిన్ని కేసులను సమర్థవంతంగా, సమిష్టిగా ఛేదిద్దామని పిలుపునిచ్చిన జిల్లా ఎస్పీ జగదీష్ రాష్ట్ర వ్యాప్తంగా కీలక కేసుల దర్యాప్తుల్లో అత్యంత ప్రతిభ కనపరచడాన్ని గుర్తించి ప్రతిష్టాత్మకంగా ప్రతీ మూన్నెళ్లకు ఒకసారి ప్రకటించే ఏబిసిడి ( అవార్డు ఫర్ బెస్ట్ క్రైం డిటెక్షన్ ) అవార్డు జిల్లాకు దక్కడం రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం విశేషం అని అన్నారు.

## హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి -ర్యాలీపై పోలీసుల ఆంక్షలు

### -అంబేద్కర్ సర్కిల్ లో సమితి సభ్యుల నిరసన




ప్రజాభూమి, హిందూపురం టౌన్

అన్ని అర్హతలు ఉన్న హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా ఏర్పాటు సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించేందుకు విచారణ చేపట్టారు. ర్యాలీ నిర్వహణ కోసం ముందుగా పోలీసుల నుండి అనుమతి కూడా తీసుకున్నారు. పోలీసులు చిన్న మార్కెట్ సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు మాత్రమే ర్యాలీ నిర్వహించాలని ఆంక్షలు విధించారు. ఇందుకు సమితి సభ్యులు సైతం అంగీకరించారు. అయితే సాయంత్రం ర్యాలీకి అనుమతి లేదని కమిటీ సభ్యులకు పోలీసులు తెలియజేశారు. దీనికి తోడు వన్ టౌన్ సిఐ లిఖిత పూర్వకంగా విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లకు ర్యాలీకి అనుమతి లేదని, విద్యార్థులను పంపవద్దని ఉత్తర్వులు పంపారు. అయినప్పటికీ జిల్లా సాధన కమిటీ నాయకులు, సంఘాల ప్రతినిధులు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సర్కిల్ లో నిరసన వ్యక్తం చేశారు. అన్ని అర్హతలు ఉన్న హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం తగదని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా సాధన కోసం ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సాధన సమితి నాయకులు మాట్లాడుతూ గతంలో ప్రతిపక్షంలో ఉన్న ఎమ్మెల్యే బాలకృష్ణ జిల్లా సాధన కోసం నిరసన వ్యక్తం చేశారని, ఉద్యమంలో సైతం పాల్గొని జిల్లా కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం టిడిపి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించిహా జిల్లా ఏర్పాటుకు కృషి చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్నిహా తీవ్ర రూపంలో తీసుకెళ్తామని, ఎవరికీ భయపడేది లేదన్నారు. జిల్లా వచ్చేవరకు తమ ఉద్యమాన్ని తీవ్ర రూపంలోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన కమిటీ నాయకులు ఇందాద్, బాలాజీ మనోహర్, ఉమర్ ఫరూక్ ఖాన్, సోమశేఖర్ రెడ్డి, శ్రీరాములు, కె.బి. శంకరయ్య, అమానుల్లా, ఐక్య విద్యార్థి సంఘం నాయకులు కదిరిష్, బాబావలి, అతిక్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మిస్తాం

- ప్రజా దర్బార్ కార్యక్రమంలో ధర్మవరం తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్
- పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్.. వినతులు స్వీకరించిన శ్రీరామ్
- కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచన





ప్రజా భూమి, ధర్మవరం

15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా నియోజవర్గంలో అవసరం ఉన్న చోట సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మించాలని ధర్మవరం తెలుగు దేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణం ఎర్రగుంట సర్కిల్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు శ్రీరామ్ కు తమ సమస్యలు చెప్పుకుని అర్జీలు ఇచ్చారు. ప్రతి ఒక్కరితో ఆయన ఓపిగ్గా మాట్లాడి సమస్యలు ఉన్నారు. ముఖ్యంగా ధర్మవరం పట్టణం, రూరల్ ప్రాంతాల్లో రెవెన్యూ సమస్యలను శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. కొంతమంది వ్యక్తిగత సమస్యలను కూడా వినతుల రూపంలో పరిటాల శ్రీరామ్ కు అందజేశారు. కొన్ని సమస్యలకు అక్కడిక్కడే పరిష్కారమయ్యేలా అధికారులతో మాట్లాడారు. మరికొన్నింటికి నిర్ణీత గడువులోగా పరిష్కారమయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పట్టణంలోని పలు కాలనీల్లో సిసి రోడ్లు, సీసీ డ్రైన్స్ సమస్య అధికంగా ఉందని కొందరు కార్యకర్తలు చెప్పగా.. 15 వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా యుద్ధ ప్రాతిపదికన వాటిని నిర్మించేలా చూస్తామన్నారు. అత్యవసరమున్న కాలనీల్లో కొత్తగా డ్రైనేజీలు కూడా నిర్మిస్తామన్నారు. కార్యకర్తలు, నాయకులతో శ్రీరామ్ వ్యక్తిగతంగా మాట్లాడుతూ వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ ప్రజాక్షేత్రంలోనే ఉండాలని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజా దర్బార్ లో ప్రజలు ఇచ్చిన వినితులన్నింటిని సంబంధిత అధికారులకు అందజేస్తామని.. సమస్యల పరిష్కారంలో ఎక్కడా రాజీ ఉండదని శ్రీరామ్ స్పష్టం చేశారు...

## ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆలోచనలు ఉన్నత స్థాయిలో ఉంటే విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేయవచ్చని మండల విద్యాశాఖ అధికారి గంగప్ప పేర్కొన్నారు. పట్టణంలోని పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మున్సిపల్ ఓరియంటల్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని ఏడు విభాగాల్లో నమూనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థులు, గైడ్ టీచర్ ఆధ్వర్యంలో వైజ్ఞానిక ప్రదర్శనకు హాజరయ్యారు. వైజ్ఞానిక ప్రదర్శనలో న్యాయ నిర్ణీతలు ఏడు అంశాలలో అంశాలలో ఏడు మంది విద్యార్థులను జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేశారు. జిల్లా స్థాయిలో జరిగే జ్ఞానిక ప్రదర్శనకు మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, ఓరియంటల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పెన్నోబులంలు విజేతలుగా ప్రకటించారు. సస్టైనబ్ అగ్రికల్చర్ అంశంలో జి.నిత్యశ్రీ , అంబేద్కర్ గురుకులం, వేస్ట్ మేనేజ్ మెంట్ అంశంలో కుసుమిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచపల్లి, గ్రీన్ ఎనర్జీ అంశంలో శబరీష్ , కోటిపి, ఎమర్జింగ్ టెక్నాలజీ అంశంలో నందకిషోర్, ఓరియంటల్ హైస్కూల్, మాథమెటికల్ మోడలింగ్ అంశంలో సహారా, బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముద్దిరెడ్డిపల్లి, హెల్త్ అండ్ హైజిన్ అంశంలో తనూజ శ్రీ, అంబేద్కర్ గురుకుల పాఠశాల, వాటర్ కన్వర్షన్ అండ్ మేనేజ్ మెంట్ అంశంలో మానస, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, హిందూపురం ఉపాధ్యాయుల విభాగంలో పి. శోభా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంతేబిదనూర్ లు విజేతలుగా నిలిచినట్లు వివరించారు. విజేతలు శనివారం జిల్లా స్థాయిలో జరిగే వైజ్ఞానిక ప్రదర్శన పోటీలకు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పాటు మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధగిరి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాభూమి, లేపాక్షి :

శిల్పకళా రామంగా పేరొందిన లేపాక్షి వీరభద్రాలయాన్ని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి హరిహరనాథ శర్మ శుక్రవారం సాయంత్రం సందర్శించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి నేతృత్వంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్ కుమార్ న్యాయమూర్తికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని శాసనాలు, చవితి వినాయకుడు, ఏడు పడగల నాగేంద్రుడు, అసంపూర్తి కళ్యాణ మండపం, లతా మంటపంలోని లేపాక్షి డిజైన్లు, నాట్యమంటపంలోని తైల వర్ణ చిత్రాలు, శిల్పాల చరిత్రను తెలుసుకున్నారు. వేలాడే స్తంభాన్ని చూసి ఆశ్చర్యపడ్డారు. అనంతరం దుర్గాదేవి,వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో హైకోర్టు న్యాయమూర్తి హరిహరనాథ శర్మ ను ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి, లేపాక్షి మండల తహసిల్దార్ సౌజన్య లక్ష్మి ఘనంగా సత్కరించారు. ఆయన వెంట హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, ఆర్ ఐ ప్రమీల, వీఆర్వో రాజేష్ తదితరులు ఉన్నారు.



# ఉపాధి హామీ' పేరు మార్పు చేయడం బిజెపి అవివేక చర్య

● కమ్యూనిస్టుల పోరాటాలు పదవి త్యాగాలతో సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం సరికాదు ● ఉపాధి హామీ పథకం పేరును యధావిధిగా కొనసాగించాలి

● సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్ డిమాండ్




ప్రజా భూమి తొండూరు :
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణ బిజెపి అవివేక చర్య అని కమ్యూనిస్టుల పోరాటాల పదవీ త్యాగాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టం పేరును మార్చడానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నించడం సరైంది కాదని ఉపాధి హామీ పేరుని యధావిధిగా కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్ సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి బి వెంకట రాములు డిమాండ్ చేశారు శుక్రవారంనాడు స్థానిక తొండూరులో విలేకరులతో వారు మాట్లాడుతూ దేశ ప్రజల హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసే కుట్రలను ఖండించాలని నాడు వామపక్షాల ఒత్తిడి ఫలితంగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని, ఇప్పుడు దీని మౌలిక స్వభావాన్ని ఎన్డీయే సర్కారు మారుస్తున్నదని పేర్కొన్నారు. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (వీబీ – జే రామ్) పేరుతో ఉ పథకానికి 'రాంరాం' పలకనున్నదని విమర్శించారు. పని హక్కుగా ఉన్న చట్టాన్ని మార్చి ఒక సాధారణ పథకంగా అమలు చేయనున్నదని దుయ్యబట్టారు. వ్యవసాయ కార్మికులకు డిమాండ్ ఆధారంగా ఉపాధి కల్పించే విధానాన్ని మార్చి..అవసరాన్ని (సప్లయిని) బట్టి పనులు కల్పించడం. అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమేనని వ్యాఖ్యానించారు. పనిదినాలను 100 నుంచి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకేనని వామపక్ష నాయకులు విమర్శించారు. ఉపాధి కార్డులను హేతుబద్ధీకరిస్తున్నామన్న పేరుతో పెద్ద సంఖ్యలోగ్రామీణ కుటుంబాలను ఈ పథకానికి దూరం చేసే విధంగా పన్నాగాలు పన్నుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఒకవైపు ఈ పథకాన్ని మరింత పటిష్టం చేసి గ్రామీణ పేదలకు 200 రోజులు పని దినాలు ప్రకటించడంతోపాటు 500 రూపాయల కనీస కూలీ ఇవ్వాలని వామపక్ష పార్టీలు ప్రజాసంఘాలు ఆందోళన చేస్తుంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ పథకానికి తూట్లు పొడుస్తూ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటు అన్నారు ఈ నెల 22వ తేదీన వామపక్షపార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధపడుతున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అభ్యుదయ వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు వాసుదేవా చారి విద్యార్థి నాయకుడు గజపతి తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది

-పి. నాగార్జునరెడ్డి . మాజీ ప్రభుత్వ సలహాదారు పి ఆర్, ఆర్ డి. ఏపీ

ప్రజా భూమి పోరుమామిళ్ల :
దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అప్పులు చేయడంలో అగ్రస్థానంలో ఉందని మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. ఎలక్షన్లకు ముందు సంపాద సూచిస్తామని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు అప్పులు . సృష్టిస్తున్నారని. నాడు జగన్ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి శ్రీలంకగా మారుస్తున్నారని ఎలక్షన్లకు ముందు 14 లక్షల కోట్లు 15 లక్షల కోట్లు అని తన ఎల్లో మీడియా ఎల్లో పత్రికల్లో తప్పుడు ప్రచారం చేశారని. నేడు ప్రతి మంగళవారం . అప్పుల వారంగా మారిందని. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో 1.66. ఆరు వేల కోట్లు అప్పులు చేశారని. ఇప్పుడు. ఇథియోపియా. సౌత్ సూడాన్ తో పోటీ పడుతున్నారని. గత ప్రభుత్వంలో చేసిన అప్పుల్లో ఈ 18 నెల కాలంలో ఇప్పటికే 80% చేశారని. రెండు సంవత్సరాల కోవి డు. వల్ల ఆదాయం తగ్గిన. సంక్షేమ పథకాలను ఆపలేదని. కేంద్రం నిర్దేశించిన రుణ పరిమితికి మించి అప్పులు చేయడం చంద్రబాబుకి మొదటి నుండి అలవాటుగా మారింది. 2014 నుండి 2019 వరకు మధ్యలో ఏకంగా 16, 418 కోట్లు అప్పులు చేశారు. నాడు మద్యం ఆదాయంపై చేసిన అప్పులపై. చంద్రబాబు బృందం గగోలు పెట్టింది. కేంద్ర ఆర్థిక శాఖకు ఫిర్యాదు చేసింది .రాష్ట్ర శ్రీలంకగా మారుతుందని తన ఎల్లో మీడియా పత్రికల ద్వారా విష ప్రచారం చేసింది. నేడు చంద్రబాబు చేసింది ఏమిటి మద్యం ఆదాయాన్ని తాకట్టుపెట్టి అధిక వడ్డీకి 5.490. కోట్లు అప్పు చేశారు ఊరు వాడ బెల్ట్ షాపులు .



పరిమిట్ రూముల తో. జనాన్ని మద్యం ఆంధ్ర ప్రదేశ్ గా చేస్తున్నారని. సామాన్య కుటుంబాలు మద్యానికి బానిసలై అప్పుల పాలై కుటుంబ కలహాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని. ఆర్థికంగా చితికి పోతున్నారని. ఇప్పుడు ఉద్యోగస్తులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని తన ఎల్లో పత్రికల్లో మీడియాలో ప్రచారం చేస్తున్నారని. రాజధాని అమరావతికి. పోలవరానికి అని వేల కోట్ల అప్పులు చేస్తున్నారని అవి ఎక్కడ పోతున్నాయో ఎవరికీ తెలియదని. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రజలు అందరూ కూడా ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని. ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగస్తులు కూడా జగన్మోహన్ రెడ్డి పరిపాలనే మేలని అంటున్నారని .రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు జగనన్న ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారు అని ఇప్పటికిప్పుడు ఎలక్షన్లు జరిపిన వైసీపీ అధికారంలోకి వస్తుందని సర్వేలు చెప్తున్నాయని. నాగార్జున రెడ్డి అన్నారు.

## డోర్ డెలివరీ కార్యక్రమాన్ని పోరుమామిళ్ల ప్రాంతం ప్రజలు సద్వినియోగపరుచుకోండి



ప్రజా భూమి పోరుమామిళ్ల :
ఏపీఎస్ ఆర్టీసీ కార్గో విభాగము డిసెంబర్ 20వ తారీకు 2025 నుండి 2026 జనవరి 19వ తారీకు వరకు డోర్ డెలివరీ మాసోత్సవాన్ని జరుపుతోంది రాష్ట్రంలోని 84 ముఖ్య పట్టణాలులో పది కిలోమీటర్ల లోపు 50 కేజీల వరకు వస్తువులను మీ ఇంటి వద్దకే చేరవేసే బృహత్తరమైన కార్యక్రమానికి ఏపీఎస్ఆర్టీసీ శ్రీకారం చుట్టింది అని ఈ అవకాశాన్ని పోరుమామిళ్ల ప్రాంత ప్రజలు ఉద్యోగస్తులు, విద్యార్థులు వ్యాపారస్తులు ఇతర ప్రభుత్వ రంగ కార్యాలయాల ఉద్యోగులు రైతులు ఆస్పత్రులు తదితర అన్ని వర్గాల ప్రజలు ఈ డోర్ డెలివరీ సౌకర్యాన్ని వినియోగించుకుంటారని ఏపీఎస్ఆర్టీసీ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో ముందుకు తీసుకుపోతారని కోరుకుంటున్నామని ఏపీఎస్ఆర్టీసీ బద్వేల్ డిపో మేనేజర్ గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బోస్ ఈ ప్రాంత టిడిపి నాయకులు చంద్రాయుడు కార్గో సిబ్బంది బద్వేల్ డిపో విజిలెన్స్ డిపార్ట్మెంట్ హెడ్ కానిస్టేబుల్ చెంచిరెడ్డి డి ఎం ఈ శ్రీనివాస్ వర్మ కంట్రోలర్ జమాల్ బాషా నాయకులు బి రవి ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొని డోర్ డెలివరీ మాసోత్సవ కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.

## రైతుకు అందుబాటులో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం



ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య జిల్లా
లక్కి రెడ్డిపల్లి మండలం గాండ్లపల్లి గ్రామంలో జై శ్రీరామ్ బయో రిసోస్ సెంటర్ రైతులుకు అందుబాటులో ఉంటుందని దప్పేపల్లి యూనిట్ సభ్యులు చంద్రమోహన్ తెలిపారు. పి ఎం డి ఎస్ కిట్లు కరీఫ్ ప్రధాన పంటలో ఆర్డీఎస్ పలుపంటలు విత్తనాల కిట్లు రబి వేరుశనగ లో పలుపంటలు కిట్లు ఇవన్నీ బి ఆర్ సి సెంటర్ లో స్వయంగా తయారు చేస్తారని ఈ ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రంలో కాషాయాలు, ద్రావణాలు, గ్రోత్ ప్రమోటర్స్, కిచెన్ గార్డెన్స్ విత్తనాలు పీఎండ్స్ కిట్స్, ఆర్డీఎస్ కిట్స్ రైతుకు అందుబాటులో ఉన్నాయని రైతులు ఉపయోగించాలని కోరారు. బ్రాహ్మస్త్రం 5 రకాల ఆకులు 120 కేజీలు మెత్తగా పొడి చేసి మూడు పొంగులు వచ్చే తట్టు ఉడికించటం కషాయాలు తయారు చేశారని అన్నారు పురుగుకు తెగులుకు 100 లీటర్లు నీటిలో 3 లీటర్లు కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైనవారు. దప్పేపల్లి యూనిట్ నుండి సరస్వతి చంద్రమోహన్ రెడ్డి, గంగిరెడ్డి, వీరరెడ్డి, నవ్య,హర్ష ,మరియు సిబ్బంది అలాగే రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లకు సూపర్వైజర్లకు 5జి సెల్ ఫోన్లు

సెల్ ఫోన్లు అందజేసిన మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న విస్టా లో అంగన్వాడీ టీచర్లకు, సూపర్వైజర్లకు ప్రభుత్వము నుండి వచ్చిన 5 జి సెల్ఫ్ ఫోన్లేను పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్ లు హాజరై 5 జి సెలోఫ్లేను వారికిఅందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీ టీచర్లకు, సూపర్వైజర్లకు 4జి సెల్లులను ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం 5జి సెల్ఫ్ ఫోన్లను ఇవ్వడం జరిగిందన్నారు. 5 జి నెట్వర్క్ కలిగిన ఫోన్ల వలన ఆన్లైన్ రిపోర్టింగ్ డేటా అప్డే టింగ్ వంటి పనులు వేగవంతంగా పూర్తి చేసుకోవ చ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## జననేత జగనన్న జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేద్దాం

- మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల
మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన సందర్భంగా ఆదివారం నిర్వహించబోవు మెగా రక్తదాన శిబిరాన్ని నియోజకవర్గ వైకాపా నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, విజయవం తం చేయాలని పులివెందుల మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం ఏడు గంటలకు మన ప్రియతమ నాయకులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని పులివెందులలోని స్థానిక భాకరా పురం లోని వైఎస్సార్ ఆడిటోరియం నందు సర్వ మత ప్రార్థనలు, కేక్ కటింగ్ కార్యక్రమం తదుపరి మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు, పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి , వైఎస్ మదన్ మోహన్ రెడ్డి , ఎస్వీ సతీష్ రెడ్డి , దుష్యంత్ రెడ్డి తదితరులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఈ కార్య క్రమంలో పాల్గొని రక్తదానం చేసి నిండు ప్రాణాన్ని కాపాడుదామని మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :
కడప జిల్లా పోరుమామిళ్లలో ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి పేర్కొన్నారు. పోరుమామిళ్ల మండలంలో ఎక్కువ శాతం రైతుల సమస్యలే ఉన్నాయని అన్ని రికార్డులు ఉన్న ఆన్లైన్ భూములు ఎక్కడం లేదని దేవస్థానం భూములు అన్యాక్రాంతం అయినాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు త్వరగా పరిష్కరించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు భైరవ ప్రసాద్, సింగిల్ విండో అధ్యక్షుడు కల్లూరి కృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్, సీతా వెంకటసుబ్బయ్య, రథసముద్రం ఎంపీటీసీ కల్వకూరి రమణ, పోరుమామిళ్ల మండలం రెవిన్ ఇన్స్పెక్టర్, ఎలక్ట్రికల్ ఏడి, ఎంపీడీవో, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రజలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## ద్విచక్ర వాహనదారులు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై తిమోతి



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోనీ పార్నపల్లి రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఎస్సై తిమోతి సిబ్బందితో కలసి వాహనాలు తనిఖీ నిర్వహించి, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డులు లేనివారికి జరిమానాలు విధించడం జరిగిందన్నారు. ప్రతి ద్విచక్ర వాహన దారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించడం జరిగింది అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. వాహనదారులు రోడ్డుపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా ట్రాఫిక్, నిబంధనలు పాటించాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి వాహనదారుడు వాహనాలకు నంబర్ ప్లేట్లు నంబర్ ప్లేట్ పై నంబర్లుతప్పనిసరిగా ఉండాలన్నారు. నెంబర్ ప్లేట్లు లేని యెడల బండ్లను సిజ్ చేస్తామని తెలిపారు. మైనర్లకు వాహనాలు తల్లిదండ్రులు ఇవ్వకూడదన్నారు.

## అంగన్వాడి వ్యవస్థ బలోపేతానికి కూటమి ప్రభుత్వం ముందడుగు

అంగన్వాడీ సిబ్బందికి 5జీ ఫోన్ల పంపిణీ చేసిన తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి




ప్రజాభూమి,పులివెందుల
అంగన్వాడీకేంద్రాల బలోపేతానికి, డిజిటలైజేషన్ కు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి అన్నారు. శుక్రవారం పులివెందుల పట్టణం లోని రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న విస్టాలో అధికా రులు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా ఆయన హాజరై అంగన్వాడీ సిబ్బందికి ప్రభుత్వం కేటాయించిన శామ్‌సంగ్ గెలాక్సీ 5జీ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జోగిరెడ్డి మాట్లాడుతూ,ఆధునిక సాంకేతికతను వినియో గించుకోవడం ద్వారా క్షేత్రస్థాయిలో పనితీరు మెరుగుపడుతుందన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు , చిన్నారుల పౌష్టికాహార వివరాలు, ఆరోగ్య సూచికలను ఎప్పటికప్పుడు నమోదు చేసేందుకు ఈ 5జీఫోన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడంలో అమలు చేయడంలో అంగన్వాడీల పాత్ర కీలకమని, వారికి ఈ స్మార్ట్ ఫోన్లు మరింత శక్తినిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రాచర్ డైరెక్టర్ అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి ,పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ఆర్డీవో చిన్నయ్య , అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు నిత్యావసర సరుకుల వితరణ




ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని ప్రముఖ వైద్య నిపుణు లు డాక్టర్ శరణ్య, నవీన్ ల కుమారుడు తనయ్ సాయి వాత్సవ్ మూడవ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక లయోలా కాలేజీ రోడ్డులో ఉన్న డాక్టర్ శరణ్య హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో వారి కుటుంబసభ్యులు తనయ్ జన్మదిన కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందించారు. అనంతరం డాక్టర్ శరణ్య దంపతులు 20 మంది మానసిక వికలాంగులైన పిల్లలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ పి. కొండయ్య, రమాదేవి, రామకృష్ణారెడ్డి, లక్ష్మీ కాంతమ్మ, ప్రవీణ్ కుమార్, సోనీ భవాని సంహిత్, ఆసుపత్రి మేనేజర్ ప్రసాద్, సోషియల్ యాక్టివిస్ట్ బాలశివ, ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంధులకు బ్రెడ్డు పండ్లు పంపిణీ



ప్రజాభూమి,పులివెందుల టౌన్
పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్నశ్రీ వీర నారాయణా స్వామి అంధుల ఆశ్రమం లో దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కీర్తిశేషులు వైయస్ పురుషోత్తమ రెడ్డి జయంతి సందర్భంగా కేకు కట్ చేసిపండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భగా మార్తల రామ చంద్ర రెడ్డి మాట్లాడుతూ అంధ బంధువు, మృదు స్వభావి, స్నేహ శీలుడు, ఎంతోమంది పేద ప్రజల కు ఉచిత కంటి పరీక్షలు చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఆశ్రమం నిర్వహకులు అనిమెల రామ మోహన్ పాల్గొన్నారు

## శ్రీవారి జన్మనక్షత్ర పూజకు అందరూ ఆహ్వానితులే



ప్రజాభూమి,పులివెందుల టౌన్
పులివెందుల పట్టణం నడిబొడ్డున కొలువై ఉన్న శ్రీ పద్మావతి సమేత కళ్యాణ శ్రీ వెంకటరమణ స్వామి ఆలయంలో ఈనెల 23వ తేదీ మంగళవారం శాస్త్రోక్తంగా శ్రీవారి జన్మనక్షత్ర శ్రవణా నక్షత్రం రోజు పులివెందుల పట్టణ పరిధిలోని భక్తులు ఎవరైనా పూజ కార్యక్రమాలలో పాల్గొనవచ్చునని ఆలయ నిర్వాహకులు, ప్రధాన అర్చకులు వరదాచార్యులు పిలుపునిచ్చారు. ఈ సందర్భగా ఆయన మాట్లా డుతూ శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకట రమణ స్వామి దేవస్థానం.శ్రీవారి భక్తులందరికీ తెలియ చేయడము ఏమనగా. 23-12-2025.మంగళ వారం శ్రీవారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం కావున శ్రీవారి ఆలయం లో ఉదయం 5.గంటలకు 60 మంది దంపతులతో పూజా కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతాయన్నారు. ఈ పూజ ఎటువంటి కట్టడి లేదు పూజలో పాల్గొనే వారు ఆలయములో మీ పేర్లు నమోదు చేయించుకోవాలని తెలిపారు. సాంప్ర దాయ దుస్తులతో పూజ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి ని కలిసిన నెల్లూరు నగరపాలక సంస్థ ఇంచార్జ్ మేయర్



ప్రజాభూమి,పులివెందుల
నెల్లూరు నగరపాలక సంస్థ ఇంచార్జ్ మేయర్గా బాధ్యతలు స్వీకరించిన పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్,విజయవాడలోని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలసి ఆయనను దృశ్యాలతో సత్కరించారు. ఈ సందర్భగా ఇంచార్జ్ మేయర్గా బాధ్యతలు స్వీకరించిన పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ కి శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ప్రజల వద్దకే పాలన - ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

ప్రజాభూమి ప్రతినిధి - వెంకటగిరి టౌన్

ప్రజల సమస్యలకు ప్రభుత్వమే గడప దాటి పరిష్కారం చూపే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో కీలక అడుగు వేస్తున్నారని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు. 'మళ్లీ ప్రజల వద్దకు పాలన' కార్యక్రమం ద్వారా పరిపాలన నేరుగా గ్రామాలకే చేరనుందని ఆయన వెల్లడించారు. శుక్రవారం వెంకటగిరి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందరంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ప్రజా విజ్ఞప్తుల దినంలో సమస్యల పై పెద్ద ఎత్తున అర్జీలు అందుతున్నాయని ఇది ప్రజల్లో ఉన్న ఆశాభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇక పై చిన్నపాటి పనులకైనా ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదన్నారు. అధికారులే ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కార చర్యలు చేపడతారని చెప్పారు. ప్రజల వద్దకు పాలనలో భాగంగా జిల్లా కలెక్టర్లు సైతం గ్రామాల్లో పర్యటించి క్షేత్ర స్థాయిలో పరిస్థితులను పరిశీలించనున్నారని తెలిపారు. ప్రజా సమస్యలపై క్షణం ఆలస్యం లేకుండా





స్పందించాలంటూ ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలు, మంత్రులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని వెల్లడించారు. ప్రజలతో ప్రత్యక్ష సంభాషణే పాలనకు పునాది అన్న దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. తాను కూడా త్వరలోనే పంచాయితీల వారీగా పర్యటించి స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులపై సత్వర చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రజలతో నేరుగా మమేకమయ్యే ఈ కార్యక్రమం పాలన పై నమ్మకాన్ని మరింత బలపరుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## పల్స్ పోలియోను విజవంతం చేయండి

### -ఆరోగ్యసిబ్బంది శిక్షణా కార్యక్రమం లో డాక్టర్ సుమంత్





ప్రజా భూమి:యర్రావారిపాలెం యర్రావారిపాలెం మండలం నెరబైలు పి ఎచ్ సి పరిధిలోని ఏ ఎన్ ఎమ్ లు ఆశవర్కర్ లు, అంగన్వాడీ వారికి డాక్టర్ సుమంత్, ఆరోగ్య విస్తరణ అధికారి నరసింహప్రసాద్ ఆధ్వర్యంలో శిక్షణకార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ సుమంత్ మాట్లాడుతూ 0 నుంచి 5 సంవత్సరాల వరకు ఉన్నపిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని తెలియజేసారు. పోలియో చుక్కలు వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్త ల గురించి సిబ్బంది కి తెలిపారు. ఆరోగ్యవిస్తరణ అధికారి నర్సింహాప్రసాద్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడటమే మనబాధ్యత అని అందులో భాగంగా ప్రభుత్వం ఆదేశాలతో పోలియో చుక్కలు కార్యక్రమం లో సిబ్బంది విధిగా పాల్గొని విజయవంతం చేయాలని సిబ్బంది కి చూసించారు. ఈ కార్యక్రమం లో పి హెచ్ సి పరిధి లోని ఏ ఎన్ ఎమ్ లు, ఆశావర్కర్ లు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## బేరి వీధిలో అధ్వాన్నంగా పారిశుధ్యం




ప్రజా భూమి ప్రతినిధి - నగరి

మున్సిపాలిటీలో పరిధిలో వున్న భేరి వీధిలో పారిశుధ్యం అధ్వాన్నంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. ఎప్పటికప్పుడు చెత్తలు తొలిగించకపోవడంతో వీధిలో ఎక్కడచూసినా చెత్త దర్శనం ఇస్తూ దూర్గంధం వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తూ వున్నారు. అలాగే మురికి నీటి కాల్వలు కూడా సిబ్బంది సక్రమంగా తీయకపోవడంతో మురికి నీరు నిండి ఇళ్లల్లోకి పోతున్నాయని స్థానికులు తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని ఎప్పటికప్పుడు చెత్త తొలగించాలని, మురికినీటి కాల్వలు శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## అన్నా..! క్యాంటీన్ కు వెళ్లాలంటే అంతాటా అడ్డంకులే



ప్రజాభూమిప్రతినిధి - నగరి

రాష్ట్ర ప్రభుత్వం కూలీలు, కార్మికులు, నిరుపేదలకు పట్టేడన్నం పెట్టాలన్న దృఢ సంకల్పంతో కేవలం 5 రూపాయ లకు భోజనం అందించేందుకు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసింది. అయితే అన్నా క్యాంటీన్ ముందు వాహనాలు మరియు తోపుడుబండ్లలో టిఫిన్ సెంటర్ అడ్డదిడ్డంగా నిలిపివేస్తూ ఉండడంతో అన్నా క్యాంటీన్ కు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. అందువల్ల అన్నా క్యాంటీన్ నిర్వహకులు చొరవ తీసుకుని క్యాంటీన్ ముందు వాహనాలు నిలకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## నత్తం కండ్రిగలో వైభవంగా హనుమాన్ జయంతి





ప్రజాభూమిప్రతినిధి - నగరి

మండలంలోని నత్తం కండ్రిగలో కొండపై వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ, శ్రీ శక్తి వేంబై అమ్మన్ ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామికి విశేష అభిషేకలు చేసి భక్తులకు దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహుకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ




ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్ సభ్యులు మరియు విద్యా జ్యోతి స్కూల్ విద్యార్థులచే శ్రీకాళహస్తి రోటరీ క్లబ్ నుండి నాలుగు మాడ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పసుపులేటి. పార్థసారథి, సెకరెటరీ పి.సుధాకర్ రోటరీ క్లబ్ సభ్యులు వేణుగోపాల్, డాక్టర్ వెంకటరమణ, కండ్రిగ ఉమా, చంద్రప్ప, వెంకట ముని, గురపచెట్టి, సిద్దులయ్య, ప్రమీల, సదానందం, జనార్ధన్, చెంగరెడ్డి, కృష్ణ కుమార్, విజయ్ కుమార్, మేఘదీప్, శ్యామ్, ఇతర సభ్యులు విద్యా జ్యోతి కరస్పాండెంట్ సి.ప్రవీణ్ కుమార్ రెడ్డి. సిబ్బంది కృష్ణ, షబ్బీర్ , శ్రీకాళహస్తి డి.ఎస్పి వన్ టౌన్ సిఐ. ఎస్ఐ, ఎన్.వెంకటసుబ్బ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## ప్రజల గుండెల నుంచి మహాత్మా గాంధీని చేరపలేరు

### -కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా.దామోదరం రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీ కాళహస్తి టౌన్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించిన నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణం నందు గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్లు కట్టుకొని జిల్లా డిసిసి అధ్యక్షులు బాల గురవం సారథ్యంలో నిరసన తెలియజేసిన



కాంగ్రెస్ నేతలు. డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ..నేడు సమాజంలో ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నటువంటి మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీని భారతదేశ స్వాతంత్ర్యం కోసం సర్వం ధారపోసిన మహనీయుడు గాంధీని ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల మహానేత గాంధీని, రాబోవు రోజుల్లో దేశ కరెన్సీ నందు కూడా గాంధీ బొమ్మను తీసివేస్తారేమోనని సందేహం వ్యక్తం చేశారు. తలపా.దామోదరం రెడ్డి మాట్లాడుతూ..భారతదేశ జాతిపిత ప్రపంచ దేశాలకు అహింసా శాంతి సందేశాలను తెలియజేసిన దార్శినికుడు భారతదేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలల తెలిసే విధంగా చేసినా గొప్ప వ్యక్తి, భారతదేశానికి స్వాతంత్రం వచ్చే వరకు అలుపెరగని పోరాటం చేసి స్వాతంత్ర్య తీసుకువచ్చినటువంటి మహనీయుడు, జాతిపితగా ప్రతి ప్రతి ఒక్కరి గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయినటువంటి మహానేత గాంధీని అవమానపరుస్తూ నేడు పార్లమెంట్లో బిల్లును ప్రవేశ పెట్టడం యావత్ భారత దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీయటమే లక్ష్యంగా నేటి ప్రభుత్వాల చర్యలు ఉన్నాయని ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, రేణిగుంట మండల యువజన అధ్యక్షులు ఆసిఫ్, నాగరాజు, అల్లావుద్దీన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు...

## ఒకే ప్రపంచం - ఒకే హృదయం పోస్టర్ల ఆవిష్కరణ




ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని శ్రీరామచంద్ర మిషన్ మెడిటేషన్ కార్యాలయంలో 'ఒకే ప్రపంచం - ఒకే హృదయం' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను శనివారం విడుదల చేశారు. ఈ సందరంగా మెడిటేషన్ ట్రైనర్ నరేష్ మాట్లాడుతూ..ఈ నెల 21వ తేదీ ఆదివారం రాత్రి 8 గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ముందుగా పేరు నమోదు చేసుకున్న వారికి యూట్యూబ్ లింక్ పంపించబడుతుందని తెలిపారు. అర్ధగంట పాటు నిర్వహించే ఈ ధ్యానం



ద్వారా శరీరంలోని ఎనర్జీ లెవెల్స్ పెరిగి మానసిక ప్రశాంతత కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలంతా ఈ కార్యక్రమంలో పాల్గొని ధ్యాన ప్రయోజనాలను పొందాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శశికళతో పాటు పలువురు పాల్గొన్నారు...

## ఉపాధి చట్టానికి మోడీ తూట్లు




ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

దేశంలోని నిరుపేదలకు చేతినిండా పని మూడు పూట్లా తిండి పెట్టేందుకు అప్పటి యూపీఏ ప్రభుత్వ హయాంలో పురుడు పోసుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి మోడీ తూట్లు పొడుస్తున్నాడని సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి విమర్శించారు. మహాత్మా గాంధీ ఉపాధి చట్టం పేరును జీ రామ్ జీగా మార్చడం పై తేరు వీధిలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సిపిఎం నాయకులు శనివారం నిరసన తెలియజేశారు. ఉపాధి చట్టంలో మార్పులు చేసి నిధుల భారాన్ని రాష్ట్రాలకు వదిలి కేంద్రం పారిపోయే కుట్ర చేస్తోందంటూ మణి మండిపడ్డారు. ఫలితంగా ఉపాధి పథకానికి నిధుల లేమి ఏర్పడి పూర్తిగా రామ్ రామ్ పాడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. 2005లో అప్పటి కమ్యూనిస్టుల భాగస్వామ్యంలోని యూపీఏ ప్రభుత్వం పేదలకు మేలు చేకూర్చేలా చేసిన చట్టాన్ని మోడీ ప్రభుత్వం కుట్ర పూరితంగానే నిర్వీర్యం చేయాలని చూస్తోందని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై వెనక్కి తగ్గకుంటే తగిన పర్యావసనాలు తప్పవని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, సంక్రాంతి వెంకటయ్య, రాపూరు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు...

## తిలక్ నగర్‌లో అగ్నిప్రమాదం

### కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు పూర్తిగా దగ్ధం



ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్

తిలక్ నగర్‌లో మంగళవారం ఉదయం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. స్థానికంగా నివాసం ఉంటున్న చెంగల్ రాయలు ఇంట్లో కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఈ మంటలు వేగంగా ఇంటి



అంతటా వ్యాపించడంతో ఇంట్లో ఉన్న సామాను పూర్తిగా కాలిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సకాలంలో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అప్పటికే ఇల్లు పూర్తిగా దగ్ధమై భారీ నష్టం వాటిల్లింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ప్రాణాపాయం జరగకపోయినా ఇంట్లోని వస్తువులు పూర్తిగా నాశనమవడంతో బాధిత కుటుంబం రోడ్డున పడిన పరిస్థితి ఏర్పడింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు...

## ఆరోగ్య కేంద్రం నందు పల్స్ పోలియో పోస్టర్ ఆవిష్కరణ




ప్రజాభూమి ప్రతినిధి - ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం పాపానాయుడుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ లైన, ఎం.నాగరాజు, లావణ్య, ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ మై కింగ్ మరియు ర్యాలీ నిర్వహించడమైనది. పాపానాయుడుపేట ఆరోగ్య కేంద్రం పరిధిలో 17 పల్స్ పోలియో కేంద్రాలు స్కూలు, అంగన్వాడి కేంద్రం, సచివాలయములలో ఏర్పాటు చేయడమైనది 9 సచివాలయాల పరిధిలో 2177 మంది పిల్లలు ఐదు సంవత్సరాలలోపు కలిగి ఉన్నారు. వీరందరికీ 21-12-2005వ తేదీన పోలియో చుక్కలు వేయడానికి ఏర్పాట్లు చేయడమైనది. ఈరోజు రేపు పల్స్ పోలియో కార్యక్రమం గురించి మై కింగ్ ద్వారా అన్ని గ్రామాలలోని ప్రజలందరికీ పల్స్ పోలియో కార్యక్రమం తెలియజేయుటకు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు ఎం.సుబ్రహ్మణ్యం మరియు పాప నాయుడుపేట ఉపకేంద్రం ఆరోగ్య కార్యకర్త తహిర, ఆశా కార్యకర్తలు కవిత, సులోచన, పాల్గొన్నారు...

## రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి





ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి రూరల్

తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం ఉమ్మడి మంగళం పంచాయతీ పరిధిలో అరబిక్ క్యూ రెస్టారెంట్ పునః ప్రారంభోత్సవం. రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య



అతిథిగా హాజరైన తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డికి పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకులు, దుశ్శాలావతో సత్కరించిన రెస్టారెంట్ యాజమాన్యం. స్థానిక కూటమి నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి అరబిక్ క్యూ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ నిర్వహుకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, సిబ్బంది పాల్గొన్నారు...

# నిత్య శ్రామికులు ఏపి సియం చంద్రబాబు నాయుడు

- ఆంధ్రప్రదేశ్ ను ప్రపంచ చిత్ర పటంలో నిలపడమే లక్ష్యంగా పని చేస్తున్నారు
- ఎన్డీఏ సర్కార్ సహకారంతో నవ్యాంధ్ర సాధనకు పాటు పడుతున్నారు • చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- ఢిల్లీకి చేరుకున్న ఏపీ సీఎం చంద్రబాబుకు సాదర స్వాగతం పలికిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు

ప్రజాభూమిప్రతినిధి చిత్తూరు బ్యూరో



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచ చిత్ర పటంలో నిలపడమే లక్ష్యంగా.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిత్య శ్రామికులుగా పనిచేస్తున్నారని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కొనియాడారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో నవ్యాంధ్ర సాధనకు పాటు పడుతున్నారని తెలిపారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం దేశ రాజధాని హస్తినకు చేరుకున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, కేంద్ర మంత్రులు, ఏపీ కూటమి ఎంపీల బృందంతో కలిసి సాదర స్వాగతం పలికారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో ముందుకు సాగుతోందని చెప్పారు.చంద్రబాబు నాయుడు కృషితో ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయనీ, ఇప్పటికే 13 లక్షల 26 వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయని ఆయన తెలిపారు.చంద్రబాబు తన పట్టుదల ఓపికతో రాను అన్న పారిశ్రామికవేత్తలనే ఏపీలో పెట్టుబడులు పెట్టేలా చేశారనీ.ఆయన చిత్తశుద్ధే దీనికి నిదర్శనం అన్నారు.ఈ విషయాన్ని పారిశ్రామిక వేత్తలు స్వయంగా అనేక వేదికల మీద చెబుతున్నారని ఎంపీ దగ్గుమళ్ళ తెలియజేశారు.ఇప్పటికే సుమారు 50 కంపెనీలు రాష్ట్రానికి వచ్చి వాటి కార్యకలాపాలను ప్రారంభించాయనీ.ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు మానసపుత్రిక విజన్ 2047 విజయాన్ని సూచిస్తుందన్నారు.

# వేతనాల పెంపుకై..మరో చారిత్రక పోరాటానికి సన్నద్ధం కావాలి - సి.ఐ.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు.మురళి

## గూడూరు ప్రాజెక్టులో 242 మంది అంగన్వాడీలు సి.ఐ.టి.యులో చేరిక

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్



అంగన్వాడీలు వేతనాల పెంపుకై మరో చారిత్రాత్మక పోరాటానికి సంసిద్ధం కావాలని సి.ఐ.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి పిలుపునిచ్చారు. శుక్రవారం తిరుపతి జిల్లా గూడూరులోని సి.ఐ.టి.యు కార్యాలయంలో జరిగిన గూడూరు డివిజన్ అంగన్వాడీల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ..2023 డిసెంబర్ 12న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్వాడీలు చేపట్టిన పోరాటానికి టిడిపి, జనసేన పార్టీలు పోటీపడి మద్దతు నిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీతాలు పెంపు కై మీనా మేషాలు లెక్కిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ తరహా లో వేతనాలు, సెలవులు, సౌకర్యాలు పెంచడానికి చంద్రబాబు కున్న ఆటంకాలు ఏమిటో సెలవివ్వాలని ఆయన ప్రశ్నించారు. వేతనాలు పెంచకుంటే 2026 నూతన సంవత్సరంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సంసిద్ధం కావాల్సి ఉంటుందని హెచ్చరించారు.

**242 మంది అంగన్వాడీలు సి.ఐటి.యులో చేరిక..:** గూడూరు అర్బన్ పరిధిలోని మూడు సెక్టార్లకు చెందిన అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, సి.ఐ.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి సమక్షంలో కె.హెప్సిబ, నాగమణిమ్మల ఆధ్వర్యంలో 242 మంది సి.ఐ.టి.యులో చేరారు. సి.ఐ.టి.యులో చేరిన వర్కర్లకు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందరరేగా గూడూరు రూరల్, అర్బన్ ప్రాంతం లోని అంగన్వాడీలు తాము ఐక్యంగా కలిసి ఉంటామని సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు చేపడతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సి.ఐ.టి.యు అనుబంధం తిరుపతి జిల్లా అధ్యక్షురాలు పద్మలీల, జిల్లా నేతలు ఎన్.స్వరూప రాణి, శ్యామల, గూడూరు ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు బి.ఎస్.ప్రభావతి, ఎ.ఇంద్రావతి, లక్ష్మీ, పెంచలమ్మ, గూడూరు పట్టణ సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి బి.వి.రమణయ్య, గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి. శివకుమార్, నాయకులు ఎస్.కే. జిలాని, ఎస్.ముత్యాలయ్య, ఎంబేటి.చంద్రయ్య, బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు...

# ముస్లిం సమాజానికి బీహార్ ముఖ్యమంత్రి బహిరంగ క్షమాపణ చెప్పాలి - ఐక్య వేదిక సభ్యుల డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్

ముస్లిం సమాజానికి బీహార్ ముఖ్యమంత్రి బహిరంగ క్షమాపణ చెప్పాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, యునైటెడ్ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు దేగ రవి రాఘవేంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. బీహార్ లో సంవాద్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్యుల నియామక పత్రాలను అందించే క్రమంలో నుశ్రత్ పర్వీన్ అనే వైద్యురాలి హిజాబ్ ను బలవంతంగా లాగడం దారుణ ఘటన అన్నారు. ఈ ఘటన యావత్ ప్రపంచం సిగ్గుతో తలదించుకునేలా చేసిందన్నారు. మైనారిటీ నాయకులు షఫీ మౌలానా మాట్లాడుతూ.. భిన్నత్వంలో ఏకత్వం ఉన్న మన దేశంలో ఇటువంటి సంఘటనలు విషాదకరమన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ గతంలోనూ ఇలాంటి పోరికి పనులు చేయడం హేయమైన చర్యలకు పాల్పడిన దాఖలాలు ఉన్నాయన్నారు. యునైటెడ్ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు వేగూరు విజయ్ కుమార్, ఏపీ ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్షులు ఎల్వీ.సుబ్బయ్య మాట్లాడుతూ.. ముస్లింల మనోభావాలు దెబ్బ తినే విధంగా వ్యవహరించిన బీహార్ సీఎం నితీష్ కుమార్ బేషరతుగా ముస్లిం సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పర్వతాల శ్రీనివాసులు, ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు షేక్ జమాలుల్లా మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించే అవకాశం ఎవరికీ లేదన్నారు. తనకు జరిగిన అవమానానికి డాక్టర్ నుశ్రత్ పర్వీన్ మనస్థాపం చెంది స్వఛ్ఛందంగా తన ప్రభుత్వ పోస్టుకు రాజీనామా చేశారని తెలిపారు. బీహార్ సీఎం నితీష్ కుమార్ బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. లేని పక్షంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను కలుపుకుని దేశ వ్యాప్త నిరసనలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్.ప్రభాకర్, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు దేగ రవి రాఘవేంద్ర, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నాసిన భాస్కర్ గౌడ్, షేక్ జమాలుల్లా, ఎండి.జీలాని బాషా, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్, చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, షఫీ మౌలానా, విజయ్ కుమార్, మహబూబ్ అలీ ఖాన్, షేక్ ఇబ్రహిం, ఎండి. ఇబ్రహీం, ఎల్వీ. సుబ్బయ్య, ఏఐవైఎఫ్ నాయకులు వై.సునీల్, ఖాసీం, ఏఐఎస్ఎఫ్ నాయకులు యస్వంత్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు...





# ఏపీ రెవిన్యూ లైసెన్స్ సర్వేర్లకు తోడుగా జనసేన థామస్

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం





జనసేన పార్టీ కార్యాలయం మంగళగిరి నందు ఆంధప్రదేశ్ రెవెన్యూ లైసెన్స్ సర్వేయర్స్ తో పాటు కేవీబీపురం మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు వి థామస్ జనవాణి కార్యక్రమం నందు జనసేన పార్టీ రాష్ట్రా ప్రధాన కార్యదర్శి మరియు యస్సి మాల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ విజయ్ కుమార్ అద్వర్యంలో జనవాణి నిర్వహణ కార్యక్రమంలో కేవీబీపురం జనసేన పార్టీ మండల అధ్యక్షులు వి థామస్ ఏపీ రెవిన్యూ లైసెన్స్ సర్వేయర్లు సమస్య పరిష్కర విషయంగా కలవడం జరిగింది. గత పభ్రుత్వంలో గ్రామ సచివాలయ వ్యవస్థలో గ్రామ సర్వేయర్లను నియమించడం వీరు, వీరు ఉపాధి కోల్పోయి, అప్పటి నుండి చాలా దుఠరే పరిస్థితిని అనుభవిస్తున్నారు. వీరు గతంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని కలవడం జరిగింది.పవన్ కళ్యాణ్ కూడా మీకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. పభ్రుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం మాపై నిర్లక్ష్యం తో రోడ్డునా పడిన లైసెన్స్ సర్వేయర్స్ కుటుంబాలను, దృష్టిలో పెట్టుకొని వీరికి గౌరవపద్రంగా, బ్రతికేతట్టు ఉపాధికల్పించవలిసిందిగాపభ్రుత్వాన్ని కొరుకొంటున్నామ్. కార్యక్రమంలో రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల లైసెన్స్ సర్వేయర్స్ పాల్గొనటం జరిగింది.

**సర్వర్లు వద్రాన డిమాండ్లును జనవానిలో రాత పూర్వకంగా తెలియజేసినా జనసేన థామస్**

1, మిగిలిన గ్రామ/వార్డ్ సచివాలయాల్లో సర్వేయర్స్ పోస్టులను లైసెన్స్ సర్వేయర్స్ చే కాంట్రాక్ట్ లేదా ఔట్ సొర్సింగ్ పద్ధతిలో నియామకం చేయాలి. (లేదా) 2, 800 జీవో పక్రారం మా లైసెన్స్ రెన్యువల్ చేసి మా యొక్క జీవోను ఇంప్లిమెంటేషన్ చేయాలి, సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లో మాకు అవకాశాలు కల్పించాలి. 3, లైసెన్స్ సర్వేయర్స్ పత్ర్యేకంగా మీసేవ మరియు గ్రామ /వార్డు సచివాలయంలో పత్ర్యేక లాగిన్ క్రియేట్ చేసి మాకు యూజర్ ఐడి పాస్వర్డ్ క్రియేట్ చేసి మాకు కూడా రిపోర్ట్స్ సమర్పించే వెసులుబాటు కల్పించండి.ఏపీ లైసెన్స్ సర్వేరులతో తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం కేవీబీపురం మండలఅధ్యక్షులు వి థామస్ పాల్గొనడం జరిగింది.

# హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాల నుంచి రక్షణ

## -హెల్మెట్ వాడకం పై ద్విచక్ర వాహనదారులకు వాకాడు ఎస్ఐ నిఖిల్ బాబు అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు ప్రాణాల నుంచి రక్షణ పొందవచ్చునని తిరుపతి జిల్లా వాకాడు ఎస్ఐ నిఖిల్ బాబు చెప్పారు.జిల్లా ఎస్పీ సుబ్బ రాయుడు ఆదేశాల మేరకు స్థానిక సీఐ హుస్సేన్ భాష సూచనల మేరకు శుక్రవారం స్థానిక అశోక్ పిల్లర్ సెంటర్ వద్ద హెల్మెట్ వాడకం పై పలువురు ద్విచక్ర వాహనదారులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందరరేగా ఎస్సై నిఖిల్ బాబు మాట్లాడుతూ..ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణముహొతలకు వేసుకుంటే ఒక కవచముల ఉంటుందన్నారు. తద్వారా అనుకోకుండా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటే ద్విచక్ర వాహనదారుల తలకు గాయాలు కాకుండా కాపాడుతుందన్నారు. ప్రమాదాల నుంచి మెదడును రక్షిస్తుందన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నట్టు ఆయన గుర్తు చేశారు. తద్వారా కుటుంబ సభ్యులకు శోకం కలిగించడంతో పాటు వారు వీధిన పడే ప్రమాదం లేకపోలేదు అన్నారు. ఇక పై ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరిస్తే తప్ప పెట్రోల్ బంకుల్లో వాహనాలకు పెట్రోలు పట్టే పరిస్థితి ఉండదన్నారు. ఈ విషయంలో పెట్రోల్ బంక్ యాజమాన్యాలు కూడా కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు. దీంతో పాటు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోతే జరిమాన కూడా విధించడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనదారులు వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరాలంటే హెల్మెట్ వాడకం తప్పనిసరి అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ నాగరాజు, అనిల్ కుమార్, పవన్ కుమార్, ద్విచక్ర వాహనదారులు పలువురు పాల్గొన్నారు...

# శ్రీపద్మావతీ అమ్మవారిని దర్శించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతా

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు



తిరుపతి జిల్లా తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతా శుక్రవారం భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందరరేగా ఆయన ఆలయానికి చేరుకున్న వెంటనే ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి దర్శనం చేసుకున్న జస్టిస్ సందీప్ మెహతాకు వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. శ్రీపద్మావతీ అమ్మవారి దర్శనానంతరం టిటిడి జేఈవో వి.వీరబ్రహ్మం న్యాయమూర్తికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, ఏవీఎస్వో రాధాక ృష?, టెంపుల్ ఇన్స్పెక్టర్ చలపతి, ఆలయ అర్చకులు, వేద పండితులు, పలువురు టిటిడి అధికారులు పాల్గొన్నారు. భక్తుల క్రమబద్ధ దర్శనానికి ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు...

# అదుపు తప్పి దుకాణంలోకి దూసుకెళ్లిన ట్రాక్టర్

## త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్.కండ్రిగ మండలంలోని శ్రీకాళహస్తి తడ ప్రధాన రహదారి యందున్న నెలవా యి గ్రామంలో జయశంకర్ అనే చిరు వ్యాపారస్తుడి దుకాణంలోకి శ్రీకాళహస్తి ఇటుక బట్టీల నుండి వరదయ్యపాలెంకు ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ వీధి కుక్కలు కోడి పిల్లలు రోడ్డుకు అడ్డు రావడంతో వాటిని తప్పించబోయి అదుపు తప్పి దూసుకెళ్లింది. ఈ ఘటనతో గ్రామంలో ఒక్కసారిగా కలకలం నెలకొంది. ప్రమాద సమయం లో దుకాణంలో ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. అయితే దుకాణం ముందు భాగంలో ఉన్న రేకులు, షెడ్డు ఇనుప పైపులు, కరెంట్ తీగలు విరిగిపోవడంతో చిన్నపాటి ఆస్తి నష్టం సంభవించింది. స్థానికులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని ట్రాక్టర్‌ను పక్కకు తొలగించారు. సమాచారం అందుకున్న అధికారులు ఘటన పై విచారణ చేపట్టారు. అధిక లోడ్‌తో పాటు నియంత్రణ లోపమే ప్రమాదానికి కారణమై ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రధాన రహదారి పై వాహనదారులు మరింత జాగ్రత్తలు పాటించాలని స్థానికులు కోరుతున్నారు...

# చిత్తూరు జిల్లా అధ్యక్షునికి ఘన సన్మానం

ప్రజాభూమిప్రతినిధి - విజయపురం



చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన షణ్ముఖ రెడ్డి నీ శుక్రవారం పుత్తూరు ఆయన స్వగృహంలో విజయపురం మండలం రాష్ట్ర టిడిపి లీగల్ సెల్ కార్యదర్శి పురుషోత్తం గజమాల, సాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయనతో కూడా నింద్ర మండలం అత్తూరు గ్రామం సాగునీటి పారుదల సంఘ అధ్యక్షులు గాలి రమేష్ నాయుడు పాల్గొన్నారు

# జాతీయ కార్యదర్శిగా సీఎం శేఖర్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం



బిసి చైతన్య వేదిక జాతీయ కార్యదర్శిగా కేవీబీపురం మండలం, వేములపూడి గ్రామానికి చెందిన పి. ఎం శేఖర్ యాదవ్ ను నియమిస్తూ బీసీ చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాసులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బీసీ చైతన్య వేదిక కార్యదర్శిగా నియమకమైన పిఎం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్, సాహు మహారాజ్, పెరియాల్, నారాయణ గురు, కాన్సిరాం ల ఆశయ సాధనకు అనుగుణంగా పనిచేసే వెనకబడిన తరగతుల అభివ ృద్ధికి అహర్నిశలు పనిచేసి బీసీల ఐక్యత వారి చైతన్యానికి శక్తివంతం లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన జాతీయ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఏ.పీ.ఎన్.జి.జి.ఓ. సెక్రెటరీగా బాలచంద్ర యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్



బాలచంద్రా యాదవ్ ఏ.పీ.ఎన్.జి. జి.ఓ సెక్రెటరీగా ఎన్నుకోబడడం చాలా సంతోషకరమైన విషయం అని యాదవ సామాజిక వర్గం అదేవిధంగా ఆయన స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. బాలచంద్ర యాదవ్ అందరి మనిషిని ఎవరితో కూడా వ్యక్తిగతంగా శత్రువు కాదని ఎవరు ఏ ఒక్క పని చెప్పినా అట్లే చేసి పెడతాడని పార్టీలకు అతీతంగా ఉంటాడని పలుమార్లు ప్రజల ఆదరణ పొందారని ఆయన స్నేహితులు ఇలాంటి వ్యక్తికి ఏపీ.ఎన్.జి.జి.ఓలో సెక్రటరీగా రావడము చాలా సంతోషకరమైన విషయమని చెప్పారు. ఈ పదవి వచ్చేందుకు కారకులైన ఏపీ.ఎన్.జి.జి.ఓ ప్రెసిడెంట్ చెంచురత్నం యాదవ్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు...

# విలేజ్ హెల్త్ క్లీనిక్ నిర్మాణానికి స్థలపరిశీలన చేసిన పీఆర్ ఈఈ

ప్రజాభూమిప్రతినిధి - విజయపురం



మండలంలోని కోసలగరంలో విలేజ్ హెల్త్ క్లీనిక్ నిర్మాణానికి పీఆర్ ఈఈ మధుసూదన్ శుక్రవారం కోసలనగరంలో స్థలపరిశీలన చేశారు. గతంలో ఉన్న ఆరోగ్య ఉపకేంద్రం శిథిలావస్థకు చేరుకోవడంతో వాటిని తొలగించి నూతన భవన నిర్మాణం కోసం భవన నాణ్యతను పరిశీలించారు. నాణ్యత పూర్తిగా కోల్పోవడంతో నివేధిక జిల్లా కలెక్టరుకుసమర్పిస్తున్నట్టు తెలిపారు. మండలంలోని పన్నూరు, ఆలపాక కండ్రిగ, కేవీపురంలో స్థల పరిశీలన నిర్వహిస్తున్నట్టు తెలిపారు.కార్యక్రమంలో పీఆర్డీఈ సుబ్బరాయులు, ఏఈ వీరబద్రం, కాంట్రాక్టరు బాలసుబ్రహ్మణ్యంరాజు, సింగిల్ విండో అధ్యక్షుడు బాబు యాదవ్, నాయకులు సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటీయు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని బస్టాండ్ ఆవరణంలో సిఐటీయూ నాయకులు నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ఉపాధి హామీ పథకంలో మార్పులను వ్యతిరేకిస్తూ విశాఖపట్నంలో జరుగుతున్న ఈ నెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు సిఐటియు అఖిల భారత మహాసభలు జరుగుతున్నాయి. ఈ మహా సభలకు వేలాదిగా తరలిరావాలని పిలుపు ఇవ్వడం జరిగింది. దీనికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు ఎస్.జయచంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి.జనార్ధన్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను దక్షిణమే రద్దు చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని బిల్డింగ్ ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని స్కీం వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేయడం జరిగింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర చట్టబద్ధ హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. యుపిఎ ప్రభుత్వం పై ఆనాడు వామ పక్షాలు తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితంగా రూపుదిద్దుకున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం మౌళిక స్వభావం కేంద్ర ప్రభుత్వం మారుస్తున్నది. వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ విబి–జి.రాం.జి పేరుతో ఉపాధి హామీ పథకానికి “రాంరాం” పలకనున్నది. పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారు. ఇప్పటి వరకు వ్యవసాయ



కార్మికులకు డిమాండ్‌ను బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చి వేసి అవసరాన్ని సప్లయిని బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమే. పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకే. ఉపాధి కార్డులను హేతుబద్ధీ కరిస్తున్నామన్న పేరుతో పెద్ద సంఖ్యలో గ్రామీణ కుటుంబాలను మినహాయిస్తున్నారు. ఇప్పటికే యంత్రాలు కేటాయించి కూలీల డిమాండ్ తగ్గించారు. వ్యవసాయ పనులు రద్దీగా ఉండే సమయాలలో 60 రోజుల ఉపాధిని నిలుపుదల చేయడం వలన అత్యంత అవసరమైన సమయాలలో గ్రామీణ కార్మికులకు పని నిరాకరించబడుతుంది. తద్వారా వారిని భూస్వాముల పై ఆధారపడేలా చేయడం గర్హనీయం. యంజిఎన్ఆర్ఈజిఎగా ఉన్న ఈ పథకం పేరును మార్చడం మహాత్ముడిని అవమానించడమే. ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుంది. మరో వైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాల పై భారం పెంచారు. ఈ పథకం అమలుకు ఇప్పటి వరకు కేంద్రం ఇస్తున్న 90% నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాల పై వేల కోట్ల అదనపు భారం వేస్తున్నారు. మన రాష్ట్రం పై ఏటా సుమారు నాలుగు వేలకోట్లు అదనపు భారం పడనుంది. మోడీ ప్రభుత్వానికి కీలక మద్దతుగా వున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించుకునేటట్లు కేంద్రం పై ఒత్తిడి తేవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి మునిరాజా, జిల్లా నాయకులు సెలవరాజ్, బిఎన్ కండ్రిగ మండల కార్యదర్శి రమణయ్య కార్మికులు పాల్గొన్నారు...

# అనారోగ్యంతో ఉన్న బాల్య స్నేహితుడికి సహాయం అందించిన పూర్వ విద్యార్థులు..!



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి: చంద్రగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1974– 75 వ సంవత్సరంలో పదవ తరగతి చదువు కున్న పూర్వ విద్యార్థులు. తమతోపాటు ఆ రోజుల్లో చదువుకున్న చంద్రగిరి దాసరి వీధికి చెందిన బాల్య స్నేహితుడైన కోదండపాణి అనారోగ్యంతో ఉన్నారని సంగతి తెలుసుకున్న మిత్రులు తమ గ్రూపుల్లో సందేశాలు పంపుతూ స్తోమత, విసాల హృదయం గల మిత్రుల ద్వారా వారికి తోచినంత సహాయాన్ని అందుకుని శుక్రవారం దాసరి వీధిలో అనారోగ్యంతో బాధపడుతున్న కోదండపాణి ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని ఇప్పటి వరకు మిత్రుల ద్వారా వసూలైన సుమారు రు.25,000/– ల నగదును కోదండపాణి ఆరోగ్య ఖర్చులకు అందజేసి విశాల హృదయాన్ని చాటుకున్నారు. గతంలో వారంతా అసోసియేషన్ గా ఏర్పడి తరచూ విహార, వినోద యాత్రలకు వెళుతూ ఆనాటి సంఘటనలు గుర్తు చేసుకుంటూ సంఘానికి తాము చదువుకున్న పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. అనారోగ్యంతో ఉన్న సందర్భలో సమీప బంధువులే పట్టించుకోని ఈ రోజుల్లో ఎప్పుడో తనతో పాటు చదువుకున్న మిత్రులు తాను అనారోగ్యంతో ఉన్నానన్న సమాచారం అందుకుని తమ ఇంటికి వచ్చి ఆర్థిక సహాయం అందించడంతో కోదండపాణి, ఆయన కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కోదండపాణి ఆరోగ్యం కుదుటపడి వీలైనంత తొందరలో కోలుకోవాలని మిత్రులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోదండపాణి సహచర మిత్రులైన అప్పయ్య శాస్త్రి, భరద్వాజ్, పుండరీక నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, సుధాకర్, రాజగోపాల్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో కుప్పం బాదూరు విద్యార్థికి బంగారు పతకం




ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం రామచంద్రపురం మండలంలోని కుప్పం బాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఢిల్లీ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా శుక్రవారం కుప్పం బాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజనికుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థి ఢిల్లీ, వ్యాయామ ఉపాధ్యాయులు గోపీనాథ్ లను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కుప్పం బాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఢిల్లీ నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో ఈనెల 16, 17 18 తేదీలలో జరిగిన స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి అండర్ –14 బాలబాలికల వాలీబాల్ పోటీలలో బాలుర విభాగం నందు చిత్తూరు జిల్లా జట్టు తరుపున పాల్గొని గోల్డ్ మెడల్ సాధించినట్లు చెప్పారు. చిత్తూరు జిల్లా జట్టు సభ్యులలో ఢిల్లీ విశేషంగా రాణించి జట్టు మొదటి స్థానం నిలిపి బంగారు పతకం సాధించడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. విద్యార్థి ఢిల్లీ మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయులు గోపీనాథ్ తనలోని ప్రతిభను గుర్తించి క్రీడల్లో రాణించేలా మెలకువలు నేర్పించి ప్రోత్సహించినట్లు పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించండి

## - పల్స్ పోలియో ను విజయవంతం చేద్దాం

## - పల్స్ పోలియో అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే కోనేటి



ప్రజా భూమి ప్రతినిధి నారాయణ వనం నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని, ఈ నెల 21న ఆదివారం ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం నారాయణవనంలో వైద్య శాఖ అధికారులు, సిబ్బంది నిర్వహించిన పల్స్ పోలియో అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని 5 ఏళ్ల లోపు చిన్న పిల్లలు అందరికీ ఆదివారం తప్పక పోలియో చుక్కలు వేయించాలన్నారు.

## అంజేరమ్మ తల్లీ అందరినీ చల్లగా చూడాలి

అంజేరమ్మ తల్లి అందరినీ చల్లగా చూడాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వేడుకున్నారు. వడమాలపేట సమీపంలో ఉన్న అంజేరమ్మ అమ్మవారి ఎమ్మెల్యే శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే ఆదిమూలం కు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు.

# అరబిక్ క్యూ రెస్టారెంట్ పునః ప్రారంభోత్సవం

## రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని, సతీమణి పులివర్తి సుధా రెడ్డి




ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి తిరుపతి రూరల్ మండలం ఉమ్మడి మంగళం పంచాయతీ పరిధిలో హోటల్ ప్రారంభానికి విచ్చేశారు. పులివర్తి



సుధా రెడ్డిని స్థానిక నాయకులు శాలువాతో సత్కరించి పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకులు, రెస్టారెంట్ యాజమాన్యం. అనంతరం స్థానిక నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి అరబిక్ క్యూ రెస్టారెంట్ ను ప్రారంభించిన పులివర్తి సుధా రెడ్డి. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# డెలివరీ బాయ్స్ - మెకానిక్స్‌కు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం

19–12–2025 న రవికుమార్ గ్యాస్ ఏజెన్సీ నందు డెలివరీ బాయ్స్ మరియు మెకానిక్స్ కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఇంటరాక్షన్ అండ్ ట్రైనింగ్ ప్రోగ్రాం విజయవంతంగా జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాల గ్యాస్ ఏజెన్సీల నుండి డెలివరీ బాయ్స్ మరియు మెకానిక్స్ పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పాల్గొన్న ఏజెన్సీలు. టి టి ట్రేడర్స్, వి కె ఆర్ ఆర్ ఏజెన్సీస్, ఏజెన్సీ, వెంకటరమణ హెచ్ పి పి గ్యాస్ గ్రామీణ వితరక్, శ్రీ గ్యాస్, సి టి ర్ రేణింతల గ్యాస్ ఏజెన్సీ ఈ కార్యక్రమంలో హిందూస్థాన్ పెట్రోలియం హెచ్ పి సి ఎల్, సి ర్ ఎం అయిన గౌరవనీయులు మరియు ఏరియా సేల్స్ ఆఫీసర్ అయిన గౌరవనీయులు శ్రీ సురేష్ కుమార్ ముఖ్య అతిథులుగా బాయ్స్ మరియు మెకానిక్స్‌కు విలువైన శిక్షణ అందించారు.ప్రత్యేకంగా డెలివరీ బాయ్స్‌కు బిల్లు రేటుకే మర్యాదపూర్వకంగా వ్యవహరించే విధానం, సురక్షితంగా మరియు సమర్థవంతంగా డెలివరీ చేయాల్సిన వివరించారు. ఈ శిక్షణలో పాల్గొన్న ప్రతి డెలివరీ బాయ్ మరియు మెకానిక్‌కు టీ మరియు మధ్యాహ్న చురుకుగా పాల్గొన్న వారికి మొదటి, రెండవ, మూడవ బహుమతులు కూడా అందజేశారు. ఈ డా. పి. రవికుమార్ గారు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ, హెచ్ పి సి ఎల్, సి ఆర్ ఎం శ్రీ పంకజ్ కుమార్






రవికుమార్ గ్యాస్ గ్యాస్, ఎస్ ఎస్ హెచ్ వెంకటేశ్వర హెచ్ పి గ్రామీణ, టి వి ర్ శ్రీ పంకజ్ కుమార్ పాల్గొని డెలివరీ గ్యాస్ అందించాల్సిన బాధ్యత, కస్టమర్లతో పద్ధతులు వంటి అంశాలను ఎంతో స్పష్టంగా, ఉదాహరణలతో భోజనం ఏర్పాటు చేయడమే కాకుండా, కార్యక్రమంలో మొత్తం శిక్షణ కార్యక్రమాన్ని రవికుమార్ గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రైటర్ గారు మరియు సేల్స్ ఏరియా మేనేజర్ శ్రీ సురేష్ కుమార్ గారు సహకారంతో అన్ని సౌకర్యాలు కల్పించి అత్యంత సవ్యంగా నిర్వహించారు. డెలివరీ బాయ్స్ మరియు మెకానిక్స్‌కు అవగాహన పెంపొందించేలా, సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే దిశగా ఈ శిక్షణ కార్యక్రమం ఒక అదుతేమైన కార్యక్రమంగా నిలిచింది.

# గురువుతో ఎవ్వరూ సరితూగలేరు - బిసి విభాగం తెలుగుదేశం పార్టీ



ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, బిసి విభాగం సీనియర్ నాయకుడు రెడ్డివారి గురవారెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా నియమించిన సందరాన్నే పురస్కరించుకొని శుక్రవారం ఆయనకు దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన భారతరత్న డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాన్ని గురవారెడ్డి చేతులమీదుగా స్థానిక శ్రీసరస్వతీ బాయి పురపాలక ఉన్నత పాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయులు బృందకి బహూకరించారు. గురువులకే గురువు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయ సాధనకు కృషి చేద్దామని నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచి ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ద్వారా ప్రపంచంలో మన రాష్ట్రానికి ఉన్నత విద్యా ప్రమాణాలు కలిగిన రాష్ట్రంగా గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్డీయే కూటమి జూన్ 2024లో అధికార పగ్గాలు స్వీకరించిన తర్వాత, డిఎస్సి ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని ఎన్నికలలో ఇచ్చిన హామీని నిజం చేస్తూ ఉపాధ్యాయ నియామక ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. డీఎస్సీ ఎట్టి పరిస్థితుల్లో జరగకూడదనే కుట్రతో కొందరు 150కి పైగా కేసులు వేయించిన వైసిపి కుటిల బుద్ధిని ఎప్పటికప్పుడు గమనిస్తూ అధికారులు న్యాయ సలహాలు తీసుకుంటూ ఎటువంటి లీగల్ సమస్యలు రాకుండా చూసుకున్నారని 150 కేసులను న్యాయపరంగా ఎదుర్కొంటూనే 33.3% మహిళా కోటాతో పాటు, ఎస్సి, ఎస్టి, బిసి, పిడబ్ల్యూబీడీ మాజీ సైనికులు మరియు క్రీడాకారులకు రిజర్వేషన్లు 421 పోస్టులు కల్పించి 150 రోజుల్లో డీఎస్సీ విజయవంతంగా నిర్వహించి సుమారుగా 16 వేల పోస్టులు ఒకేసారి భర్తీ చేయడం మరో రికార్డని కొనియాడారు. ఇది ఆంధ్రప్రదేశ్ అంతటా అభ్యాస ఫలితాలకు నిజమైన ప్రోత్సాహం అందిస్తుందని పేర్కొన్నారు. దేశ భవితను తరగతి గది నుంచే మార్చాలన్న చంద్రబాబు ఆశయం మేరకు పాఠశాలలను పవిత్రమైన దేవాలయాలుగా తీర్చిదిద్ది విలువలతో కూడిన గుణాత్మక విద్యను అందించడం ద్వారా ఉన్నతమైన ప్రమాణాలు కలిగిన సమాజాన్ని నెలకొల్పాలని చేస్తున్న యజ్ఞంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు అవుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసిఎస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పురపాలక సంఘం 18వ వార్డు మాజీ కౌన్సిలర్ డా.నివేదిత మోరె, క్లస్టర్ ఇన్‌ఛార్జి పేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు మునెయ్య, వెంకటేశ్వర్లు, సంజాకుల.మురళీకృష్ణ, మణి, శేషు, రమేష్, కృష్ణమూర్తి, భాస్కర్, సులేమాన్, చందు, మురళీ నాయుడు, గాజుల. భగత్, వర్మ తదితరులు పాల్గొన్నారు...

# తిరుపతి నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠిన చర్యలు

## -4 లక్షల రూపాయలు జరిమానా విధింపు



ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

తిరుపతి నగరంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో ఈ నెల డిసెంబర్ 19, 2025న తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు తిరుపతి ట్రాఫిక్ డీఎస్పీ పర్యవేక్షణలో తిరుపతి పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేకంగా “డ్రంక్ అండ్ డ్రైవ్” వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 40 మంది వాహనదారులను పోలీసులు గుర్తించి వారి పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. అనంతరం ఈ కేసులను 3వ అడిషనల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు, తిరుపతిలో హాజరు పరచగా..న్యాయమూర్తి సంధ్యారాణి విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం శిక్షలు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేసులలో భాగంగా..ప్రతి వాహనదారుడికి రూ.10,000/– రూపాయలు చొప్పున మొత్తం రూ.4,00,000/– నాలుగు లక్షల రూపాయలు జరిమానా విధించబడింది. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ..మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని ఇది చట్టరీత్యా నేరమని స్పష్టం చేసింది. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు మరింత కఠినంగా కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు...

# నాగలాపురం బైపాస్ హైవేలో రోడ్డు ప్రమాదం

## - ఒకరికి తీవ్ర గాయాలు



నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి

నాగలాపురం మండలం పుత్తూరు–ఉత్తుకోట్టై హైవే రోడ్ పై ఫిష్ ఆంధ్ర హోటల్ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఒక నాన్–ఫేటల్ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రేణిగుంట మండలం వెదుల చెరువు గ్రామంకు చెందిన బాలకృష్ణ కుమారుడు వాకాటి



జీవంత్(31) శ్రీ సిటీ లోని కాటన్ బాక్స్ కంపెనీలో ప్రొడక్షన్ మేనేజర్ గా పనిచేస్తున్నారు. విధులు ముగించుకొని ఇంటికి వెళుతుండగా నాగలాపురం బైపాస్ పుత్తూరు చెన్నై హైవే రోడ్డుపై ఫిష్ ఆంధ్ర హోటల్ సమీపంలో వెనుక వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న బీహార్ కు చెందిన చిరు వ్యాపారి యం.డి.సఫిక్ ఢీకొన్నాడు. హెల్మెట్ లేకుండా వా ప్రయాణం చేసిన సఫిక్‌కు తలపై తీవ్ర గాయాలుతగిలి నగిరిఏరియా ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. మెరుగైన చికిత్స కోసం అక్కడి నుండి తిరుపతి రుయాకు తరలించారు. సఫిక్ పరిస్థితి విషమంగా ఉందని ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ సునీల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎంజీఎం హాస్పిటల్స్ .... రెడ్ క్రాస్ ఉచిత వైద్య శిబిరం

## -అక్కుర్తిలో మహిళలు, విద్యార్థినులకు స్త్రీ ఆరోగ్యంపై అవగాహన




ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్ : మండలం లోని అక్కుర్తి గ్రామంలో శ్రీకాళహస్తి ఎంజీఎం హాస్పిటల్స్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామానికి చెందిన మహిళలు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9, 10వ తరగతి విద్యార్థినులు కలిపి దాదాపు 150 మంది ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో మహిళలు, బాలికలు ఎదుర్కొనే స్త్రీ సంబంధిత సమస్యలు, ఎళీళీతుక్రమ




సమయంలో కలిగే ఇబ్బందులు, పరిశుభ్రత పాటించాల్సిన విధానాలపై ఎంజీఎం హాస్పిటల్స్ వైద్యులు విస్తృతంగా అవగాహన కల్పించారు. విద్యార్థినులు తమ సందేహాలను నేరుగా వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి విజయవాహిని చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సహాయ సహకారాలు అందించి ప్రత్యేక శ్రద్ధ చూపించారు. ఈ సందర్భంగా ఎంజీఎం హాస్పిటల్స్ డైరెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ, శ్రీకాళహస్తి మరియు పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఏంజీయం హాస్పిటల్స్‌ను స్థాపించామని, ప్రజలు అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

**వైద్యుల పాల్గొనడం :** ఈ శిబిరంలో ఎంజీఎం హాస్పిటల్స్ స్త్రీరోగ నిపుణులు డాక్టర్ లక్ష్మి ప్రసన్న, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ ఉమా మహేశ్వర్ రావు సహా ఎంజీఎం హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత ప్రజలకు కూటమి ప్రభుత్వం ఆకర్షణీయమైన పథకాలు

- ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి.
- ప్రభుత్వ పథకాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి వారి కాళ్ల పై వారు నిలబడే స్థాయికి వస్తారు.

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

తిరుపతి రూరల్ మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి. దుర్గ సముద్రం పంచాయతీ పైడిపల్లి గ్రామంలో మహిళా సంఘాల సభ్యులకు పెరటి కోళ్ళు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి. ఈ కార్యక్రమానికి హాజరైన పులివర్తి సుధా రెడ్డికి మహిళలు హారతులు పట్టి తిలకం దిద్ది ఘన స్వాగతం





పలికిన రూరల్ మండలం ఏపీఎం, మహిళా సంఘ సభ్యులు. అనంతరం పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ..మహిళల ఆర్థిక ఎదుగుదల కూటమి ప్రభుత్వం ప్రథమ లక్ష్యం అని అన్నారు. అందులో భాగంగా దుర్గసముద్రం పంచాయతీ పైడిపల్లి గ్రామంలో స్వయం సహాయక సంఘ సభ్యులకు కూటమి ప్రభుత్వం పెరటి కోళ్ళు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఒక్కొక్క సభ్యురాలు 3100 రూపాయలు కడితే 8 పెట్టలు, 3 పుంజులు, కిట్టు రూపంలో మంజూరు చేస్తుందన్నారు. ఇలా తిరుపతి రూరల్ మండల పరిధిలో 116 కిట్లు మంజూరు అయినట్టు తెలిపిన సుధా రెడ్డి మహిళలు అంచలంచెలుగా ఎదగడానికి ఏదో ఒక అవకాశం అని అన్నారు. పెరటి కోళ్ళు కిట్లను సంఘ సభ్యులకు పులివర్తి సుధా రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు...

# ఉపాధి హామీ పథకం నిర్వీర్యం. కేంద్ర ప్రభుత్వం పై నిరసన

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ.ఎం నిరసన

## తిరుపతి గాంధీ విగ్రహం వద్ద సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడం, ఈ పథక అమలులో కేంద్ర ప్రభుత్వం తన రాజ్యాంగబద్ధమైన బాధ్యతను వదిలేసి వ్యయ భారాన్ని రాష్ట్రాల పై 40 శాతం మోపడం వంటి ప్రజావ్యతిరేక నిర్ణయాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం) పార్టీ తిరుపతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు తిరుపతి నగరంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.




**పేదల జీవన హక్కుల పై కేంద్ర ప్రభుత్వ దాడి, సీపీఐ(ఎం) తీవ్ర విమర్శ**

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి.సుబ్రహ్మణ్యం, నగర కార్యదర్శి కే.వేణుగోపాల్ మాట్లాడుతూ..జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే ఒక సామాజిక భద్రతా పథకమని అలాంటి పథకాన్ని దశల వారీగా నిర్వీర్యం చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం పేదల జీవన హక్కుల పై నేరుగా దాడి చేస్తోందని తీవ్రంగా విమర్శించారు.

**మహాత్మా గాంధీ పేరును తొలగించడం రాజకీయ కక్ష సాధింపే**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు ఉండటం యాదృచ్ఛికం కాదని అది పేదల కోసం జరిగిన పోరాటాలకు ప్రతీకగా నిలిచిందని సీపీఐ(ఎం) నేతలు పేర్కొన్నారు. అలాంటి పేరును తొలగించడం అంటే గాంధీజీ ఆశయాలను తిరస్కరించడమే కాకుండా పేదల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోందని ఆరోపించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షసాధింపుతో తీసుకున్న ప్రజావ్యతిరేక నిర్ణయమని విమర్శించారు.

**నిధుల కుదింపుతో పథకం కాగితాలకే పరిమితం**

కేంద్ర ప్రభుత్వం పథకానికి తగిన నిధులు కేటాయించకపోవడం వల్ల దేశవ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కాగితాలకే పరిమితం అవుతోందని సీపీఐ(ఎం) నేతలు తెలిపారు. పని దినాలు తగ్గిపోవడం, వేతనాల చెల్లింపుల్లో తీవ్రమైన జాప్యం, పెండింగ్ బిల్లులు పెరిగిపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి సంక్షోభం తీవ్రమవుతోందని అన్నారు.

**రాష్ట్రాల పై 40 శాతం భారం, సంఘ సమాఖ్య వ్యవస్థకు విరుద్ధం**

పథక వ్యయంలో 40 శాతం రాష్ట్రాలు భరించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం సంఘ సమాఖ్య వ్యవస్థపై దాడిగా సీపీఐ(ఎం) అభివర్ణించింది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాల పై అదనపు భారం మోపడం ద్వారా ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలన్నదే కేంద్ర ప్రభుత్వ అసలు ఉద్దేశమని ఆరోపించారు.

**పేదల ఉపాధి హక్కును హరించే ప్రయత్నాన్ని సీపీఐ(ఎం) అంగీకరించదు**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కోట్లాది గ్రామీణ పేదలకు కనీస ఉపాధి హక్కును కల్పించిందని, అలాంటి పథకాన్ని బలహీనపరిచే ఏ చర్యనైనా సీపీఐ(ఎం) పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తన ప్రజావ్యతిరేక నిర్ణయాలను వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**సీపీఐ(ఎం) డిమాండ్లు :** సీపీఐ(ఎం) పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని ఈ డిమాండ్లు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేసింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి, పథకానికి మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలి, పథకానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి నిధులు విడుదల చేయాలి, పని దినాలు పెంచి వేతనాలను సకాలంలో చెల్లించాలి, ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు పి.సాయి లక్ష్మి, ఆర్.లక్ష్మి, పి.బుజ్జి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి హేమలత, ఎం.మాధవ్ ఎం.నరేంద్ర, పి.చిన్న, పి.రమేష్ బాబు, డి.పార్థసారథి, శివ, వాసు, సిద్దు, రవి, సూరి, తదితరులు పాల్గొన్నారు...

# అంగన్‌వాడీ వ్యవస్థకు టెక్నాలజీ బలం -వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి – వెంకటగిరి

రాష్ట్రంలో అంగన్‌వాడీ వ్యవస్థను మరింత పటిష్టం చేసి చిన్నారులు, మహిళలకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణంలోని




పింజల.వీరయ్య కళ్యాణ మండపంలో శుక్రవారం అంగన్‌వాడీ వర్కర్లకు సెల్‌ఫోన్లు పంపిణీ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ వర్కర్లుకు ఒక్కోటి రూ.14 వేల విలువైన మొబైల్ ఫోన్లు అందిస్తున్నామని చెప్పారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.70 కోట్లు కేటాయించిందన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రభుత్వ ఆదేశాలు, సూచనలు క్షేత్రస్థాయిలో వెంటనే అమలయ్యేలా ఈ సెల్ ఫోన్లు దోహదపడతాయని వివరించారు. ఈ కార్యక్రమానికి చొరవ చూపిన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనేక ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని పూర్తి చేసి అవసరమైన మౌలిక వసతులు కల్పించడం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. చిన్నారులను సొంత బిడ్డల్లా చూసుకుంటూ సేవలందిస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు అభినందనీయులని పేర్కొన్నారు. వారి సేవలను గుర్తించిన ప్రభుత్వం వేతనాలను రూ.7 వేల నుంచి రూ.11,500కు పెంచిందని గుర్తు చేశారు. గిరిజనులు, దళిత పిల్లల సంక్షేమంపై అంగన్‌వాడీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి గిరిజన బిడ్డ తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి పౌష్టికాహారం పొందేలా చూడాలని అన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలోని నిరుపేద పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో మెరుగైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వారి అభ్యున్నతికి తాను కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నానన్నారు. ప్రజల ఆరోగ్యం పై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పేర్కొన్న ఆయన, వెంకటగిరిలో డయాలిసిస్ కేంద్రానికి అనుమతి మంజూరు చేసినందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ అధికారులు, వర్కర్లు, ఆయాలు, కూటమి నాయకులు పాల్గొన్నారు...


# విద్యార్థినిలకు బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

ప్రజా భూమి ప్రతినిధి నారాయణ వనం

మండల కేంద్రమైన నారాయణవనంలోని జిల్లా ఉన్నత బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు శుక్రవారం ఐసిడిఎస్ పిచ్చాటూర్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా డీసీపీఓ కృష్ణ మంజరి బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నారాయణవనం ఎస్సై



శ్రీనివాసులు మాట్లాడుతూ బాల్యవివాహాలు ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల పట్ల కలిగే అనార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని తెలిపారు. డి సిపిఓ కృష్ణ మంజూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బాల్యవివాహాలను అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందని, ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన హెల్ప్ లైన్ నెంబర్ ల ద్వారా వెంటనే సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఆరోగ్యం,పోషకాహారం ల గురించి వివరించారు. బాల్య వివాహాలపై ఎస్ఏ కాంపిటీషన్ నిర్వహించి డిక్షనరీలు, ప్రైజులు 6 మంది విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు, డిసిపిఓ కృష్ణ మంజరి, సిడిపిఓ సౌభాగ్యమ్మ, హెచ్ఎం శోభనదేవి, ఉపాధ్యాయులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# సముద్రపు నాచు వ్యవసాయము, అలంకరణ చేపల పెంపకం శిక్షణ కార్యక్రమం

## నిర్వహించిన ఏపీఎం గున్నయ్య

## పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు




ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

తిరుపతి జిల్లా చిట్టమూరు మండలంలోని స్త్రీ శక్తి భవనంలో మహిళా సాధికారతకు కొత్త అదికారులు తెరిచిన సామర్థ్యాభివృద్ధి కార్యక్రమం ఘనంగా జరిగింది.ఏపిఎం ఆధ్వర్యంలో జి.సి.ఎఫ్,ఈసిఆర్ఐసిసి ప్రాజెక్టు,ఎస్.ఈ.ఆర్.పి మరియు మత్స్యశాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో 100 మంది మహిళా లబ్ధిదారులు ఉత్సాహంగా పాల్గొని సముద్ర పచ్చిక,ఆర్నమెంటల్ ఫిషరీస్ రంగాల్లో ప్రాయోగిక శిక్షణ పొందారు.మహిళలకు ఆధునిక మత్స్య ఆధారిత జీవనోపాధులపై ప్రదర్శనలు, ఇంటరాక్టివ్ సెషన్లు,స్థిరమైన ఆదాయ వనరులుగా మత్స్య రంగం అవకాశాలను నిపుణులు వివరించడం,గ్రీన్ క్లైమేట్ ఫండ్ ప్రాజెక్టు ద్వారా నైపుణ్యాభివృద్ధి,సంస్థాగత మద్దతు బలోపేతం.మహిళా సాధికారతకు కొత్త దిశ ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా మహిళలు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకుని,సముదాయాధారిత జీవనోపాధుల్లో స్థిరమైన ఆదాయాన్ని సాధించే మార్గంలో ముందడుగు వేశారు.అతిథుల సందేశం మహిళలకు మత్స్య ఆధారిత జీవనోపాధులు స్థిరమైన ఆదాయ వనరుగా మారతాయి.గ్రీన్ క్లైమేట్ ఫండ్ ప్రాజెక్టు సమాజాన్ని బలోపేతం చేస్తోంది అని పాల్గొన్న అతిథులు పేర్కొన్నారు.గణపర్తి కిషోర్ నాయుడు టిడిపి మండల అధ్యక్షుడు,గుండుబోయిన కస్తూరయ్యా సొసైటీ అధ్యక్షుడు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. శోభన్ బాబు, ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు, డా. జస్వంత్, కె. రాజా రెడ్డి, బాను తేజ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, ఫిషరీస్ అధికారులు రఘు,బెన్నీ,వెలుగు సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో సర్వేయర్ మృతి

ప్రజాభూమిప్రతినిధి – నగరి



మండలంలోని ఎం.కొత్తూరు మార్గంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో టి.తులసీరామ్ (29) అనే విలేజ్ సర్వేయరు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు విజయపురం మండలం కాళికాపురం సచివాలయలో విలేజ్ సర్వేయర్‌గా ఉన్న తులసీరామ్ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించిన డీఎస్ఎస్ఎల్ఆర్ వీడియో కాన్ఫరేన్స్ మీటింగ్‌కు హాజరుకావడానికి నగరికి స్కూటర్‌పై వస్తుండగా దేశమ్మ దేవాలయం సమీపం ఎం.కొత్తూరు మార్గంలో ఎదురుగా వచ్చిన బొలేరో లోడ్ వాహనం ఢీకొనడంతో తీవ్రగాయాలపాలై సంఘటనా స్థలంలోనే మృతిచెందాడు. నగరి మున్సిపాలిటీ నగరిపేటకు చెందిన ఇతను ఇటీవల గుడుపల్లి మండలం చీకటిపల్లికి బదిలీ అయ్యాడు. ప్రస్తుతం డిప్యూటేషన్‌పై కాళికాపురం సచివాలయంలో పనిచేస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా వీడియో కాన్ఫరేన్స్‌కు హాజరుకావడానికి వస్తూ రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతిచెందాడు.

# నీటి వృథా..పాచి పట్టిన కొళాయిలతో శుభ్రత లోపం



## ఏపీ టూరిజం బస్టాండ్ పహిరి గోడ వద్ద దేవస్థానం నిర్లక్ష్యం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

దక్షిణ కాశీగా ఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుసంధానంగా ఉన్న ఏపీ టూరిజం బస్టాండ్ సమీపంలోని పహిరి గోడ ఆనుకొని ఏర్పాటు చేసిన తాగునీటి




కొళాయిలు ప్రస్తుతం తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. కొళాయిల నుంచి నిరంతరం నీరు వృథాగా పోతుండడమే కాకుండా వాటి చుట్టూ పాచి పట్టి అపరిశుభ్రంగా మారడం పట్ల యాత్రికులు, స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పట్టణంలో తాగునీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో ఇక్కడ ఏర్పాటు చేసిన తాగునీటి కొళాయిలు మరమ్మత్తుల లేకుండా నీరు వృథాగా కారుతూ ఉండటం దురదృష్టకరమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొళాయిల చుట్టూ పచ్చని పాచి, చెత్త పేరుకు పోవడంతో శుభ్రత పూర్తిగా లోపించిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి నిత్యం వేలాది మంది భక్తులు, ప్రయాణికులు వచ్చే ఈ ప్రాంతంలో ఇలాంటి అపరిశుభ్ర వాతావరణం ఏర్పడటం దేవస్థాన ప్రతిష్ఠకు భంగం కలిగించే అంశమని స్థానికులు అంటున్నారు. పాచి పట్టిన కొళాయిల వద్ద నీరు తాగడానికి ప్రజలు వెనుకాడుతున్నారని ఇది ఆరోగ్యపరమైన సమస్యలకు కూడా దారి తీసే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. మున్సిపల్ శాఖ అధికారులుగానీ, దేవస్థానం అధికారులుగానీ, ఇప్పటి వరకు స్పందించకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని యాత్రికులు విమర్శిస్తున్నారు. నీరు వృథా కాకుండా తక్షణమే కొళాయిలకు మరమ్మత్తులు చేయడంతో పాటు, పరిసర ప్రాంతాన్ని శుభ్రపరచి, పాచి తొలగించి పరిశుభ్రతను మెరుగుపరచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని లేకపోతే ప్రజా ఆందోళనకు సిద్ధంగా ఉన్నామని స్థానికులు హెచ్చరిస్తున్నారు...

# ప్రజా దర్బార్ ద్వారా ప్రతి సమస్యను పరిష్కరించుకుందాం

## ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి



ప్రజా దర్బార్ ద్వారా ప్రతి సమస్యను పరిష్కరించుకుందామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు శుక్రవారం ఉదయం నాగలాపురం ఎంపీడీవో కార్యాలయ ఆవరణ లో కోనేటి ఆదిమూలం నేతృత్వంలో ప్రజా దర్బార్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం ప్రజా దర్బార్ అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణాలతో పాటు మారుమూల గ్రామాల్లోని ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ప్రస్తుతం ఈ కార్యక్రమం ప్రతి మండల కేంద్రంలోనూ స్థానిక ఎమ్మెల్యేలు ద్వారా నిర్వహించి ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపుతున్నారన్నారు.ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఈ ప్రజా దర్బార్ ఘనత మంత్రి నారా లోకేష్ కే దక్కుతుందని ఎమ్మెల్యే ఆదిమూలం కొనియాడారు.అనంతరం ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే కు అందించారు. మొత్తం 147 అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే చిన్న సమస్యలను అక్కడే ఉన్న ఎంపీడీఓ, తహశీల్దారు, ఇతర శాఖలకు చెందిన అధికారుల ద్వారా తక్షణ పరిష్కార మార్గం చూపగా... పెద్ద సమస్యలను జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి వారం లోపల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే నిర్వహించిన ప్రజా దర్బార్ కు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని, అందులో భాగంగానే ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను అర్జీల ద్వారా అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, తహశీల్దారు, డిప్యూటీ ఎంపిడిఓ, డీ ఈ, మండలానికి చెందిన ఇతర శాఖల అధికారులు, అన్నీ శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఓటింగ్ విధానంపై అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా కోట మండలంలోని ఉత్తమ నెల్లూరు జడ్పీ హైస్కూల్లో పోలింగ్ విధానం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ నాగిరెడ్డి, మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు...

ప్రజాభూమి

జనరల్

శనివారం, డిసెంబరు 20, 2025






# మున్సిపల్ ఖాళీ వాణిజ్య గదులకు బహిరంగ వేలం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న వాణిజ్య సముదాయ గదులకు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున నేతృత్వంలో బహిరంగ వేలంపాటలు నిర్వహించారు. పట్టణంలోని ఇందిరాపార్క్, పాత బస్టాండ్, గ్రంథాలయ సముదాయాల్లో ఖాళీగా ఉన్న  గదులకు నిబంధన మేరకు వేలంపాటలు నిర్వహించారు.  మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ వేలం పాటలకు పలువురు వ్యాపారులు హాజరయ్యారు. రూ. 2 లక్షలు డిపాజిట్, రూ. 5 లక్షలు విలువైన సాల్వెన్సీ సమర్పించిన వ్యక్తులు మాత్రమే వేలం పాటల్లో పాల్గొనాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్ణయించిన ధర కంటే అధికంగా పలువురు వ్యాపారులు షాపులను దక్కించుకున్నారు. ఎస్టీలకు కేటాయించిన దుకాణాల కేటాయింపు పై ఎరుకుల సంఘం రాష్ట్ర నాయకులు కె.వి శంకరయ్య మున్సిపల్ కమిషనర్ తో వాగ్వాదానికి దిగారు. ఎస్టీలకు కేటాయించిన దుకాణాలకు వేలం ప్రకటించారని, వేలం తప్పనిసరిగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అయితే ఒకే ఒక్కరు వేలం పాటకు ఆసక్తి చూపడంతో మరోవైపు ఎస్సీ, ఎస్టీలకు కేటాయించే దుకాణాలను ఎస్సీ వెల్ఫేర్, ఎస్టీ వెల్ఫేర్ శాఖల నుంచి లబ్ధిదారుల జాబితా కలెక్టర్ కు వెళ్లి ఆమోదం మేరకు అక్కడి నుండి వస్తుందని, వారికి దుకాణాలు కేటాయించాలని మున్సిపల్ అధికారులు నిర్ణయించారు. దీంతో దుకాణాల వేలం పాట నిలిచిపోయింది. కొన్ని దుకాణాలను వ్యాపారులు పోటాపోటీగా వ్యవహరించి ఎక్కువ మొత్తానికి వేలంలో గదులను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి విజయభారతి,  ఆర్ఐ షావలి తదితరులు పాల్గొన్నారు.

## శింగనమల నియోజకవర్గం పరిధిలోని మండలాలను కరువు మండలాలుగా గుర్తించండి



### హెచ్ ఎల్ సి కెనాల్‌పై బ్రిడ్జీల నిర్మాణాలు చేపట్టండి

### భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గం అసెంబ్లీ x కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి

ప్రజాభూమి, పుట్లూరు

అనంతపురం జిల్లాలోని పుట్లూరు, నార్పల, యల్లనూరు, శింగనమల, బుక్కరాయసముద్రం మరియు గార్లదిన్నె మండలాలు చారిత్రాత్మకంగా వర్షాధారిత వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నాయి. ఈ ప్రాంతాల అభివృద్ధి మరియు ప్రజల జీవనోపాధికి హంపి లోటస్ కెనాల్ (హెచ్ ఎల్ సి) నీరు జీవనాడి వంటిది. అయితే, ఈ కెనాల్‌కు సంబంధించి రెండు ప్రధానమైన సమస్యలు ఉన్నాయి. హెచ్ ఎల్ సి కెనాల్‌పై సురక్షితమైన క్రాసింగ్ సౌకర్యాల (బ్రిడ్జిల) లోపం. ఈ మండలాలను అధికారికంగా 'కరువు మండలాలుగా గుర్తించక పోవడము. హెచ్ ఎల్ సి కెనాల్ ఈ మండలాల గుండా ప్రవహించి, చాలా గ్రామాలను వేరు చేస్తుంది. సరస్సు కాలువలపై సరిపడా బ్రిడ్జిలు లేకపోవడం వలన ఉదాహరణకు నార్పాల మండలములో గూగుడు గ్రామము దగ్గర డబుల్ రోడ్డుకు మరియు బొందలేడు గ్రామ సమీపంలో  సింగిల్ బ్రిడ్జిలు మాత్రమే ఉన్నాయి. మరియు పుట్లూరు మండలములో ఎంపీడీవో, ఎంఆర్ఓ ,అగ్రికల్చర్,ఆఫీస్ పోయె దారిలో మరియు కొమటికుంట్ల పోయె దారిలో ,నారాయణ రెడ్డి పల్లికి పోయె దారిలో ఉన్న బ్రిడ్జి లు నిర్మాణాలు చేపట్టాలి.ఈ ఆరు మండలాలు ప్రతి సంవత్సరమూ కరువు, అనిశ్చిత వర్షపాతం, నీటి కొరతతో పోరాడుతున్నాయి. అయినప్పటికీ, వీటిని ఇప్పటికీ అధికారికంగా 'కరువు  ప్రాంతా లు'గా పూర్తి స్థాయిలో గుర్తించలేదు. కరువు నివారణ, నీటి పరిరక్షణ, వ్యవసాయ అభివృద్ధి కార్యక్ర మాలు ఈ మండలాలకు సరిపడా కేటాయింపులు లేదా ప్రాధాన్యత లభించడం లేదు. రైతలకు బ్యాంకు రుణాల మాఫీ, ప్రీమియం సబ్సిడీ, బీమా ప్రయోజనాలు వంటి వివిధ రాయితీ లు మరియు సహాయాలు  కరువు మండలాలకు మాత్రమే వర్తిస్తాయి.కావున ఈ మండలాల్లో హెచ్ సి ఎల్ సి కెనాల్ మీద బ్రిడ్జిల నిర్మాణాలు,కరువు మండలాలుగా అధికారికంగా గుర్తించేలా స్థానిక ఎంఎల్ఏ బండారు శ్రావణి శ్రీ  ప్రయత్నము చేయాలని  బీజేపీ నాయకులు కోరడం జరుగుతున్నది.

## మహిళల సంరక్షణే పోలీసుల ధ్యేయం

- డీఎస్పీ మురళీ నాయక్

- సైబర్ క్రైమ్, అసాంఘిక కార్యకలాపాలపై అవగాహన

ప్రజాభూమి, వేంపల్లె

మహిళల బద్రత, సంరక్షణే పోలీసుల ధ్యేయమని పులివెందుల డిఎస్పీ బి.మురళీ నాయక్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక క్రిస్టియన్ కాలనీలో మహిళా బద్రత, సైబర్ క్రైమ్, తదితర అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వివిధ చట్టాలపై అవగాహన కలిగిండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, జూదానికీ దూరంగా మెలగాలని సూచనలు చేశారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇతరులకు వీటిపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ టి.నరసింహులు, తిరుపాల్ నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లాలో ఆర్బిఎస్కె పాఠశాల, అంగన్‌వాడీ పిల్లల ఆరోగ్య స్క్రీనింగ్

ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి



వైద్యంకేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం కలిసి సమిష్టిగా అమలు చేస్తున్న రాష్ట్ర బాల స్వాస్థ్య కార్యక్రమం  ఆర్బిఎస్కె క్రింద 2025–26 విద్యాసంవత్సరానికి సంబంధించి తిరుపతి జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలలో పిల్లల ఆరోగ్య స్క్రీనింగ్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు సంవత్సరానికి రెండు సార్లు పాఠశాలలలో పిల్లలకు ఒకసారి ఆరోగ్య స్క్రీనింగ్ నిర్వహించబడుతోంది. తిరుపతి జిల్లాలో మొత్తం 1,58,597 అంగన్‌వాడీ పిల్లలకు గాను 1,58,181 మందికి (99.74%), స్క్రీనింగ్ పూర్తయింది. పాఠశాలలలో 1,72,430 మంది పిల్లలకు గాను 1,32,332 మందికి (77%) ఆరోగ్య స్క్రీనింగ్ పూర్తయింది. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో మొత్తం 2491 అంగన్‌వాడీ కేంద్రాలు. 2315 పాఠశాలలు కవర్ చేయబడ్డాయి. ఈ ఆరోగ్య స్క్రీనింగ్ కార్యక్రమంలో జిల్లాలోని 416 మంది ఎమ్ఎల్హెచ్పిఎ స్ (సిహెచ్ఓలు, 767 మంది ఎఎన్ఎమ్ లు చురుకుగా పాల్గొన్నారు. ప్రాథమిక స్క్రీనింగ్ అనంతరం 41673 మంది పిల్లలు అనుమానిత కేసులుగా గుర్తించబడ్డారు. వీరిని సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పిహెచ్సి) వైద్యాధికారులు సంచార చికిత్స కార్యక్రమం (ఎస్సిపి) సమయంలో మధ్యాహ్నం పరిశీలించి, ఖచ్చితమైన నిర్ధారణ చేస్తు చికిత్స అందిస్తున్నారు. స్క్రీనింగ్ విధానం పట్టణ ప్రాంతాలలో ఎఎన్ఎమ్ లు ద్వారా, గ్రామీణ ప్రాంతాలలో ఎమ్ఎల్హెచ్పిఎస్(సిహెచ్ఓలు) / ఎఎన్ఎమ్ లు ద్వారా ప్రాథమిక స్క్రీనింగ్ నిర్వహించబడుతుంది. ఎఎన్ఎమ్ / సిహెచ్ ఓ గుర్తించిన అనుమానిత కేసులను సంబంధిత వైద్యాధికారులు పిహెచ్సిలో & ఎస్సిపి సమయంలో పరిశీలిస్తారు. వైద్యాధికారి ద్వారా 4డిలు (జన్మ లోపాలు, పోషకాలు / విటమిన్లు వంటి కొరతలు, వ్యాధులు, ఎదుగుదల లోపాలు & వికలాంగతలు)నిర్ధారణ అనంతరం, పిల్లల పరిస్థితిని బట్టి పిహెచ్సి,, ఏరియా ఆసుపత్రి (ఎహెచ్), జిల్లా ఆసుపత్రి (డిహెచ్) లేదా తృతీయ స్థాయి ఆసుపత్రులకు (టిహెచ్)  జిల్లా బాలల స్వాస్థ్య చికిత్స కేంద్రం రిఫర్ చేయబడతారు.బాల ఆరోగ్య రవాణా వాహన సేవ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బాల ఆరోగ్య రవాణా వాహన సేవ గత 10 నెలలుగా తిరుపతి జిల్లాలో విజయవంతంగా అమలులో ఉంది. నిపుణుల చికిత్స కోసం ఫీల్డ్ స్థాయి నుంచి పై స్థాయి కేంద్రాలకు ఇప్పటివరకు 754 మంది పిల్లలు ఈ ఉచిత రవాణా సేవ ద్వారా లబ్ధి పొందారు. పాఠశాల ఆరోగ్య కార్డులు అంగన్‌వాడీ, పాఠశాల పిల్లల ఆరోగ్య వివరాలను భౌతికంగా నమోదు చేసేందుకు ఇటీవల పాఠశాల ఆరోగ్య కార్డులు అందించబడినట్లు తెలిపారు. ఈ కార్డులు ఐదు సంవత్సరాల పాటు ఉపయోగించుకునేలా ఉండగా, ఫీల్డ్ స్థాయి సిబ్బంది ద్వారా పిల్లల ఆరోగ్య వివరాలు ఇందులో నమోదు చేయబడతాయి. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వి. బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఆర్బిఎస్కె సేవలు, బాల ఆరోగ్య రవాణా వాహన సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ పిల్లలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించాలి. ఇది భారత ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలిపారు.

# సీఎం సహాయనిది పేదలకు వరం లాంటిది



ప్రజాభూమి, పులివెందుల

సీఎం సహాయ నిధి పేదల కుటుంబాలకు వరం లాంటిదని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ పేర్కొన్నారు. పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆఫ్రిజా అను మహిళ అనారోగ్యం సంబంధించి వారి కుటుంబ సభ్యులైన కొమ్మది షరీఫ్ అయినటువంటి లబ్ధిదారులకు ఐదు లక్షల 70 వేల రూపాయల చెక్కును మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎం సహాయనిధికి తోడ్పడిన నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డికి, వేంపల్లి మండల పరిశీలకుడు రఘునాథ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్, మాబు షరీఫ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తా

## స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధం

### పులివెందుల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు విజయ



ప్రజాభూమి,పులివెందుల

పులివెందులలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నాయకులతో , కార్యకర్తలను సమన్వయపరచుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని,పులివెందులలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని పులివెందుల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు విజయ పేర్కొన్నా రు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల రాష్ట్ర పిసిసి అధ్యక్షు రాలు షర్మిల ఆదేశాల మేరకు పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ధ్రువ కుమార్ రెడ్డి ఆలోచనల మేరకుస్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామ న్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని,నాయకులు ప్రజలకుఎప్పటికీ  అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు వెళ్తామ న్నారు.స్థానిక సంస్థల ఎన్నికల కోసం నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్య స్థాపనే కాంగ్రెస్ లక్ష్యమని కృషి చేస్తామని తెలిపారు.

# రేపు మాజీ సీఎం వైఎస్ జగన్  పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### - జడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి



ప్రజాభూమి, చక్రాయపేట

ఈ నెల 21 వ తేదీన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలని చక్రాయపేట మండలం లోని 16  గ్రామ పంచాయతీ ల గ్రామ అనుబంధ కమిటీలకు పిలుపు నిచ్చారు. రేపటి రోజున జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ లు గ్రామ అనుబంధ కమిటీలు ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, అనాధ శరణాలయాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం, మొక్కలు నాటడం, పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో తీసుకువచ్చిన మార్పులను గుర్తు చేసుకుంటూ, ఆయన ఆశయాలకు అనుగుణంగా సేవాభావంతో కార్యక్రమాలు జరపాలని  పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా పార్టీ శ్రేణుల్లో ఐక్యత పెరుగుతుందని, ప్రజల్లో మంచి సందేశం వెళ్తుందని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు చక్రాయపేట మండలం వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# కరాటే పోటీలలో విజేతలకు అభినందనలు

ప్రజాభూమి ప్రతినిధి - కోట



పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో గత ఆదివారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ మెమోరియల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నేషనల్ స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన శ్రీ విద్యా వికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారు. నేషనల్ స్థాయి కరాటే పోటీలలో శుక్రవారం శ్రీ విద్యా వికాస్ పాఠశాల ఆవరణలో విద్యా వికాస్ పాఠశాల యాజమాన్య సిబ్బంది, మాస్టర్ హరి, పాఠశాల విద్యార్థులు సిబ్బంది సమక్షంలో గెలుపొందిన విద్యార్థులకు ట్రోఫీలతో బహుమతులను అందించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం.శివ సత్యనారాయణ, బి.మధుసూదన్ రావు, మల్లి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఓటింగ్ విధానం పై అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి - కోట



తిరుపతి జిల్లా కోట మండలంలోని ఉత్తమ నెల్లూరు జడ్పీ హైస్కూల్లో పోలింగ్ విధానం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ నాగిరెడ్డి, మరియు  పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



# నేటితరం వ్యాపారులకు ఆదర్శం శ్రీరాం సుబ్బారావు

## స్టార్ ఆఫ్ ఏపీ 20 25 అవార్డు గ్రహీత శ్రీరాం సుబ్బారావు అభినందన సభలో వక్తల ప్రశంసలు

జగ్గయ్యపేట,ప్రజాభూమి ప్రతినిధి

వ్యాపారం లో నైతిక విలువలు పాటిస్తూ ఖాతాదా రుల విశ్వాసం పొంది, వారికి అత్యుత్తమ సేవలు అందించి 75 సంవత్సరాలు పైబడి బంగారు వ్యాపార రంగంలో అగ్రస్థానంలో నిలిచిన మాజీ మున్సిపల్ చైర్మన్ , విద్యా వేత్త, శ్రీరాం సుబ్బారావు నేటి  తరం వ్యాపారులకు ఆదర్శంగా నిలిచారని పలువురు వర్తక , వాణిజ్య వ్యాపార ప్రముఖులు,  వక్తలు కొనియాడారు. స్టార్ ఆఫ్ ఏపీ 2025 పురస్కారాన్ని అందుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్, శ్రీరాం అమ్మాణి  కళాశాల సెక్రటరీ , శ్రీరాం సుబ్బారావు, సూర్యకాంతం దంపతులను జగ్గయ్యపేట వెండి బంగారు, రాళ్ల, నగల, వర్తక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి అభినందన సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొర్రా మల్లేశ్వరరావు, కార్య దర్శి గొల్లపూడి వెంకటకృష్ణారావు, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, యునైటెడ్ ఎగ్జిబిషన్ ఆర్గనైజర్ సత్యసాయి చైతన్య, నియోజకవర్గ టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం చినబాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, షరాబు వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి కొంకిమళ్ళ మల్లికార్జునరావు, రాష్ట్ర నాయకులు మహంకాళి శ్రీనివాసరావు తదితరులు శ్రీరాం సుబ్బారావు, సూర్యకాంతం దంపతులను అభినందించి ఆత్మీయ సత్కారం నిర్వహించారు . ఈ సందర్భంగాశ్రీరాం సుబ్బారావు, సూర్యకాంతం దంపతులను ఇంటి వద్ద నుంచి పూల జల్లులతో కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం వరకు తీసుకొని వచ్చి 75 కేజీల కేక్ ను కట్ చేయించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శ్రీ రాం చిన్న జయరాముడు,  విశ్వనాథం సోదరులు జగ్గయ్యపేట బంగారపు వ్యాపారాన్ని రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని, అదే సాంప్రదాయాన్ని విలువలను పాటిస్తూ శ్రీరాం సుబ్బారావు వ్యాపారాన్ని మరింత విస్తరింప చేశారని సుదీర్ఘకాలం నేటితర అభిరుచులకు అనుగుణంగా వ్యాపారాన్ని అదే అగ్రస్థానంలో కొనసాగించటం సాధారణ విషయం కాదని ప్రశంసించారు. ఈ సన్మాన కార్యక్రమానికి జగ్గయ్యపేట జగ్గయ్యపేట జేఆర్సి విద్యాసంస్థలు,  అమ్మాణి కళాశాల, విశ్వభారతి డిగ్రీ కళాశాల, స్కిల్ వోకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రతినిధులు,  జగ్గయ్యపేట కిరాణా మర్చంట్స్ అసోసియేషన్, ఐరన్ మర్చంట్ అసోసియేషన్, ఫాన్సీ మర్చంట్ అసోసియేషన్, క్లాత్ మర్చంట్ అసోసియేషన్, స్వర్ణకార వర్తక సంఘ అసోసియేషన్స్  ప్రతి నిధులు హాజరై శ్రీరామ్ సుబ్బారావు దంపతులను సత్కరించారు. నమ్మకాన్ని విశ్వాసాన్ని కలిగించడమే కాదు నిలబెట్టుకోవడమే కష్టం  శ్రీరామ్ సుబ్బారావుఏ రంగంలోనైనా వినియోగదారులు ఖాతాదారులు ప్రజలు తో నమ్మకాన్ని విశ్వాసాన్ని పొందడం కంటే కొనసాగించడమే చాలా కష్టమని శ్రీ రాం సుబ్బారావు అన్నారు. తనకు జరిగిన సన్మాన సందర్భంగా మాట్లాడుతూవ్యాపారంలో పోటీని ఉంటుందని, నమ్మి వచ్చే ఖాతాదారుల నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లో కోల్పోవద్దని తన తండ్రి ఇచ్చిన మాటను తూచా తప్పకుండా పాటిస్తూ వచ్చానని శ్రీరాం సుబ్బా రావు చెప్పారు.  నాణ్యత, మన్నిక లతోపాటు ఖాతాదారుల నమ్మకాన్ని ఇప్పటికీ కొనసాగిస్తు న్నానని చెప్పారు. తమకే స్థాయి కల్పించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని, సమాజం రుణం తీర్చుకునేందుకు ఎప్పుడు సిద్ధంగానే ఉంటానని చెప్పారు. తన తర్వాత కూడా ఇదే విలువలు కొనసాగించాలని తన కుమార్తెకు సూచించానని చెప్పారు. తన పట్ల ఎంత అభిమానాన్ని చెబుతున్న తోటి వ్యాపారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జగ్గయ్యపేట వ్యాపార వాణిజ్య ప్రముఖులు పలువురు నేతలుపాల్గొన్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001,  Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh.  Editor :  A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641,  Cell: 9502116677

ప్రజాభూమి
జనరల్ 13
శనివారం 20, డిసెంబర్ 2025

# పోలవరం జిల్లాలో పోలవరం ఆదివాసి ప్రాంతాన్ని చేర్చాలి

## డిసెంబర్ 22న జరిగే పోలవరం ఏజెన్సీ బందును జయప్రదం చేయండి

ప్రజాభూమి ప్రతినిధి-కుకునూరు

పోలవరం జిల్లాలో పోలవరం ఆదివాసి ప్రాంతాన్ని చేర్చాలని డిసెంబర్ 22న జరిగే పోలవరం ఏజెన్సీ బందును జయప్రదం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి పట్ల లక్ష్మయ్య పిలుపునిచ్చారు గురువారం నాడు స్థానిక సుందరయ్య భవనం ప్రజాసంఘాల కార్యాలయంలో కె ఆనంద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముందుగా కర పత్రాలు విడుదల చేసిన అనంతరం లక్ష్మయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిల్లాల పునర్ విభజన లో భాగంగా ప్రకటించిన పోలవరం జిల్లా ఏలూరు ఏజెన్సీ ప్రజల్ని నిరాశపరిచిందని పోలవరం జిల్లాలో పోలవరం లేకపోవడం నేతి బీరకాయలో నెయ్యి లేనట్లే ఉందని విమర్శించారు పోలవరం నిర్వాసిత ప్రాంతాన్ని ఒక జిల్లాగా ప్రకటిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని ఉల్లంఘించినట్లు అయ్యింది పోలవరం జాతీయ ప్రాజెక్టు పూర్తి కావాలంటే నిర్వాసితులకు పునరావాసం పూర్తిస్థాయిలో కల్పించాలి అందుకు నిర్వాసిత ప్రాంతం పునరావాసం కల్పించే ప్రాంతం ఒకే కార్యనిర్వాహక ప్రాంతంగా ఉంటే సమన్వయానికి కార్యచరణ అమలకు పూర్తిస్థాయిలో వీలు ఉంటుందని అన్నారు రంపచోడవరం పోలవరం నియోజకవర్గాలు రెండు ఎస్టీ నియోజకవర్గాలు కాబట్టి పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గంలోని పోలవరం జీనుగుపల్లి బుట్టాయిగూడెం కుకునూరు ఏలూరుపాడు షెడ్యూల్ మండలాలు మరియు టీ నర్సాపురం 18 కొయ్యలగూడెం 7 గోపాలపురం 3 జంగారెడ్డిగూడెం ఒకటి గిరిజన గ్రామాలను చేర్చాలి అని డిమాండ్ చేశారు.



ప్రభుత్వం పోలవరం జిల్లాలో పోలవరం ఆదివాసి ప్రాంతాన్ని చేర్చే లా చర్యలు తీసుకునేందుకు 2025 డిసెంబర్ 22న జరిగే పోలవరం ఏజెన్సీ ప్రాంత బంద్ ను నిర్వహించాలని పోలవరం జిల్లా సాధన కమిటీ పిలుపునిచ్చినట్లు తెలిపారు డిసెంబర్ 22వ తేదీన జరగనున్న ఏజెన్సీ బందులో ఆదివాసి నిర్వాసితులు ఏజెన్సీ అభివ ృద్ధిని కోరుకునేవారు అంతా పాల్గొని జయప్రదం చేయాలని లక్ష్మయ్య పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్రంశెట్టి నాగేంద్రరావు సిపిఎం మండల కార్యదర్శి ఎర్నం సాయికిరణ్ గిరిజన సంఘం నాయకులు నాగేంద్ర వాసు వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి
-ఎమ్మెల్యే ఆనందరావు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

కూటమి పాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం క ృషి చేస్తోందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల లో భాగంగా అమలాపురంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని ఆనందరావు క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి వినతులు ఎమ్మెల్యే స్వీకరించారు. 540 వినతులు వచ్చినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, అమలాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు నేతాజీ, అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు,పెచ్చెట్టి విజయలక్ష్మి,కర్రి రామస్వామి, దిన్న బాబు, పచ్చిమాల ఏడుకొండలు, దేవరపల్లి వీరేష్ కుమార్, మాడ మాధవి, అబ్బాయి వెంకన్న, మాకిరెడ్డి పూరిమ,గెల్లా మీనా కుమారి, బొర్రా ఈశ్వరరావు, పెద్దిరెడ్డి రాము మరియు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఆదికవి నన్నయ్య యూనివర్సిటీలో నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి లోకేష్



ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

ఆర్ట్స్ కాలేజీలో కార్యక్రమం అనంతరం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రాజమండ్రిలోని ఆదికవి నన్నయ్య యూనివర్సిటీని సందర్శించారు. యూనివర్సిటీలో రూ.34 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన మూడు భవనాలను లాంఛనగా ప్రారంభించారు. ముందుగా యూనివర్సిటీ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంజీరా బ్లాక్ పేరుతో నూతనంగా నిర్మించిన ఎగ్జామినేషన్ బిల్డింగ్, గౌతమి బ్లాక్ పేరుతో నిర్మించిన కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, ఇంద్రావతి బ్లాక్ పేరుతో నిర్మించిన స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్ మెంట్ స్టడీస్ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కళాశాల విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, జేసీ వై.మేఘా స్వరూప్, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఎస్.ప్రసన్న శ్రీ, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ కామర్స్ విభాగం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.జ్యోతిర్మయి, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ప్రిన్సిపల్ డాక్టర్ పి.విజయ నిర్మల, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ ఇంజనీరింగ్ విభాగం ప్రిన్సిపల్ డాక్టర్ పి.వెంకటేశ్వర రావు, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ ఎడ్యుకేషన్ విభాగం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళల సొమ్ము స్వాహా కేసులో

## అధికారుల పాత్ర పై విచారణ చేయించాలి

### ఈ పోరాటానికి 13 ఏళ్లు.....

బుట్టాయగూడెం

ఇది గత 13 ఏళ్లుగా సమస్య పరిష్కారం కోరుతూ ఒక వ్యక్తి చేస్తున్న పోరాటం.... పోలవరం మండల సమాఖ్యలో 2011-12సం. లో 95 మంది గిరిజన మహిళల లబ్ధిదారులకు చేరవలసిన రూ. 3.5 లక్షలు కొంద రు స్వాహా చేశారని, విచారణ చేసిన అప్పటి కోట రామచంద్రపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, పశ్చిమగోదావరి జిల్లా గ్రామీణ అభివ ృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పాత్ర పై విచారణ చేయాలని ఆప్తమిత్ర స్వఛ్ఛేద సేవా సంస్థ డైరెక్టర్ ముచ్చిక రంజిత్ కుమార్ శుక్రవారం ఐటీడీఏ పీవో కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ దొర మాట్లాడుతూ డ్వాక్రా మహిళల నిధుల స్వాహా పై విచారణ చేసిన అప్పటి ప్రాజెక్టు అధికారి 19 -12 -2012న ధ్రువీకరించారని, అప్పటి జిల్లా గ్రామీణాభివ ృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్



30- 11- 2013 వ తేదీన స్వాహా చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టారని చెప్పారు. బాధిత మహిళలు అనేకమార్లు తమకు న్యాయం చేయాలని కోరారని చెప్పారు. ఈ క్రమంలో 27- 8 -2014 న రంజిత్ కుమార్ ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్షను కూడా చేపట్టినట్లు వివరించారు. కానీ న్యాయస్థానానికి అధికారులు సరైన ఆధారాలు సమర్పించకపోవడంతో ఇటీవల కాలంలో కేసును కొట్టేసినట్లు చెప్పారు. నష్టపోయిన 95 మంది లబ్ధిదారులు స్వయంగా ఇచ్చిన స్టేట్మెంట్లను కోర్టుకు సమర్పించడంలో ఎందుకు విఫలమయ్యారని ప్రశ్నించారు.

సంఘటనపై విచారణ చేసిన అధికారులు తరువాత కాలంలో న్యాయస్థానంలో వ్యవహరించిన తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధిత మహిళలకు న్యాయం జరిగే విధంగా అధికారుల పాత్ర పై విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు సేవలు అందించడంలో కొంతమంది అధికారుల తీరులో మార్పు రావాలని కోరుతూ రంజిత్ కుమార్ స్వీట్లు పంచిపెట్టారు.

## నర్సాపురం కూటమి పార్టీలలో అనైక్యత

### జనసేన, టిడిపి నేతల వేర్వేరు ప్రజా సమస్యల పరిష్కార వేదికలు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

నరసాపురం నియోజకవర్గంలో కూటమి పార్టీలలో అనైక్యత కనిపిస్తోంది. దీనికి కారణం టిడిపి, జనసేన పార్టీలు వేరువేరుగా ప్రజా సమస్యల పరిష్కారం వేదికలు నిర్వహించడమేనని పలువురు అంటున్నారు. ఇటీవల కాలం లో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు నేత ృత్వంలో ప్రజా సమస్యల వేదిక నిర్వహించారు. ఇప్పుడు జనసేన పార్టీ నేత, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అయిన బొమ్మిడి నాయకర్ నేతృతంలో ఈనెల 19న ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించ ఉన్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అదే విధంగా టీడీపీ ఇంచార్జ్ రామరాజు నేత్రుత్వం లో గ్రీవెన్స్ సెల్ నిర్వహించడం.దీనిబట్టి చూస్తుంటే కూటమి ప్రభుత్వ భాగస్వామ్య పార్టీలు టిడిపి, జనసేన మధ్య సఖ్యత చెడింద అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విధంగా ఎవరికి వారే ప్రజా సమస్యల





పరిష్కార వేదికలు నిర్వహించడం అధిష్టానంకు తెలిసి చేస్తున్నారా లేదా అనేది చర్చనీయాంశంగా మారింది. ఇలా చేయడం వల్ల ఆధిపత్య పోరు కూడా కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికే మాజీ టీడీపీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు కు, ప్రస్తుత నరసాపురం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తురి రామరాజుకు పొత్తులు లేవనే విషయం తెలిసిందే. అసలే టిడిపిలో గ్రూపు విభేదాలుతో సతమతం అవుతూ ఉన్న నేపథ్యంలో మళ్లీ జనసేన పార్టీతో కూడా సఖ్యత లేకుండా పోతుందని మరి కొందరు టిడిపి నాయకులు వ్యాఖ్యానించడం గమనార్హం. ఇదే పరిస్థితి నరసాపురం నియోజకవర్గంలో కొనసాగితే రాబోయే కాలంలో వైఎస్ఆర్సిపి కే అవకాశం ఇచ్చినట్లు అవుతుందని మరికొందరు వ్యాఖ్యానిస్తూ ఉన్నారు. ఈ పరిస్థితిని పార్టీలో అధినేతలు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సీఎం చంద్రబాబు నాయుడు కలసి పరిష్కరిస్తారా లేక అదే విధంగా వదిలేస్తారా అనేది వేచి చూడాల్సిందే మరి.

## నేటి డిప్యూటీ సీఎం పర్యటనను విజయవంతం చేద్దాం

- కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజానీకానికి మంత్రి కందుల దుర్గేష్ పిలుపు
- అధికారులు, కూటమి నాయకులతో కలిసి సభాస్థలి వద్ద శంకుస్థాపన ఏర్పాట్లు, హెలిప్యాడ్ ను పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

నిడదవోలు నియోజకవర్గానికి తొలిసారి విచ్చేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేద్దామని మంత్రి కందుల దుర్గేష్ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం నుండి సభాస్థలి వద్దే ఉండి




స్కిల్ డెవలప్ మెంట్ చైర్మన్ బూరుగు పల్లి శేషారావు, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, పెరవలి ఎమ్మార్వో, అధికారులతో కలిసి శంకుస్థాపన ఏర్పాట్లను పర్యవేక్షించారు. పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్ మెంట్ కమిషనర్ ఎం. క ృష్ణ తేజతో ఏర్పాట్లపై చర్చించారు. దగ్గరుండి హెలిప్యాడ్ ను పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశమున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామన్నారు.

## ప్రమాద బాధితులకు సాయం చేస్తే ప్రభుత్వ రివార్డు 25 వేలు

### హర్షం వ్యక్తం చేసిన టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వెంటనే స్పందించి బాధితులను ఆసుపత్రి కి తరలించి ప్రాణాలను కాపాడే వారిని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాద బాధితులను అత్యవసర పరిస్థి తుల్లో ప్రాణాలు కాపాడి గోల్డెన్ అవర్లో ఆసు పత్రి తీసుకెళ్లే వార్ని (రాహ్ వీర్ హీరో ఆఫ్ ది రోడ్ గా) గుర్తించి రూ 25వేలు బహుమతిగా కేంద్రం ఇస్తుందన్నారు. రహదారులపై ప్రమాదాలు జరిగినప్పుడు భాదితులను కాపాడడానికి చాలామంది సంకోచిస్తుంటారన్నారు. పోలీసులు కోర్టుల చుట్టూ తిరగాలని మంచికి పోతే చెడు వస్తుందని అను కుంటారని చెప్పారు. అటువంటిది ఏమిలేకుండా సహాయం



చేసిన వారికి పోలీసులు లీగల్ భయాలు లేకుండా రాగుడ్ సమారిటన్ స్కీం తెచ్చిందని పేర్కొన్నారు. సకాలంలో సాయం అందిస్తే ఏటా దాదాపు 50 వేలమందిన ప్రాణాలు కాపాడు వచ్చని తెలిపారు. భాదితులకు ఏడు రోజులకు చికిత్సకు 1.5 లక్షల రూపాయలు వైద్య ఖర్చులకు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లం రాజు తెలిపారు.

### పోలవరం నియోజకవర్గంలో టిడిపి కార్యాలయంలో గ్రీవెన్స్.



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఈ గ్రీవెన్స్ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుండి ప్రజలు పాల్గొని, తమ సమస్యలపై అందించారు. ఈ క్రమంలో టి. నర్సాపురం కు చెందిన తోట లక్ష్మీనారాయణ, తదితరులు మండలంలోని సాలిగూడెం నుండి మధ్యాహ్నం వారి గూడెం వరకు ఐదు కిలోమీటర్ల రహదారిని నిర్మించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. తిరుమల దేవి పేట పంచాయతీ నుండి మధ్యాహ్నపు వారి గూడెంను కోరుతూ అర్జి పెట్టుకున్నారు. అదేవిధంగా పుట్రేపు, రుద్రకోట, కృషాపురం, తదితర పంచాయతీలు ఏర్పాటుకు ప్రజలు వినతులు అందించారు. వివిధ మండలాల నుండి మరికొందరు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలపై వినతులు అందించారు. గ్రీవెన్స్ కార్యక్రమానికి అందిన వినతులను పరిశీలించి, పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిసిసి డైరెక్టర్ ఎం కన్నపు రాజు, కలగర రామచంద్రరావు, సోషల్ మీడియా కన్వీనర్ మనెల్లి బాలు, తదితరులు పాల్గొన్నారు.

### శోభనగిరిలో ధనుర్మాస చతుర్థ పాశురోత్సవ వైభవం

ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఆగిరిపల్లి పరిధిలోని ప్రసిద్ధ శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి క్షేత్రంలో ధనుర్మాస పూజా మహోత్సవాలలో భాగంగా శుక్రవారం చతుర్థ పాశురం సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.శోభనగిరి గట్టుపై విరాజిల్లుచున్న స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దిగువ సన్నిధి లో స్వామివారికి, పరివార దేవతలకు ఉదయం బ్రహ్మ ముహూర్తంలో సుప్రభాత సేవ, స్నపనాభిషేకం, నిత్య హెూమం, తిరుప్పావై పాశుర పారాయణం, అష్టోత్తర శతనామావళి వంటి శాస్త్రోక్త పూజలు నిర్వహించారు.



అనం తరం ఆలయ అర్చకులు వేదాంతం శేషుబాబు, అనంత కృషాచార్యులచే నీరాజన సేవ, మంత్రపుష్పం, తీర్థ గోషి' నిర్వహించి, భక్తులకు స్వామివారి కృపా ప్రసాదం వినియోగం చేశారు.ఈ ధనుర్మాస చతుర్థ పాశురోత్సవ పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి దివ్య దర్శనంతో పులకించిపోయారని ఆలయ కార్యనిర్వహణాధికారి సిహెచ్ సాయి తెలిపారు.

### వినియోగదారుల వారోత్సవాల్లో మండల స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



ప్రజా భూమి ప్రతినిధి -ఆగిరిపల్లి

వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు.వక్తృత్వ పోటీల్లో ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పల్లవి, శోభనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని హేమశ్రీ ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు అర్హత పొందారు.అదేవిధంగా వ్యాసరచన పోటీల్లో ఈదులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కిక్, ధరణి ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థులను మండల విద్యాశాఖాధికారులు అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి కో-ఆర్డినేటర్గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈదులగూడెం ప్రధానోపాధ్యాయులు టి.ప్రసాద్ వ్యవహరించారు.

### స్వచ్ఛఆంధ్ర ద్వారా గ్రామ పంచాయతీలకు ఆటోలు మంజూరు
-కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు గ్రామ పంచాయతీలను తడి పొడి చెత్త సేకరణ కొరకు 8 ఎలక్ట్రికల్ ఆటోలను మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం ఆటోలను స్థానిక లెక్టరేట్ నందు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులకు ఆయన



చేతుల మీదుగా పంపిణీ చేసి అప్పగిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క ఆటో సుమారుగా రూ.3.30 లక్షల అంచనా వ్యయంతో కొనుగోలు చేసి పంచాయతీలకు చెత్త సేకరణ నిమిత్తం సరఫరా చేశార న్నారు. అయినవిల్లి మండలం సానిపల్లి లంక, అమలాపురం మండలం భట్నవిల్లి, ముమ్మిడి వరం మండలం అన్నంపల్లి మల్కిపురం మండలం మల్కిపురం, రామచం ద్రపురం మండలం ఉండూరు, మండపేట మండలం వై సీతానగరం ఆత్రేయపురం మండలం పేరవరం, అంబాజీపేట మండలం జి అగ్రహారం పంచాయతీలకు అంద జేసినట్లు తెలిపారు , ఈ కార్యక్రమంలో డిపిఓ డి ,శాంత లక్ష్మి ,డి ఎల్ పి ఓ ,పి బొజిరాజు ,డిప్యూటీ ఎంపీడీవో టీడీ ఏ శాస్త్రి,సూరపరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్ 14

శనివారం 20, డిసెంబర్ 2025


## ఏలేశ్వరం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యుత్ పొదుపు వార్షికోత్సవం..

### విద్యార్థులకి వ్యాస రచన పోటీలు..
### బహుమతులు ప్రదానం చేసిన ఏ ఈ గోదావరి సూర్యనారాయణ..



ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ప్రతి సంవత్సరం డిసెంబర్ 14 వ తేది నుంచి 20వ తేదీ వరకు జరిగే ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఏలేశ్వరం మండల విద్యుత్ శాఖ అధికారులు స్థానిక జడ్పీ బాలికొన్నత పాఠశాలలో విద్యుత్ పొదుపు వారోత్సవం నిర్వహించడం శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థినిలకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలను విద్యుత్తు పొదుపు పై నిర్వహించి వారిలో విజేతలకు బహుమతులు అందజేసారు . ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మండల ఏ.ఈ గోదావరి సూర్యనారాయణ జే.ఈ శివకోటి లోవరాజు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక తవ్వకాలకు ప్రజాభిప్రాయ సేకరణ




ప్రజాభూమి ప్రతినిధి–తాళ్ళపూడి

తాళ్లపూడి మండలం ప్రక్కిలంక పరిధి లోకి వచ్చే లంక భూములు లో ఇసుక తవ్వకాలకు ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. రీచ్ సర్వే నెం 165 లో 5.7 హెక్టార్లు, సర్వ నెం 134/2,3 లో.6.78 హెక్టార్ల్ లలో ఇసుకు తవ్వకాలకు ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. తూర్పు గోధావరి జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం.లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ.ఈ. శంకర్రావు, స్పెషల్ డిప్యూటీ కలక్టర్ రాజా రమేష్ ప్రేమ కుమార్, మైనింగ్ ఏ.డి ఫణి భూషన రెడ్డి హాజరయ్యారు. కన్సల్టెంట్ రామలింగయ్య మైనింగ్ నిబంధనలు, తవ్వకం విధానాలను సభకు తెలిపారు. మండల బీజేపీ నాయకులు రామకృష్ణ ఇసుక డ్రెడ్జింగ్, రోడ్ ప్రక్క నిల్వల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపణ చేశారు. ఓవర్ లోడ్ వల్ల రోడ్ పై ఇసుక పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మరొకరు ఆరోపించారు. లారీ ల మీద గ్రీన్ మెట్ వేయాలి అని అధికారులు వెల్లడించారు. మత్స్యకారులు మాట్లాడుతూ చేపలు వేట కు యిబ్బంది కలుగుతుందని, స్థానిక గ్రామాలకు ఉపయోగ పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టా భూమి లో టన్ను 150 కి అమ్మలని అధికారులు తెలిపారు. పర్యావరణ, మైనింగ్ నిబంధనలు పాటించే తవ్వకాలు జరగాలని అధికారులు అన్నారు. ఈ సమావేశం లో రెవెన్యూ ప్రతినిధి కె. రామకృష్ణ, వి.ఆర్.ఓ విజయ కుమారి పాల్గోన్నారు.

## జనసేన ఇంచార్జి చంద్రశేఖర్ కి అఖిలపక్ష జేఏసీ సన్మానం

### జనసేన నిర్ణయాన్ని ప్రకటించినందుకు కృతజ్ఞతగా.




ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గానికి జిల్లా కేంద్రంగా కాకినాడనే నిర్ణయించాలన్న ప్రజల న్యాయబద్ధమైన, దీర్ఘకాలిక డిమాండ్‌కు జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ బహిరంగ లేఖ రాసినందుకు, రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ కి రామచంద్రపురం నియోజకవర్గ అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ అఖిలపక్ష జేఏసీ కన్వీనర్ మాగాపు అమ్మి రాజు, కో–కన్వీనర్ బి. సిద్ధూ, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దోమ్మలపాటి సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కి ముందుగానే కాకినాడ జిల్లా కోసం బహిరంగ లేఖ రాసి, రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను ప్రతిబింబిస్తూ కాకినాడనే జిల్లా కేంద్రంగా చేయాలన్న డిమాండ్ పూర్తిగా న్యాయసమ్మతమైనదని స్పష్టంగా తెలియజేసినందుకు చంద్రశేఖర్ని ఈసందర్భంగా వీరంతా అభినందించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ , రామచంద్రపురం నియోజకవర్గానికి భౌగోళికంగా, పరిపాలనా పరంగా కాకినాడే అనుకూలమైన జిల్లా కేంద్రం అని తెలిపారు. అమలాపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రతిపాదించడంలో నియోజకవర్గ ప్రజలకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని వివరించారు. ప్రజల మనోభావాలను గౌరవిస్తూ, కాకినాడ జిల్లా కేంద్ర సాధన కోసం జనసేన పార్టీ తరఫున పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.అఖిలపక్ష జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ఈ అంశంపై అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఈ న్యాయబద్ధమైన డిమాండ్‌ను సానుకూలంగా పరిగణిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ, ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి తెలియజేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అఖిలపక్ష జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో పలు నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి

ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రాజమహేంద్రవరంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో వివిధ విభాగాలకు సంబంధించి నూతనంగా నిర్మించిన పలు భవనాలను లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం రాజమండ్రి ఆర్ట్స్ కాలేజ్ మెయిన్ గేట్ వద్ద కాలేజీ లోగోను ఆవిష్కరించారు. అనంతరం నూతనంగా నిర్మించిన స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్ మెంట్ బ్లాక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. హై–గ్లో ల్యాబ్ ఆన్ వీల్స్ సైన్స్ ప్రాజెక్ట్ ను పరిశీలించారు. విద్యార్థులతో సంభాషించారు. అనంతరం ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ హబ్ ను ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన పలు ఆవిష్కరణలను పరిశీలించారు. ఈ సందర్భంగా వాల్ ఆఫ్ ఫేమ్ లో సంతకం చేశారు. అనంతరం కాలేజీలో వందేమాతరం మూవ్ వెంట్ మెమోరియల్ ను మంత్రి ఆవిష్కరించారు. వందేమాతరం ఉద్యమానికి




ప్రతీకగా సైన్స్ బ్లాక్ వద్ద వందేమాతరం పార్క్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వందేమాతరం ఉద్యమంలో రాజమండ్రి గవర్నమెంట్ కాలేజీ పాత్రను విద్యార్థులు వివరించారు. విదేశీ విద్యార్థుల పరిశోధనల కోసం నూతనంగా నిర్మించిన సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ బిల్డింగ్ ను ప్రారంభించారు. సీవీ రామన్ ఇంటర్నేషనల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ సెంటర్ లో ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ తో ఇంటరాక్ట్ అయ్యారు. అరకు కాఫీ కేఫ్ ను సందర్శించారు. విద్యార్థులతో సంభాషించారు. అనంతరం జాతీయ, రాష్ట్ర స్థాయిలో వివిధ క్రీడల్లో రాణించిన కళాశాల విద్యార్థులను అభినందించారు. అనంతరం కాలేజీ లైబ్రరీని సందర్శించారు. రేర్ బుక్స్ ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా 'Some Meditations of Marcus Aurlius Antoninus Presentation పుస్తకాన్ని మంత్రి లోకేష్ కు బహూకరించారు.

### ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి....

రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తోంది. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో కాలేజీలో ఆధునిక వసతులను సమకూర్చారు. రాజమండ్రి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ సహకారంతో రూ.32 లక్షల వ్యయంతో కాలేజీ ఆధునిక డిజైన్ తో మెయిన్ అవుట్ గేట్ ఎలివేషన్ ను నిర్మించారు. పూర్వ విద్యార్థి అయిన నున్న తిరుమల రావు (తిరుమల ఎడ్యుకేషన్ ఇన్ స్టిట్యూషన్స్), రూసా సహకారంతో రూ.70 లక్షల వ్యయంతో ఇండిపెండెంట్ కామర్స్ బ్లాక్ ను నిర్మించారు. అదేవిధంగా పూర్వవిద్యార్థి డాక్టర్ ఏవీఎస్ రాజు(యూఎస్ఏ), సీపీడీసీ సహకారంతో రూ.11 లక్షలు వెచ్చించి సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్ అండ్ రీసెర్చ్‌సెంటర్ ను నెలకొల్పారు. హన్స సొల్యూషన్స్ రూ.1.2 కోట్ల సీఎస్ఆర్ నిధులు వెచ్చించి ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ హబ్ ను ను నిర్మించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రూ.55 లక్షలు వెచ్చించి ఏఐ–డ్రివన్ డిజిటల్ క్లాస్ రూమ్స్, రూ.కోటి వ్యయంతో రీసెర్చ్ అడ్వాన్సెస్ ఇన్ మెటీరియల్స్ సైన్స్ సెంటర్ అప్ గ్రేడ్, కాలేజీ ఇంటర్నల్ ఫండింగ్ కింద రూ.2.2 కోట్ల వ్యయంతో బుద్ధ భవన్ బ్లాక్ విస్తరణ, రూ.1.2 కోట్ల వ్యయంతో టెక్నోస్పియర్ కంప్యూటర్ ల్యాబ్, రూ.27 లక్షలు వెచ్చించి యాంఫీ థియేటర్, రూ.12 లక్షల వ్యయంతో ఇన్నర్ గేట్, సెంట్రల్ ఆర్చ్ ను నిర్మించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి గవర్నమెంట్ కాలేజీ (అటానమస్) ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కళాశాల విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, జేసీ వై.మేఘా స్వరూప్, రాజమండ్రి ఆర్టీఐహెచ్ నోడల్ ఆఫీసర్ సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి కందుల దుర్గేష్ కృషితో

## నిడదవోలుకు రూ.2.60 కోట్ల పుష్కర నిధులు మంజూరు

- గోదావరి పుష్కర నిధులతో పెరవలి, నిడదవోలు మండలాల్లోని అన్నవరప్పాడు, గోపవరం గ్రామాల్లోని దేవాలయాల పునర్నిర్మాణం, ముఖ మండపం ఏర్పాటుకు చర్యలు
- గోదావరి పుష్కరాల నాటికి ఆలయాలను అభివృద్ధి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి–నిడదవోలు

మంత్రి కందుల దుర్గేష్ కృషితో నిడదవోలు నియోజకవర్గంలోని రెండు దేవాలయాల అభివృద్ధికి రూ.2.60 కోట్ల గోదావరి పుష్కర నిధులు మంజూరు అయ్యాయి. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గోదావరి పుష్కర వేడుకకు తగినట్లుగా ఆలయాలను తీర్చిదిద్దేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించగా నిడదవోలు నియోజకవర్గంలో గోదావరి



తీరానికి సమీపంలో ఉండి నిర్వహణ, పునరుద్ధరణ, ఆధునికీకరణ అవసరమైన దేవాలయాలను, సత్రాలను గుర్తించి మంత్రి దుర్గేష్ చొరవతో పంపిన ప్రతిపాదనలకు ప్రభుత్వం అంగీకరించింది. ఈ క్రమంలో పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి రూ.2 కోట్లు, నిడదవోలు మండలం గోపవరం గ్రామంలోని శ్రీ గుబ్బాలమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి, ముఖమండపం ఏర్పాటుకు రూ.60 లక్షలు మంజూరు చేసేందుకు పరిపాలన అనుమతులు వెలువడ్డాయి. త్వరలోనే ఈ ఆలయాలు కొత్త శోభ సంతరించుకుంటాయని, భక్తులకు మరిన్ని వసతులు అందుబాటులోకి వస్తాయని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. పుష్కరాల నిర్వహణపై ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామని, అదే సమయంలో ఆలయాల పురోగతిని పరిశీలిస్తున్నామన్నారు. అదే విధంగా అఖండ గోదావరిలో నిడదవోలును అంతరాగేం చేసి పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2027 జూన్ 26 నుండి జులై 7 వరకు 12 రోజుల పాటు జరిగే గోదావరి పుష్కరాలను అత్యద్భుతంగా నిర్వహిస్తామని మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి కందుల దుర్గేష్ చేసిన ప్రయత్నాలు ఒక్కొక్కటిగా సతాలీతాలిస్తుండటం శుభ పరిణామం..

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి గ్రామ ఎస్సై శుభశేఖర్‌కు అందిన సమాచారం మేరకు, ఆగిరిపల్లి మండలం నూగొండపల్లి గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో రూ.10,150 నగదును స్వాధీనం చేసుకుని, పేకాటలో పాల్గొన్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై శుభశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట, కోడి పందాలు వంటి జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బాధితునికి రూ.25 వేలు సాయం అందించిన కుంచే రమణారావు



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

అమలాపురం రూరల్ మండలం పాలగుమ్మి పంచాయతీ, ఖమ్మంపాడు కు చెందిన కాట్రు చిన్న రాంబాబు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ కు శాస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. బాధితుడు చిన్న రాంబాబు ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు గురువారం చిన్న రాంబాబుకి వైద్యం నిమిత్తం అతని భార్య దుర్గా ప్రమీలకు రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని అందచేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆరోగ్యం పూర్తిగా మెరుగయ్యేవరకు నెలకు రూ.10 వేలు చొప్పున అందిస్తానని రమణారావు బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా సాయం అందించిన రమణారావు కు చిన్న రాంబాబు అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సభ్యులు కాట్రు వసంత కుమార్ వైస్ ప్రెసిడెంట్,కాట్రు తాతాజీ,కాట్రు మధు,కొరుపోతు బాబులు, బండి సతీష్,కాట్రు కోటేశ్వరరావు, వైసిపి నాయకులు భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ సర్పంచ్, మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్, సరెళ్ళ రామకృష్ణ, నేరేడుమిల్లి శ్రీనివాసరావు,పందిరి సుబ్బరాజు, నేలపూడి సుగంధ కుమార్, ఉపేందర్ రెడ్డి, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లాలో కలిపేందుకు జనసేన సుముఖత

- జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్.
- ప్రజల మనోభావాలు పరిగణనలోకి తీసుకోవాలి.
- తమ పార్టీ నిర్ణయం గతనెల లోనే వెల్లడించాం.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రంగా కాకినాడలో కలిపేందుకు సముఖతతో జనసేన పార్టీ ఉందని జనసేన రామచంద్రపురం ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ మేరకు విషయాన్ని శుక్రవారం రామచంద్రపురం జనసేన పార్టీ కార్యాలయం నుండి విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈసందర్భంగా ఇన్చార్జి చంద్రశేఖర్ స్థానిక ఎమ్మెల్యే మంత్రి సుభాష్ కు ఇదే ప్రకటన ద్వారా గత నెల 27 తేదీనే తెలియజేసినట్లు పేర్కొన్నారు.తమకు ఈ నియోజ



కవర్గ ప్రజలు, జనసేన పార్టీ శ్రేణుల యొక్క అభిష్టాన్ని జనసేన పార్టీ రామచంద్రపురం నియోజకవర్గ ఇన్చార్జిగా అంతఃకరణ శుద్ధితో పూర్తి నమ్మకంతో ఈ కార్యం మీ ద్వారా సాధించాలనే విన్నపమును మీ వద్దకు తీసుకు రావడం జరిగిందని, రామచంద్రపురం నియోజకవర్గ ఉమ్మడి పార్టీల మంత్రి రైన మీరు ఈ విషయంలో మా విన్నపాన్ని స్వీకరించి మేము మీకు ఒక ప్రకటనను కాకినాడ జిల్లా కేంద్రంగా చేసే ప్రయత్నం నూరుశాతం విజయవంతం చేస్తారని కూటమి ప్రభుత్వం ద్వారా నియోజకవర్గ ప్రజల అభిలాషను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నారా చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి తెలియచేయాలని ప్రకటన ద్వారా తెలిపినట్లు చంద్రశేఖర్ పేర్కొన్నారు. అలాగే జిల్లా కేంద్రంగా కాకినాడను ప్రతిపాదించే ప్రయత్నం , అమలాపురం భౌగోళికంగా రామచంద్రపురం నియోజకవర్గానికి ఎన్నో సాధకబాధకాలు ఉన్నాయని ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని, ఈవిషయంలో మన ప్రయత్న లోపం లేదనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరాన్ని ఈనియోజకవర్గ జనసేన పార్టీ ఇంన్చార్జిగా కోరుతున్నట్లు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విన్నపాన్ని మీ ద్వారా కార్యరూపం దాల్చడమే మా ఆకాంక్ష అంటూ జనసేన పార్టీ ఇంచార్జ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

### త్రాగునీటి సరఫరా ప్రాంగణంలో

## విగ్రహాల ఏర్పాటు సమంజసం కాదు

- గరంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న బిజెపి నాయకులు
- సిపిఎం డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ


కాకినాడ నగర పాలక సంస్థ త్రాగునీరు సరఫరా ప్రాంగణంలో నిర్మాణాలు తొలగించి వాజ్ పాయ్ విగ్రహం ఏర్పాటు కు సన్నాహాలు చేయడం సమంజసంగా లేదని సిపిఎం కాకినాడ నగర కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది.ఈ మేరకు శుక్రవారం ఉదయం సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడుతూ విగ్రహాలు ఏర్పాటు చేయడంలో ఎవరికీ అభ్యంతరం ఉండదని తెలిపారు. కాకినాడ లో పార్క్ లు సామాజిక స్థలాల్లోను బోటు క్లబ్ బయట విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే కాకినాడ నగర పాలక సంస్థ తాగునీటి సరఫరా విభాగం చాలా కీలకమైన ప్రాంతం అని ఎవరైనా ఎప్పుడైనా ఆ ప్రాంగణంలో సంచరించే అవకాశం కుదరదన్నారు. గతంలో మూడు లైట్ల సెంటర్



లో ట్రాఫిక్ ఇబ్బంది కలుగుతుందని ఉన్న బస్ స్టాప్ నే తొలగించారన్నారు. ఇప్పుడు అదే ప్రాంతంలో హడావిడిగా విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. పాలకవర్గం లేని సమయంలో ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకుని నిర్ణయాలు చేయాల్సిన అధికారులు ఏకపక్షంగా నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. నగర పాలక సంస్థ ఉన్నతాధికారులు బిజెపి నాయకులకు వంతపాడడం సమంజసంగా లేదన్నారు. నెల రోజుల క్రితం గాంధీ నగర్ పార్క్ దక్షిణం రోడ్ లో గల మహ్మద్ అలీ మార్గ్ బోర్డు తొలగించిన ఘటన పై కూడా అధికారులు వైఖరి చిత్తశుద్ధిగా లేదన్నారు. నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా ఉన్న జిల్లా కలెక్టర్ వారు నిబంధనలు అమలు చేయించాలన్నారు. నగర పాలక సంస్థ ఎక్స్ అఫీషియో సభ్యులు గా ఉన్న ఎంపీ, ఎమ్మెల్యేలు కూడా కాకినాడ పేరుకు వన్నె తెచ్చే విధంగా నిర్ణయాలు చేయాలని సిపిఎం కోరుతుందన్నారు.

ఈ సమావేశంలో పలివెల వీరబాబు తో పాటు మలక వెంకటరమణ మేడిశెట్టి వెంకటరమణ నాగాబత్తుల సూర్యనారాయణ ఎం. హరనాధ్ జి. ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## గజ్జరం, మలకపల్లిలో ప్రత్యేక ఆధార్ క్యాంప్



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

తాళ్లపూడి మండలం లోని గజ్జరం హైస్కూల్ లోను, మలకపల్లి హైస్కూల్ నందు అదార్ కాంప్స్ లు నిర్వహిస్తున్నట్టు తాళ్లపూడి ఎంపిడివో వేణు గోపాలరెడ్డి పేర్కొన్నారు. ఈ ఆధార్ క్యాంప్ లను వినియోగించు కోవాలని అన్నారు. ఈ నెల 22 నుండి 24 వరకు ఉదయం 10 నుండి 5 గంటల వరకు గజ్జరం లో కె.భవాని ప్రశాంత్, మలకపల్లి లో కె.ఎం.రమణ ఆధార్ కార్యక్రమ కో.ఆర్డినేటర్లు గా ఉంటారని తెలిపారు.

# ప్రజాభూమి

జనరల్ 15

శనివారం 20 ,డిసెంబర్ 2025


## యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాభూమిప్రతినిధి -నగరి





స్థానిక యూటిఎఫ్ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎ.జనార్దన్, అధ్యక్షులుగా పి.ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా కె. సంతోష్ కుమార్, సహాధ్యక్షులుగా సురేష్, ఉలగనాథన్, చంద్రకళ, కోశాధికారిగా మహేష్, జిల్లా కౌన్సిలర్లుగా రవీంద్రబాబు, యువరాజు, కన్నియప్పన్, మురళీకృష్ణ, వెంకటేష్ ,శేఖర్, హరిదాస్‌లు నియమితులయ్యారు. జిల్లా ఆడిట్ సభ్యులు వంశీకృష్ణ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. మండలంలోని యూటీఎఫ్ సీనియర్ నాయకులు, సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకులు ఎన్ భాస్కరన్ కు ఘన సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి
నారాయణవనం



నారాయణవనం టిడిపి సీనియర్ నాయకులు ఏపీ రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జాతీయ కాపు సంఘం ప్రచార కార్యదర్శి, పుత్తూరు బలిజ సంఘం నాయకులు పి గోపిరాయిల్ బలిజ సంఘం నాయకులు పూలమాలలు శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముని బాబు రాయల్ ఎస్ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## పీపీపీతో యూజర్ చార్జీల రూపంలో ప్రజలపై పెను భారం

**– కూటమి తీరుపై విడదల రజిని ఆగ్రహం**

ప్రజాభూమి ప్రతినిది,తాడేపల్లి

చంద్రబాబు మార్క్ దోపిడీకి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణే నిదర్శనమని, కమీషన్ల కక్కుర్తితో చంద్రబాబు ప్రజారోగ్యాన్ని, వైద్య విద్య అభ్యసించాలన్న పేద విద్యార్థుల కలను పణంగా పెడుతున్నాడని మాజీ మంత్రి విడదల రజిని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జరిగితే యూజర్ చార్జీల రూపంలో ప్రజలపై పెనుభారం మోపడం ఖాయమని, వైయస్సార్సీపీ ప్రభుత్వంలో ఉచితంగా అందిన వైద్య సేవలన్నీ రాబోయే రోజుల్లో డబ్బులు చెల్లించి పొందాల్సిన పరిస్థితి వస్తుందని వివరించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సీపీ నిర్వహించిన కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం చరిత్రలో నిలిచిపోతుందని, ఈ ఉద్యమంతో కూటమి నాయకుల్లో వణుకు మొదలైందని చెప్పారు. కాబట్టే దాన్ని తక్కువ చేసి చూపించేలా కూటమి నాయకులతో సంతకాలు చేసిన ప్రజలను సైకోలు అని తిట్టిస్తూ చంద్రబాబు రోజురోజుకీ దిగజారిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్సార్సీపీ అధికారంలోకి వస్తే ప్రైవేటీకరణపై విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిని చట్టం ముందు దోషులుగా నిలబెట్టడం ఖాయమన్నారు. ఆమె ఇంకా ఏమన్నారంటే...మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సీపీ నిర్వహించిన కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమానికి వచ్చిన స్పందన చూసి కూటమి నాయకుల గుండెల్లో వణుకు పుడుతోంది. అందుకే చంద్రబాబు అండ్ కో ప్రజా స్పందనను తక్కువ చేసి చూపించేందుకు ఆపసోపాలు పడుతున్నారు. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సైతం మెడికల్ కాలేజీల ఆవశ్యకతను నొక్కి వక్కాణిస్తూ చెప్పినా ఈ ప్రభుత్వం తీరులో మార్పు కనిపించడం లేదు. కమీషన్ల పేరుతో దోచుకోవడమే లక్ష్యంగా ప్రైవేటీకరణ ముద్దు– ప్రభుత్వ కాలేజీలు వద్దు అనేలా ముందుకు సాగుతున్నాడు. కోటికిపైగా సంతకాలు చేసిన విద్యార్థులు, యువత, మేధావులను సైకోలు, దొంగలు అని కూటమి పార్టీ నాయకులతో చంద్రబాబు తిట్టిస్తున్నాడు. మెడికల్ కాలేజీలు వద్దని సంతకాలు చేసిన 1,04,11,136 మంది ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా చంద్రబాబు వ్యవహరిస్తున్నాడు. ప్రజా పాలన పట్ల బాధ్యత మరిచి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న చంద్రబాబు చెంప చెళ్లుమనిపించేలా, కూటమి ప్రభుత్వాన్ని బండకేసి బాదినట్టు ప్రజలు సంతకాలు చేశారు. సంతకాల రూపంలో తమ ఆవేదనను వ్యక్తం చేసిన ప్రజాభిప్రాయాన్ని మా పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ గారు రాష్ట్ర గవర్నర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. పీపీపీ ముసుగులో జరుగుతున్న ప్రజా దోపిడీని ఆయనకు వివరించారు. గవర్నర్ కూడా ప్రజల ఆవేదనను అర్థం చేసుకున్నారు. పీపీపీ మోడల్లో చంద్రబాబు తీసుకున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయం కోట్లాదిమంది ప్రజల ఆరోగ్యానినికి గొడ్డలిపెట్టు లాంటిది. ఇప్పటికైనా సీఎం చంద్రబాబు ప్రజాభిప్రాయాన్ని గ్రహించి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే దీనిపై న్యాయస్థానాల్లో వైయస్సార్సీపీ పోరాడుతుందని హెచ్చరిస్తున్నాం. విద్య, వైద్యం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు. దాన్ని చంద్రబాబు ప్రభుత్వం కాలరాస్తోంది. మాకొద్దు బాబోయే అని కోటి మందికిపైగా సంతకాలు చేసి చెప్పినా, ఇప్పటికీ పీపీపీ గొప్ప అన్నట్టు చంద్రబాబు ప్రచారం చేసుకోవడం నిరంకుశత్వానికి నిదర్శనం. రాష్ట్రంలో అతి ముఖ్యమైన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసిన చంద్రబాబు.. శాంతి భద్రతల విభాగాన్ని ప్రైవేటుపరం చేస్తారేమో చెప్పాలి. పీపీపీ మోడల్‌లో రోడ్లు నిర్మాణం చేసి టోల్ ట్యాక్స్ వసూలు చేసినట్టుగానే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ తర్వాత హెల్త్ ట్యాక్స్ వసూలు చేయకుండా ఉంటారా? అందులో భాగంగానే ప్రభుత్వ వైద్యారోగ్య రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. యూజర్ చార్జీల రూపంలో ప్రజల మీద భారం మోపడానికే చంద్రబాబు ఈ పీపీపీ మోడల్ తీసుకొచ్చి ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అప్పగించేస్తున్నాడు. ఇదే జరిగితే రాబోయే రోజుల్లో పేదవాడికి వైద్యం అందని ద్రాక్షగా మారే ప్రమాదం ఉంది.ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో వైయస్సార్సీపీ ప్రభుత్వం ఎక్కడా రాజీ పడలేదు. గతంలో రాష్ట్రంలో 260 అర్బన్ హెల్త్ సెంటర్స్ ఉండగా వాటి నిర్వహణకు ప్రతినెలా రూ. 4.50 లక్షల చొప్పున కేటాయించి చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటుకి అప్పగించింది. అయినా వాటి ద్వారా ప్రజలకు అందిన వైద్య సేవలు ఏమాత్రం ఉండేవి కాదు. 2019లో వైయస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యూహెచ్‌సీల సంఖ్యను 560కి పెంచడంతోపాటు నాడు– నేడు ద్వారా వాటిని ఆధునీకీకరించి ప్రభుత్వ పరిధిలోకి తీసుకురావడం జరిగింది. 24 బై 7 పనిచేసేలా వైద్యులను అందుబాటులో ఉండటంతోపాటు అన్నిరకాల వైద్యపరికరాలు, మందులను సమకూర్చడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో 10,032 వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్‌లను ఏర్పాటు చేశాం. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా నేరుగా డాక్టర్‌నే ప్రజల ఇంటికి పంపించడం కూడా వైయస్ జగన్ గారు వైద్యారోగ్య రంగాన్ని బలోపేతం చేయడానికి తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాల్లో ఒకటి. నాడు మా ప్రభుత్వ హయాంలో ఉచితంగా రక్త పరీక్షలను నిర్వహిస్తే నేడు చంద్రబాబు వాటిని ప్రైవేటుపరం చేశాడు. ఏడాదికి రూ. 1000 కోట్లు చెప్పున రూ. 5 వేల కోట్లు ఖర్చు చేస్తే మెడికల్ కాలేజీల నిర్మాణాలు పూర్తవుతాయని తెలిసినా అందుకు పూనుకోకుండా ప్రైవేటీకరణకే మొగ్గుచూపడానికి ప్రధాన కారణం కూడా కమీషన్ల కోసమే. పీపీపీ మోడల్ ను సమర్థించుకోవడానికి చంద్రబాబు చెబుతున్న మాటలు చూస్తే ఎవరికైనా అనుమానాలు కలగకుండా ఉండవు. ప్రభుత్వ పెత్తనం అని తెలుగులో చెప్పి ప్రైవేట్ మేనేజ్‌మెంట్ అని ఇంగ్లిష్‌లో చెబుతున్నాడు. ప్రభుత్వానికి వ్యతిరేకత వచ్చిందని తెలిసినా అడ్డగోలు విశ్లేషణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడు. 50 ఎకరాల మెడికల్ కాలేజీల భూములను ఎకరం వంద రూపాయలకు 66 ఏళ్లపాటు లీజుకివ్వడాన్ని ప్రజలెవరూ హర్షించడం లేదు. దీంతోపాటు మెడికల్ కాలేజీల పెత్తనం ప్రైవేటుకిచ్చి నిర్వహణకు అయ్యే ఖర్చును మాత్రం ప్రభుత్వం భరిస్తుందని చెప్పడం ఎన్నో అనుమానాలకు తావిస్తోంది. ఇలా స్కాంల మీద స్కాంలు చేస్తూ వైద్యవిద్యార్థుల ఆశలను, పేద ప్రజల ఆరోగ్యాన్ని అందని ద్రాక్షగా మార్చేస్తున్నాడు. చంద్రబాబు మార్క్ ఆస్తుల దోపిడీకి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణే పెద్ద ఉదాహరణ. ఇవన్నీ చూస్తుంటే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ముసుగులో వేల కోట్లు చేతులు మారుతున్నాయని ఎవరికైనా స్పష్టంగా అర్థమైపోతుంది. అందుకే మా నాయకులు వైయస్ జగన్ గారు దీన్ని మదర్ ఆఫ్ ఆల్ స్కామ్స్ అన్నారు. వైయస్సార్సీపీ ప్రభుత్వం వచ్చాక దీనిపై విచారణ జరిపి అవినీతికి ఎవరు పాల్పడినా ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం. ఎవరిని వదిలే ప్రసక్తే ఉండదు. తప్పు చేసిన వారిని చట్టం ముందు దోషులుగా నిలబెట్టి తీరుతామని విడదల రజిని హెచ్చరించారు.

## మతాలకతీతంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**నూజివీడు టీడీపీ కార్యాలయంలో వినూత్న కార్యక్రమం**

ప్రజా భూమి ప్రతినిధి ఆగిరిపల్లి




నూజివీడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మతబేధాలకు అతీతంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. "మతాలు వేరైనా దేవుడు ఒక్కడే" అనే భావనకు ప్రతీకగా ఈ కార్యక్రమం సాగింది.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి క్రైస్తవులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసు ప్రభువు బోధించిన ప్రేమ, క్షమ, సేవ భావనలను ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, చర్చి ఫాదర్లు, సిస్టర్లు, క్రైస్తవులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలకి ఫైర్ సర్టిఫికెట్ విషయంలో వెసుబాటు కలుగజేయడం అభినందనీయం జి. వి. రావు

**గతంలోతెలిజేసిన ఈవిషయాన్ని పరిగణంలోకి తీసుకోవడంపై హర్షం**

రామచంద్రపురం,ప్రజాభూమి ప్రతినిధి.



రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలలు అగ్నిమాపక అధికారుల నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించడం అభినందనీయమని ప్రైవేట్ విద్యాసంస్థల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు పేర్కొన్నారు.శుక్రవారం ఆయన రామచంద్రపురం లో మాట్లాడుతూ గతంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ ని కలిసి ఈ విషయం ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. అప్పుడు మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించడం,అనంతరం ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించడంపై ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జి వి.రావు పేర్కొన్నారు. ప్రభుత్వం కలుగజేసిన వెసులుబాటు వల్ల రాష్ట్రంలో సుమారు 52 వేల ప్రైవేటు విద్యాసంస్థలకు ఊరట లభించిందని రావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యాశాఖ,మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రావు పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే ప్రజా దర్బారులో వినతి పత్రం అందించినతెలుగుదేశం పార్టీ మండల నాయకులు

ప్రజాభూమి ప్రతినిది ఏటపాక



లక్ష్మీపురం పంచాయతీలు నెలకొన్న వివిధ సమస్యలను తెలియజేయుట కొరకు ఈరోజు ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి రంపచోడవరం లో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ లో వినతి పత్రం అందించినారు.ఈ సందర్భంగా లక్ష్మీపురం పంచాయతీలో మాధవరావుపేట మరియు పట్టుచీర గ్రామంలో అంగన్వాడి పక్క భవనం లేక అంగన్వాడి బడి పిల్లలు చాలా కాలం నుంచి ఇబ్బందులు పడుతున్నారని మరియు లక్ష్మీపురంలో పంచాయతీ భవనం రెండు పంచాయతీల ప్రజలకు సరిపోవడం లేదని నూతన పంచాయతీ భవనం నిర్మించాలని వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కనితి మధు , ఉండేటి రమేష్ మరియు పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

## మీడియా అకాడమీ చైర్మన్ సురేష్ కు ఆర్డిఓ అఖిల స్వాగతం.

రామచంద్రపురం ,ప్రజాభూమి ప్రతినిధి .



రామచంద్రపురంలో ఈనెల 20, 21 తేదీలలో గ్రామీణ విలేకరులకు నిర్వహించనున్న పునశ్చరణ తరగతులు నిర్వహణకై విచ్చేసిన సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ కు శుక్రవారం రాత్రి స్థానిక గెస్ట్ హౌస్ వద్ద రెవెన్యూ డివిజనల్ అధికారిణి దేవర కొండ అఖిల మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అదేవిధంగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సిహెచ్ శ్రీనివాస్ చైర్మన్ నేతి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## చంద్రబాబుకు టీడీపీ శ్రేణులు శుభాకాంక్షలు

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి



ప్రతిష్టాత్మక ఎకనామిక్ టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ఎంపికైన టీడీపీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజనరీ కి నిదర్శనం అని టీడీపీ యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరిచి ఆంధ్రప్రదేశ్‌కు గణనీయమైన పెట్టుబడులను ఆకర్షించి వ్యాపార అనుకూల విధానాలను తీసుకుని వచ్చినందుకు ఈ గౌరవం దక్కిందని తెలిపారు.ఈ అవార్డును కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మార్చి 2026లో ప్రదానం చేస్తారని ఈ అవార్డు ఆంధ్రప్రదేశ్ యొక్క అపారమైన శక్తీ సామర్థ్యాలను ప్రతిబింబిస్తుంది తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని టీడీపీ నాయకులు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

## దోర్నాల ఎస్ఐ వెంకట రమణయ్య ను సన్మానించిన టిడిపి నాయకులు

పెద్దదోర్నాల ప్రజాభూమి



పెద్దదోర్నాల మండలం, దోర్నాల పోలీస్ స్టేషన్ కు నూతనంగా ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్. వెంకటరమణయ్యను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బట్టు సుధాకర్ రెడ్డి దోర్నాల మండల టిడిపి మాజీ అధ్యక్షులు ఏరువ మల్లికార్జున రెడ్డి వల్లభనేని కాశయ్య ( లాయర) దొడ్డ శేషాద్రి పొందుగుల రామిరెడ్డి చంటి దేస్ నాగేంద్రబాబు కడిమెట్ల శ్రీనివాస యాదవ్ కొండల్ టిడిపి నాయకులు కార్యకర్తలు పూల మాలలతో,శాలువలతో ఘనంగా శుక్రవారం సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## అత్యంత బలంగా పార్టీ సంస్థాగత నిర్మాణం

**– 10 నియోజకవర్గాల్లో ఇప్పటికే కమిటీల నియామకం పూర్తి**
**– మడకశిర అన్నింటికంటే ముందే పూర్తవడం అభినందనీయం**
**– 21న రచ్చ బండ కార్యక్రమం**
**– వైఎస్ జగన్ పుట్టిన రోజును ఘనంగా నిర్వహిద్దాం**
**– వైఎస్సార్ సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి**
**– నాలుగు నియోజకవర్గాల అసెంబ్లీ నాయకులతో టెలికాన్ఫరెన్స్**

ప్రజాభూమి ప్రతినిధి.తాడేపల్లి



వైఎస్సార్ సీపీ సంస్థాగత నిర్మాణం అత్యంత బలంగా చేపట్టేలా కార్యాచరణ కొనసాగుతోందని పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఇప్పటికే 10 నియోజకవర్గాల్లో కమిటీల నియామకం పూర్తయ్యిందన్నారు. 21న రచ్చబండ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కడప, పుంగనూరు, మడకశిర, వేమూరు అసెంబ్లీ నాయకులతో సజ్జల రామకృష్ణారెడ్డి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే.."పార్టీ గ్రామస్థాయి నిర్మాణం పటిష్టంగా జరగాలని అధ్యక్షులు వైఎస్ జగన్ సూచించారు. దాని ప్రకారం పూర్తి చేసిన తొలి 10 నియోజకవర్గాలకు సంబంధించి 21న సమావేశం రచ్చబండ పేరుతో జరుపుతున్నాం. అందులో మిగిలినవి ముందే అయిపోయినా, కడప జిల్లాలో 7 నియోజకవర్గాలు తొలిసారి జరుగుతున్నాయి. దాంట్లో క్రియాశీలకంగా పాల్గొని పూర్తి చేసిన పార్టీ కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డికి అభినందనలు. ముఖ్యంగా మడకశిర అన్నింటికంటే ముందే అయ్యింది. తర్వాత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నియోజకవర్గం పుంగనూరు అయ్యింది. దాని తర్వాత వేమూరు కంప్లీట్ అయ్యింది. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్.. కడప పార్లమెంటులోనే పూర్తి చేద్దామని పిలుపునివ్వడంతో వాళ్లు కూడా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సాహంగా చొరవ చూపించి ఇనీషియేటివ్ తీసుకున్నారు. ఒక పార్లమెంటు మొత్తం ఒకేసారి ఏకబిగిన జరిగింది. కమిటీలు రాష్ట్రంలో చాలా చోట్ల అయ్యాయి. ఒక పద్ధతి ప్రకారం ముందు అవగాహన సదస్సు పెట్టి, పరిశీలకులను పెట్టి, సోషల్ మీడియాకు కూడా ఇంపార్టెన్స్ ఇచ్చి, ఆ పరిశీలకులను పెట్టి అంచలంచెలుగా అవగాహన సదస్సులు పెట్టి యజ్ఞంలాగా చేశాం. కడప పార్లమెంటుకు సంబంధించి 80 రోజుల్లోపూ పూర్తి చేశాం. ఇలా చేయడం వల్ల పార్టీ తొలిసారిగా సంస్థాగత నిర్మాణం జరిగింది. లీడ్ చేసింది ఈ 10 నియోజకవర్గాలే. అందరికీ అభినందనలు. జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గాల కోఆర్డినేటర్లు ప్రోత్సాహం చెప్పుకోదగ్గది. పార్టీ నిర్మాణం పటిష్టంగా అయితే, క్షేత్రస్థాయిలో బలమైన నెట్ వర్క్ ఏర్పాటైతే.. భవిష్యత్తులో మన గవర్నమెంట్ వచ్చిన తర్వాత కింది స్థాయిలో ఏది చేయాలన్నా, వాళ్ల ద్వారా చేయడం, లేదా ఇన్వాల్వ్ చేయడం కోసం పటిష్టమైన నాయకత్వం రికార్డు అయి ఉంటుంది. పార్టీ అధినేత నేరుగా కనెక్ట్ అయ్యేందుకు, ఇక్కడ సెంట్రల్ ఆఫీసులో కూడా డేటా అందుబాటులో ఉండేందుకు, ఇన్సూరెన్స్, ఐడీ కార్డులు అందించేందుకు, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏదైనా పదవులు ఇచ్చేటప్పుడు ప్రయారిటీ తెలుస్తుంది. డేటా అంతా నమోదు చేయడానికి పార్టీ కేంద్ర కార్యాలయంలో కార్యాచరణ చేపట్టాం. దీనివల్ల కమిటీల్లో ఉన్న వారికి ఉపయోగం, ఆ విభాగానికి ఉపయోగం ఉంటుంది. పార్టీ అధినేత ప్రసంగాలు, ప్రెస్ మీట్లలో మాట్లాడినా, ఇక్కడ సీనియర్ లీడర్లు మాట్లాడినా, చంద్రబాబు ప్రభుత్వ దుర్మార్గాలను ఎండగట్టాలన్నా, మన ప్రభుత్వంలో చేసిన మంచి పనులను చెప్పాలన్నా అన్నింటికీ ఎక్కడికక్కడ చేరవేయొచ్చు. ప్రజల్లోకి వెళ్లేందుకు సులభంగా ఉంటుంది. దానికి అవసరమైన మీడియా బ్యాకప్ సిద్ధం చేస్తున్నాం. అందులో భాగంగానే కమిటీలు పెట్టాం. కమిటీలు యాక్టివిటీ లేకపోతే ఉపయోగం ఉండదు. కమిటీల మీటింగులు జరగాలి, తీర్మానాలు పాస్ చేయాలి, పలు అంశాలను చర్చించాలి, ఈ తీర్మానాల గురించి మీకు కూడా వివరించాం. పొలిటికల్, స్టేట్ ఇష్యూస్, గ్రామ, మండల తదితర ఇష్యూస్ పై తీర్మానాలు చేయాలి. సోషల్ మీడియా గ్రూపుల్లో వెళ్లాలి. 21న మన అధ్యక్షులు వైఎస్ జగన్ బర్త్ డే ఘనంగా నిర్వహిద్దాం. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరించిన తీరు, చంద్రబాబు దుర్మార్గ విధానాలపై తీర్మానం, గవర్నర్ కు మెమొరాండం ఇచ్చినది ఆయా కమిటీల సమావేశం సందర్భంగా తీర్మానం చేయాలి. స్థానిక సమస్యలు పెట్టాలి. ఉపాధి హామీని మార్పు చేసి చట్టం చేయడం వల్ల గ్రామాల్లో ప్రభావం పడుతోంది కాబట్టి, పేద కూలీలకు జరిగే నష్టం గురించి తీర్మానం చేయాలి. రైతాంగం సమస్యలు, మద్దతు ధర లేకపోవడం, ఎరువులు, విత్తనాలు లేకపోవడం లాంటివాటిపై చేర్చవచ్చు. సోషల్ మీడియా వేదికలు వాట్సాప్, ట్విట్టర్, ఇన్ స్టా గ్రామ్ ద్వారా యాక్టివ్ గా ఉండేవారిని గుర్తించి షేర్ చేసేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. నియోజకవర్గ ఇన్ చార్జులు ఇనీషియేట్ తీసుకుని ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలి. మూడు నాలుగు నెలలు మీటింగులు జరగాలి. జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్ చార్జులు ఐదారుసార్లు సమావేశాలు నిర్వహిస్తే అదే గాడిలో పడుతుంది. యాక్టివిటీ కంటిన్యూ చేయాలి. ఫొటోలు తీసుకుని, తీర్మానాల కాపీలను కేంద్ర కార్యాలయానికి పంపాలి. ప్రతిరోజూ సాయంత్రం ఇక్కడి నుంచే వచ్చే 'ప్రజా సంకల్పం' బులెటిన్ లో ఆ వివరాలను పబ్లిష్ చేయొచ్చు." అని సజ్జల తెలిపారు.

సీఎం సహాయనిధితో బాధిత కుటుంబాలకు భరోసా

## లబ్ధిదారులకు రూ.4.80 లక్షల చెక్కుల పంపిణీ

ముదిగుబ్బ, ప్రజాభూమి

ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిది



కింద బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించారు. ముదిగుబ్బ, తాడిమర్రి మండలాలకు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.4.80 లక్షల విలువైన చెక్కులను ఆయన తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. అనారోగ్యం, ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. సీఎం సహాయనిధి పేదలకు ఎంతో ఉపయుక్తమని, అవసరంలో ఉన్న ప్రతి అర్హుడికి ఈ సహాయం అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ముదిగుబ్బ మండలం పెద్దచిగుళ్లరేవు గ్రామానికి చెందిన రాగే నారాయణస్వామికి రూ.1,20,859, ముదిగుబ్బకు చెందిన షేక్ హుస్సేన్ పీరాకు రూ.1,00,527 విలువగల చెక్కులు అందజేశారు.అదేవిధంగా తాడిమర్రి మండలం దాడితోట గ్రామానికి చెందిన అనితకు రూ.1,28,363, భీమరాయుని పేటకు చెందిన బి.సూర్యనారాయణ రెడ్డికి రూ.45,537, రామాపురానికి చెందిన సాకే రామదేవికి రూ.27,114, ఎం.అగ్రహారానికి చెందిన కె.రాజప్పకు రూ.27,541, పిన్నధరి గ్రామానికి చెందిన ఎం.ఆదిలక్ష్మికి రూ.30,028 విలువైన చెక్కులను పరిటాల శ్రీరామ్ అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వం తమ కష్టకాలంలో ఆదుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం సహాయనిధి అందడంతో తమ చికిత్సలు, అవసరాలు కొనసాగించగలమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తుమ్మల మనోహర్, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పరిటాల శ్రీరామ్ తెలిపారు.